

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

బుధవారం 29 జనవరి 2025 14 పేజీలు


# ఆన్లైన్ బెట్టింగులతో...
# ఆగమవుతున్న జీవితాలు..!




- బెట్టింగులలో యువకులే ఎక్కువ.. ఉద్యోగుల్లోను వ్యసనం..
- అప్పులు తీర్చలేక ఆత్మహత్యలు చేసుకుంటున్న వైనం...!!
- అప్పుల పాలై ఆగమవుతున్న కుటుంబాలు....

2లో



**సూర్య గంభీరావుపేట**

ఆన్లైన్ బెట్టింగ్ యాప్ లతో జీవితాలు ఆగమవుతున్నాయి. వ్యసనాల బారిన పడి యువత ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయి. బెట్టింగ్ యాప్ లు ఫోన్ తెరవ గానే రకరకాల పేర్లతో దర్శనమిస్తున్నాయి. వెబ్ సైట్లలో 100 రూపాయలు పెడితే 1000 రూపాయలు ఇస్తామని ఆశ చెప్పి ఉన్నదంతా దోచుకుంటున్నారు.



ప్రభుత్వ కళాశాలలో
# నాణ్యమైన విద్య
- నిష్ణాతులైన అధ్యాపకులతో బోధన
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

2లో

# మూడవ తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీస్ క్రీడా పోటీలు ఘనంగా ప్రారంభం

- ముఖ్య అతిథిగా పాల్గొన్న క్రీడలను ప్రారంభించిన ఇంటలిజెన్స్ డీజీపీ బి శివధర్ రెడ్డి
- నూతన లోగో మరియు పతాకాన్ని ఆవిష్కరించి క్రీడలను ప్రారంభించిన ముఖ్య అతిథి

7లో

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ముగిసిన కరీంనగర్
# బల్దియా పాలకవర్గం
- నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో ఆత్మీయ వీడ్కోలు సమావేశం
- మేయర్ యాదగిరి సునీల్ రావు అధ్యక్షతన మేయర్ తో పాటు పాలకవర్గ సభ్యులకు సన్మానం
- కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ కి సన్మానం చేసిన పాలకవర్గం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ నగరానికి స్మార్ట్ సిటీ హెూదా రావడం చాలా గొప్ప విషయం అని నగరపాలక సంస్థ కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ అన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థ పాలకవర్గం పదవి (మిగతా 2లో)






# ఆన్లైన్ బెట్టింగులతో... ఆగమవుతున్న జీవితాలు..!

**సూర్య గంభీరావుపేట**

యువకులు ఉద్యోగులు అదే పనిగా ఆన్లైన్ గేమ్ ల లో ఆడి అప్పుల పాలవుతున్నారు. లోన్లు తీసుకుని మరీ బెట్టింగ్ చేస్తూ ఉన్నదంతా పోగొట్టుకొని అప్పులు ఇచ్చిన వారి వేధింపులు తాళలేక లోలోపల కుమిలి మండలంలో పలువురు ఆత్మహత్యలు చేసుకుంటున్న సంఘటనలు జరుగుతున్నాయి.

**- బెట్టింగులలో యువకులే ఎక్కువ..**

ఆన్లైన్ బెట్టింగులలో తొందరగా డబ్బు సంపాదించడం కోసం కొందరు యువకులు అడ్డదారి తొక్కుతూ ఆన్లైన్ గేమ్ లలో బెట్టింగులు పెట్టి అప్పుల పాలై ఆర్థికంగా చితికి పోతున్నారు. ప్రభుత్వ ఉద్యోగులు ప్రైవేటు ఉద్యోగ రంగాలు అనే తేడా లేకుండా ఇప్పుడు ఈ ఆన్లైన్ బెట్టింగ్ అన్ని రంగాలకు పాకింది. బెట్టింగులు పెట్టి కుటుంబాలు బలైన సంఘటనలు కూడా చోటు చేసుకుంటున్నాయి.

**- పోలీసులు మేధావి వర్గాలు మోటివేట్ చేస్తున్నా....**

తమ పిల్లలకు తల్లి దండ్రులు ఇస్తున్న స్వేచ్ఛను పిల్లలు సన్మార్గంలో కాకుండా వక్రమార్గంలో వాడేసుకుంటున్నారు. తమకు నచ్చిన ఆలోచనే కరెక్టని, తాము నమ్మిన సిద్ధాంతమే సరైనదనే అనాలోచిత నిర్ణయాలతో అడ్డగోలుగా చెడు అలవాట్లకు బానిసలవుతున్నారు. వ్యసనాలకు బానిసవుతున్న యువత తమకు తెలియకుండానే నిండా ఊబిలో కూరుకుపోతున్నారు. వారే కాకుండా తమ కుటుంబాన్ని కూడా ఆ ఊబిలోకి లాగేస్తున్నారు. పోలీసులు, మేధావి వర్గాలు ఎంతగా మోటివేట్ చేస్తున్నా యువతలో ఎందుకనో మార్పు రావడం లేదు. ఇలాంటి ఘటనలకు అడ్డుకట్ట పడటం లేదు.

# ముగిసిన కరీంనగర్ బల్దియా పాలకవర్గం

***(మొదటి పేజీ తరువాయి)***

కాలం ముగిసింది. మంగళవారం రోజు నగర పాలక సంస్థ సమావేశ మందిరంలో మేయర్ యాదగిరి సునీల్ రావు అధ్యక్షతన పాలకవర్గం సభ్యులకు కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ ఒక్కొక్కరికి చైర్లో కూర్చోబెట్టి గౌరవ ప్రతంగా శాలువాలతో సత్కరించి... షీల్డును అందచేసి వీడ్కోలు పలికారు. అనంతరం కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ నగర మేయర్ యాదగిరి సునీల్ రావు కు కూడ కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ గౌరవంగా శాలువా కప్పి షీల్డును అందజేశారు. అనంతరం పాలకవర్గ సభ్యులంతా కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ కి తిరిగి శాలువాను కప్పి సన్మానం చేశారు. నగరపాలక సంస్థ పాలకవర్గం ఆత్మీయ విడ్కోలు సన్మాన కార్యక్రమంలో కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ మాటాడుతూ.... పాలకవర్గం పని తీరు పట్ల చాలా సంతృప్తిని వ్యక్తం చేస్తూ...ప్రజలకు అందించిన సేవల పట్ల ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కరీంనగర్ నగరపాలక సంస్థ లో పాలకవర్గ సభ్యులందరిది చివరి రోజు...చాలా మంది సభ్యులు 5 సార్లు కార్పోరేటర్ గా గెలవడం చాలా గొప్ప విషయం అన్నారు. మీ పాలకవర్గం లో నగర ప్రజలకు మెరుగైన సేవలందించారని కొనియాడారు. కరీంనగర్ నగరపాలక సంస్థ లో



చాలా గొప్పగా అభివృద్ధి పనులు జరిగాయని తెలిపారు. ప్రజలకు కావల్సిన రోడ్లు, డ్రైనేజీ లు, మార్కెట్లు, పార్కులు, వాకింగ్ ట్రాక్ లు, ఒపెన్ జిమ్ములు, వెండింగ్ జోన్లు ఇలా అభివృద్ధి పనులతో ప్రజలకు సౌకర్యాలు కల్పించారని అన్నారు. పాలకవర్గం సేవలకు నగరపాలక సంస్థ ద్వారా కౌన్సిల్ సభ్యులను గౌరవంగా సన్మానించుకొవడం జరిగిందని తెలిపారు. కరీంనగర్ నగరానికి స్మార్ట్ సిటీ హెూదా రావడం చాలా గొప్ప విషయం అన్నారు. తెలంగాణ రాష్ట్రం లో వరంగల్, కరీంనగర్ జిల్లాలకే స్మార్ట్ సిటీ హెూదా వచ్చినప్పటికీ వరంగల్ కంటే గొప్పగా కరీంనగర్ నగరపాలక సంస్థ వేగంగా అభివృద్ధి చెందిందని తెలిపారు. స్మార్ట్ సిటీ లో 1000 కోట్ల నిధులతో వివిధ ప్రాజెక్టు పనులు చేపట్టి చాలా పనులు పూర్తి చేశారని తెలిపారు. అంతే కాకుండా 14,15 ఫైనాన్స్ కమీషన్, పట్టణ ప్రగతి, వివిధ గ్రాంట్లు, సాధరణ నిధులతో నగర వ్యాప్తంగా అభివృద్ధి పనులు జరిగి.... ప్రజలకు మౌలిక సదుపాయాలు అందాయని తెలిపారు. కమీషనర్ గా చార్జ్ తీసుకున్న తక్కువ సమయంలోనే పాలకవర్గ సభ్యులందరి సహాకారంతో డివిజన్ లు అన్ని తిరిగి ప్రజల సమస్యలు తెలుసుకునే అవకాశం కల్పించారని గుర్తు చేశారు. ప్రతి పాలకవర్గ సభ్యులు నాకు పూర్తి సహాకారం అందించారని కొనియాడారు. ఇదే సహాకారం ఎప్పటికీ ఉండాలని... మేము కూడ సభ్యులందరిని ఎప్పటి లాగే గౌరవిస్తామని తెలిపారు. ప్రజల సమస్యల పై నగరపాలక సంస్థ కు వచ్చి మా క ఎలాంటి విషయాలనైనా తెలుపవచ్చుని... ఎప్పటిలాగే మీకు గౌరవం లబిస్తుందని తెలిపారు. రేపటి నుంచి స్పెషల్ ఆఫీసర్ పీరెడ్ కొనసాగుతుందని... మళ్లీ కొత్త పాలకవర్గం ఏర్పాటు అయ్యే వరకు మీకు గౌరవం ఉంటుందని తెలిపారు. మళ్లీ సభ్యులందరు ప్రజల మద్దతుతొ మళ్లీ కౌన్సిల్ కు రావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. నగరపాలక సంస్థ లో ప్రజలకు సేవలందించిన ప్రతి సభ్యునికి ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమీషనర్ స్వరూప రాణీ, ఎస్ఈ రాజ్ కుమార్, అధికారులు పాల్గొన్నారు.

# ప్రభావిత గ్రామాల ప్రజల ఆరోగ్యం, సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇవ్వండి

## -లక్ష టన్నుల బొగ్గు వినియోగం తో వాతావరణం పూర్తిగా కలుషితం అవుతుంది

## -రబ్బర్ స్టాంప్ లా పాల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారి

## -రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాగూర్

**సూర్య-గోదావరిఖని:**

ఎన్టీపీసీ అధికారులు ప్రభావిత గ్రామాల ప్రజల ఆరోగ్యం, సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రాజెక్టులను తాము అడ్డుకోమని కానీ ప్రజలకు కావలసిన అవసరతలను, అక్కరలను తీర్చాల్సిన బాధ్యత ఎన్టీపీసీ యాజమాన్యంపై ఉంటుందని రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ అన్నారు. ఈ మేరకు మంగళవారం ఇక్కడి ఎన్టీపీసీ జ్యోతినగర్ లో తెలంగాణ సూపర్ థర్మల్ విద్యుత్ కేంద్రం ఫేస్-2 లో భాగంగా నిర్మించబోయే విద్యుత్ ప్లాంట్లకు సంబంధించిన ఎన్విరాన్మెంట్ హియరింగ్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రామగుండం ఎన్టీపీసీ ప్రభావిత గ్రామాలు, ప్రాంతాలైన కాశిపల్లి ,మాతంగి కాలనీ, ఎలుకలపల్లి, లక్ష్మీపురం, ఎలుకలపల్లి గేట్, గుంటూరుపల్లి, కాశిపెల్లి, కుందనపల్లి, మల్లెలపల్లి, రాజాపురం, మేడిపల్లి, అన్నపూర్ణ కాలనీ, చల్లపల్లి, దుర్గాపల్లి, గోలివాడ, మల్యాపురం, వీర్లపల్లి, రాణాపురం కన్నాల, బాబుల నాయక్ తండ, జంగాలపల్లి, ఇలాంటి గ్రామాల ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని చెప్పుకొచ్చారు. చట్టబద్ధంగా మాకు రావలసిన హక్కులు, సదుపాయాలను కల్పించవలసిన బాధ్యత ఎన్టీపీసీ యాజమాన్యంపై ఉందని, త్వరలో నిర్మించబోయే పవర్ యూనిట్లకు పనిచేసే కాంట్రాక్ట్ కార్మికుల నియామకాలు కలెక్టర్ ద్వారా జరగాలని సూచించారు. సిఎస్ఆర్ నిధులకు సంబంధించి అధికారులు పొంతనలేని సమాధానాలు చెబుతున్నారని, ప్రభావిత ప్రాంతమైన రామగుండం ప్రాంతానికి పూర్తిస్థాయిలో రామగుండం ఎన్టీపీసీ ప్రాజెక్టుకు సంబంధించిన సిఎస్ఆర్ నిధులు ఇక్కడే ఖర్చు చేయాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. లక్ష టన్నుల బొగ్గును మండించడం ద్వారా ఏర్పడేటువంటి కాలుష్యం, విడుదల అయ్యే వేడి ఎంత భయంకరంగా ఉంటుందో చెప్పాల్సిన అవసరం లేదని. వాతావరణ కాలుష్యాన్ని నియంత్రించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని గుర్తు చేశారు. పొల్యూషన్ కంపెనీ బోర్డ్ అధికారి రబ్బర్ స్టాంప్ లాగా మారారని, ఇప్పటికైనా వారి విధులను బాధ్యతగా నిర్వర్తించాలని ఎమ్మెల్యే కోరారు.




ప్రభావిత ప్రాంతాల అభివృద్ధిని ఎన్టీపీసీ యజమాన్యం విస్మరిస్తోందని, స్థానిక నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ డిమాండ్ చేశారు. రామగుండం నియోజకవర్గంలో అత్యంత విలువైన స్థలంలో నిరుపయోగమైనటువంటి స్థలంలో నిర్మించాలి స్సన సోలార్ ప్లాంట్ ను నిర్మించడం పట్ల ఎమ్మె ల్యే తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, నియోజక వర్గానికి నడిబొడ్డున ఉన్న సోలార్ ప్లాంట్ ను ఊరి బయటకు తరలించాలని, ఈ ప్రాంతంలో ఒక అదునాతనమైన స్టేడియం ను నిర్మించా లని సూచించారు. కాంట్రాక్టు కార్మికుల, అవుట్ సోర్సింగ్ కార్మికుల కనీస వేతనాలు అలవెన్స్ లు పెంచాలని డిమాండ్ చేశారు.

# ప్రభుత్వ కళాశాలలో నాణ్యమైన విద్య

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ప్రభుత్వ కళాశాలల్లో నిష్ణాతులైన అధ్యాపకులతో నాణ్యమైన విద్య అందుతోందని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.కరీంనగర్ లోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థులతో ఏర్పాటుచేసిన సోషల్ సైన్స్ ప్రదర్శనశాలను కలెక్టర్ ప్రారంభించారు. అనంత రం ఇక్కడ ఏర్పాటు చేసిన "ఫెరియో ఫెస్టా" కార్యక్రమంలో విద్యార్థులతో మాట్లాడారు. ప్రభుత్వ మహిళా కళాశాల లో 2700 మంది విద్యార్థినిలు అభ్యసించడం గొప్ప విషయం అన్నారు. వీరంతా విజయం సాధించి వివిధ రంగాల్లో స్థిరపడాలని, తోటి మహిళలకు ఆదర్శంగా నిలవాలని సూచించారు. ఆర్థికంగా బాగుంటేనే మంచి చదువు చదవగలమని భావనను విడనాడాలని అన్నారు. ప్రభుత్వ రంగంలో అన్ని రకాల సౌకర్యాలతో కూడిన విద్య అందుబాటులో ఉందన్నారు. జిల్లా యంత్రాంగం తరపున కళాశాలకు సహకారం అందిస్తామని పేర్కొన్నారు. ఇంటర్ విద్యార్థులు ప్రభుత్వ మహిళా కళాశాల ప్రాంగణాన్ని సందర్శించేలా చూడాలని బాలికల అభివృద్ధి అధికారి కృపారాణిని ఆదేశించారు.అనంతరం కళాశాలలో డిపార్ట్మెంట్ వారీగా ఏర్పా టు చేసిన తరగతి గదులను, ఎగ్జిబిషన్ ను పరిశీలించారు. విద్యార్థులు ఏరా ్పటు చేసిన పోషకాహార ప్రదర్శన ఆకట్టుకుంది. ఎన్. సి.సి విద్యార్థులు కలెక్టర్ కు గౌరవ వందనం చేశారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ప్రిన్సిపాల్ టీ.భాగ్యలక్ష్మి, ఎన్సిసి డాక్టర్ లెఫ్టినెంట్ ఆయేషా షేక్, అధ్యాపకులు, వివిధ కళాశాలల నుంచి వచ్చిన విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎన్టీపీసీ లో ముగిసిన పబ్లిక్ ఎన్విరాన్మెంటల్ హియరింగ్

**సూర్య-గోదావరిఖని:**

రామగుండం ఎన్టీపీసీ ఆధ్వర్యంలో తెలంగాణ సూపర్ థర్మల్ విద్యుత్ కేంద్రం ఫేజ్-2 లో భాగంగా నిర్మించబోయే 3%ఇ%800 మెగావాట్ల సామర్థ్యం గల విద్యుత్ ప్లాంట్ల కు సంబంధించిన పబ్లిక్ ఎన్విరాన్మెంటల్ హియరింగ్ కార్యక్రమం మంగళవారం ఇక్కడ ఎన్టీపీసీ జ్యోతి నగర్ టిటిఎస్ లోని జిల్లా పరిషత్ హై స్కూల్ ఆవరణలో జరిగింది. పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ తోపాటు ప్రభావిత గ్రామాల ప్రజలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, వివిధ రాజకీయ, ప్రజాసంఘాల నాయకులు పాల్గొని మాట్లాడారు. 800 మెగావాట్ల సామర్థ్యంతో ప్రతిపాదిత మూడు కొత్త విద్యుత్ ఉత్పత్తి యూనిట్లపై చర్చలు జరిపి ప్రజాభిప్రాయాలను వినిపించారు. ఎన్టీపీసీ తెలంగాణ ప్రాజెక్ట్ ఇప్పటికే 800 మెగావాట్ల సామర్థ్యంతో ఉన్న రెండు యూనిట్ల ద్వారా 1600 మెగావాట్లు విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తుందని, ఫేజ్-2 కింద 800 మెగావాట్ల సామర్థ్యంతో మూడు అదనపు విద్యుత్ ఉత్పత్తి యూనిట్లు నిర్మించబడడం జరుగుతుందని ఎన్టీపీసీ అధికారులు తెలిపారు. ప్రస్తుతం రామగుండం ఎన్టీపీసీ తో పాటు తెలంగాణ ప్రాజెక్ట్ మొత్తం కలిపి 4000 మెగావాట్లకు పెంచడం జరుగుతుందని, ఫేజ్-2 విజయవంతంగా పూర్తయితే ఎన్టీపీసీ రామగుండంతో పాటు ఈ పవర్ ప్లాంట్ ఉత్పత్తి సామర్థ్యం పరంగా దేశంలోనే అతిపెద్ద పవర్ ప్లాంట్‌గా రామగుండం ఎన్టీపీసీ మారుతుందని చెప్పారు. ఈ సందర్భంగా అనేక మంది వ్యక్తులు సామాజిక, ఆర్థిక, పర్యావరణ సమస్యలను లేవనెత్తగా, వీటిని అధికారులు పరిష్కరించారు. రాబోయే యూనిట్ల గురించి వివరణాత్మక సమాచారాన్ని కూడా అందించారు. కమ్యూనిటీ అభివృద్ధి కోసం ఎన్టీపీసీ రామగుండం, తెలంగాణ ప్రాజెక్ట్ యొక్క సిఎస్ఆర్-సిడి ద్వారా చేపట్టవలసిన వివిధ కార్యకలాపాలను కూడా వారు సూచించారు, ప్రతిపాదించారు. చివరగా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ సామాన్య ప్రజలు మాట్లాడేందుకు 5 గంటలకు పైగా సమయం ఇచ్చామని, సమస్యలన్నింటినీ విన్నామని, సంబంధిత శాఖకు పంపిస్తామని ఎంఓఎం లో అన్ని విషయాలు నమోదు తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదుపు కలెక్టర్ జలదా అరుణశ్రీ, కాలుష్య నియంత్రణ మండలి ప్రాంతీయ అధికారి ప్రాంతీయ అధికారి బి.బిక్షపతి, ఆర్డీఓ గంగయ్య, ఎన్టీపీసీ సెంట్రల్ ఎన్బీసీ సభ్యులు బాబర్ సలీం పాషా, రామగుండం ఎన్టీపీసీ ప్రాజెక్ట్ హెడ్ చందన్ కుమార్ సమంత తోపాటు పలు ఎన్జీవో సంస్థల ప్రతినిధులు, విద్యా సంస్థలు, పర్యావరణ నిపుణులు, సామాజిక కార్యకర్తలు, వైద్య, న్యాయ నిపుణులు పాల్గొన్నారు. సుమారుగా 48 మంది ఈ ప్రాంత సమస్యలపై మాట్లాడడం కనిపించింది.



## బ్యాంకుల వద్ద పకడ్బందీ భద్రతా ఏర్పాట్లు ఉండాలి

**- అదనపు ఎస్పీ డి. చంద్రయ్య**

**- బ్యాంకు బ్రాంచీలు, ఏటీఎం భద్రతా ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమీక్షించిన అదనపు ఎస్పీ**

**సూర్య రాజన్న సిరిసిల్ల**



జిల్లాలోనే బ్యాంకు బ్రాంచీలు, ఏటీఎం సెంటర్ లో వద్ద భద్రత ఏర్పాట్లు పకడ్బందీగా ఉండేలా చూసుకోవాలని అదనపు ఎస్పీ డి.చంద్రయ్య సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం అదనపు ఎస్పీ డి.చంద్రయ్య సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో బ్యాంకు బ్రాంచీలు, ఏటిఎం భద్రతా ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ డి.చంద్రయ్య మాట్లాడుతూ, బ్యాంకులు, ఏటీఎం కేంద్రాల వద్ద ఎటువంటి దుర్ఘటనలు జరగకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవడం చాలా ఉత్తమం అని అన్నారు. బ్యాంకు బ్రాంచ్, ఏటిఎం కేంద్రాలు నిర్దేశిత భద్రత ప్రమాణాల పాటించాలని సూచించారు.ప్రతి బ్యాంక్ బ్రాంచ్ వద్ద ఎలక్ట్రానిక్ అలారం సిస్టం అందుబాటులో ఉండాలని, బ్యాంకు కార్యాలయాలు, ఏటిఎం సెంటర్ వద్ద తప్పనిసరిగా పని చేసే సీసీ కెమెరాలు ఉండాలని ఎస్పి పేర్కొన్నారు. ఏటీఎం సెంటర్ లోపల మాత్రమే కాకుండా బయట కూడా సీసీ కెమెరాలు ఉండాలని అన్నారు. ఏటిఎం సెంటర్ వద్ద సెక్యూరిటీ గార్డ్ లను అప్రమత్తంగా ఉండాలని, చిన్నచిన్న జాగ్రత్తలు తీసుకోవాలని అవగాహన కల్పించాలని అదనపు ఎస్పీ తెలిపారు.బ్యాంకుకు సంబంధించి క్యాష్, గోల్డ్ లాకర్స్ తాళాలు డూప్లికేట్ ఉండకుండా చూడాలని అన్నారు. బ్యాంకు కార్యాలయంలో స్టేషనరీ రూమ్, డైనింగ్ మొదలగు అన్ని రకాల రూమ్‌లను క్లోజ్ చేయాలని అన్నారు. బ్యాంకు వద్ద భద్రత సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, అతను భద్రత వ్యవహారాలు తప్ప మిగిలిన ఎటువంటి పనులు చేసేందుకు వీలు లేదని అన్నారు.బ్యాంకులలోకి ఎటువంటి ప్రమాదకరమైన వస్తువులు, ఆయుధాలు అనుమతించడానికి వీలులేదని అన్నారు. హెల్మెట్, మాస్క్ వంటివి బ్యాంకులలో నిషేధించాలని అన్నారు. బ్యాంకు వద్ద ఏదైనా సమస్య వస్తే అలారం సిస్టం నుంచి నేరుగా పోలీస్ కంట్రోల్ రూమ్ కు సమాచారం వచ్చే విధంగా ఏర్పాట్లు చేస్తామని అదనపు ఎస్పీ పేర్కొన్నారు.ఈ సమావేశంలో లీడ్ బ్యాంకు మేనేజర్ మల్లికార్జున్, బ్యాంక్ కంట్రోలర్స్, బ్యాంక్ మేనేజర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల మహాసభ కరపత్రం ఆవిష్కరించారు

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండలం మండల మండల కేంద్రంలో సిపిఐ రైతు సంఘం జిల్లా కార్యదర్శి జంగం అంజయ్య ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికుల మహాసభ కరపత్రం ఆవిష్కరించారు. ఫిబ్రవరి 21 వేములవాడలో జరుగుతున్న మహాసభను విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా నాయకులు పిలుపునిచ్చారు ఈ భవన నిర్మాణ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కదారి రాములు సందర్భంగా మాట్లాడుతూ భవన నిర్మాణం కార్మికులు బిల్డింగ్‌లో పనిచేస్తున్న బిల్డింగ్ రంగంలో పనిచేస్తున్నటువంటి కార్మికులందరూ ఎలక్ట్రిషన్ సుతారి సెంట్రింగ్ వడ్రంగి బండ కొట్టేవాళ్ళు ప్రతి ఒక్క భవన నిర్మాణ కార్మికులు పెయింటర్లు ప్రతి ఒక్క ఈ మహా సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికుల యొక్క సంక్షేమ లేబర్ కార్డు మీద బడ్జెట్ పేరుతో పెంచరమని ఆ ఒక్క కార్మికులకు ఆన్లైన్ తంబు సిస్టం జరిగింది ఆన్లైన్ ద్వారా కార్మికులై వేలిముద్రలు అరిగిపోయి ఆన్లైన్ ఇవ్వడం జరుగుతుంది. ప్రధానంగా ఈ ఆన్లైన్ అనేది ఒకటి రద్దు చేసి గతంలో మాదిరిగా కాంగ్రెస్ ప్రభుత్వం 1996లో ఈ ఒక లేబర్ కార్డు మీద ఇలాంటి జీవులను అమలు చేసిందో ఆదివా రంగా కార్మిక కార్డు నమోదైన కార్మికులకు చనిపోతే రెన్యువల్ లేకున్నా కూడా గత కాంగ్రెస్ ప్రభుత్వం పైసలు ఇచ్చేది కానీ టిఆర్ఎస్ ప్రభుత్వం బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక 44 చట్టాలను ఎత్తివేసి నాలుగు కోట్లుగా కుదించి పుట్టలు కొట్టే ప్రధాన పాత్ర కనిపిస్తుందని అన్నారు. ఈ ఫిబ్రవరి 21వ రోజున జరిగే మహాసభను విజయవంతం చేయాలని మండల కార్మికులు తెలియజేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కదారి రాములు, భవన నిర్మాణ సంఘం జిల్లా అధ్యక్షుడు రాగుల పోశెట్టి, సిపిఐ రైతు సంఘం జిల్లా కార్యదర్శి జంగం అంజయ్య, సిపిఐ నాయకులు దాసారం నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా శక్తి చీరలకు కూలీ తగ్గించడం దుర్మార్గం

**- పవర్లూమ్ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పంతం రవి**

**సూర్య రాజన్న సిరిసిల్ల**



కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న స్వశక్తి మహిళలకు అందించేందుకు వస్త్ర పరిశ్రమకు ఇచ్చిన చీరల ఆర్డర్‌కు కూలీ తగ్గించడం దుర్మార్గమైన చర్య అని చేనేత పవర్లూమ్ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పంతం రవి ఆరోపించారు. మంగళవారం సుభాష్ నగర్‌లోని కార్మిక భవనంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో బతుకమ్మ చీరల ఉత్పత్తికి ఇచ్చిన కూలి కంటే ఇప్పుడు కూలీ తగ్గించడం ఏంటని ప్రశ్నించారు. చేనేత జౌళి శాఖ అధికారులు ఇప్పటికీ మాజీ మంత్రి కేటీఆర్ కనుసన్నుల్లోనే పనిచేస్తున్నారని,కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బదనాం చేసే ప్రయత్నాల్లో ఉన్నారని విమర్శించారు. గత 14 నెలలుగా సిరిసిల్ల వస్త్ర పరిశ్రమలో సంక్షోభం నెలకొన్న సందర్భంగా ఇక్కడి పరిశ్రమ వ్యాపారులు, ఆసాములు,కార్మికులు,చేసిన పోరాటాల ఫలితంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో మహిళా సంఘాల సభ్యులకు చీరల అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. అయితే గతంలో బతుకమ్మ చీరల ఉత్పత్తికి మీటరు వస్త్రానికి 37 రూపాయలు ఇవ్వగా, ప్రస్తుతం 29 రూపాయల 50 పైసలు మాత్రమే నిర్ణయించడం పట్ల ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో ఆసాములకు ఉత్పత్తి వ్యయం కింద 11 రూపాయలు ఇవ్వగా ఈసారి అది 9 రూపాయల 50 పైసలుగా అధికారులు నిర్ణయించారని ఆయన తెలిపారు. ఈ కూలీరేట్లతో సిరిసిల్లలోని పవర్లూం ఆసాములు, కార్మికులు చీరలు ఉత్పత్తి చేసే పరిస్థితి లేదని పంతం రవి ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గతంలో కంటే మెరుగైన కూలీ రేట్లు ఇవ్వాలని, లేకుంటే పవర్లూమ్ అనుబంధ సంఘాల ప్రతినిధులతో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని ఆయన హెచ్చరించారు.ఈ సమావేశంలో సీనియర్ నాయకులు నల్ల చంద్రమౌళి, సంఘం అధ్యక్షులు అజ్జ వేణు తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి భూమి పూజ చేసిన నాయకులు

**సూర్య తంగళ్లపల్లి**



తంగళ్ళపల్లి మండల కేంద్రంలో వడ్డెర కాలనీలో వడ్డెర కమ్యూనిటీ హాల్ కు భూమి పూజ చేసిన నాయ కులు. ఈ సందర్భంగా ప్యాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ రాజ్యసభ సభ్యులు కే సురేష్ రెడ్డి తన నిధుల నుండి 5 లక్షల రూపాయలు వడ్డెర కమ్యూనిటీ హాల్‌కు అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎఎంసి వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగమ్ గౌడ్ మాట్లాడుతూ కమ్యూనిటీ హాల్‌కు నిధులు మంజూరు చేసిన రాజ్యసభ సభ్యులు కే సురేష్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు,ఇంకా ఏమైనా నిధులు అవసరం ఉంటే ప్రభుత్వం ద్వారా అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పడిగల మానస రాజు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జె ప్రవీణ్ కుమార్, కాంగ్రెస్ నాయకులు లింగాల భూపతి, వైద్య శివప్రసాద్,పెద్దూరు తిరుపతి,మచ్చ శ్రీనివాస్, మహేందర్, బిఆర్ఎస్ నాయకులు అంకారపు రవీందర్, పడిగల రాజు, టిడిపి నాయకులు మచ్చ ఆంజనేయులు,బిజెపి నాయకులు సంతోష్, వడ్డెర సంఘం అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అయోడిన్ లోపంపై అవగాహన

**సూర్య గంభీరావుపేట**

గంభీరావుపేట మండల కేంద్రంలోని అంగన్ వాడి సెంటర్‌లో అయోడిన్ లోపంపై ఆశీర్వాద్ స్మార్ట్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఫర్ గోబల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అయోడిన్ లోపం వల్ల యుక్త వయస్సు మహిళల్లో గర్భిణీ స్త్రీలకు బాలింతలకు పిల్లల్లో మందబుద్ధి శారీరక ఎదుగుదల లోపిస్తుందని గాయిటర్ థైరాయిడ్ వంటి రుగ్మతలు వస్తాయని గర్భవతులు పాలిచ్చే తల్లులు విద్యార్థులు అయోడిన్ ఉన్న షీ ఫుడ్ చేపలు రొయ్యలు కూరగాయలు పాలు పెరుగు నాణ్యమైన పౌష్టికాహారం ప్రతిరోజు తీసుకోవాలని తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కోఆర్డినేటర్ సంగీత, అంగన్ వాడి టీచర్లు, ఆశ కార్యకర్తలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధి నివారణపై అవగాహన పెంపొందించాలి

**- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ రజిత**

**సూర్య రాజన్న సిరిసిల్ల**



ప్రజల్లో కుష్టు వ్యాధి నివారణ పట్ల అవగాహన పెంపొందించి వ్యాధి నిర్మూలనకు కృషి చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ రజిత పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు, లెప్రసీ నోడల్ సూపర్వైజర్లకు కుష్టు వ్యాధి నివారణ కార్యక్రమం పై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జనవరి 30 నుండి ఫిబ్రవరి 13 వరకు కుష్టు వ్యాధి సర్వే నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ సర్వే ద్వారా గ్రామాలలో ఉన్న కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించి మెరుగైన వైద్య చికిత్స అందించే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రారంభ దశలోనే కుష్టు వ్యాధిని గుర్తిస్తే చికిత్స చేయడం సులభమవుతుందని ఆమె అన్నారు. కుష్టు వ్యాధి నివారణ కార్యక్రమం సందర్భంగా జిల్లాలోని ప్రతి పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించాలని ఆమె వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ సంపత్, డాక్టర్ అనిత, డాక్టర్ శివరామకృష్ణ, ప్రైమరీ హెల్త్ సెంటర్ డాక్టర్లు, డిపిఎమ్ఓలు చేపూరి శ్రీనివాస్, కూన సురేష్, దేవి సింగ్, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ రాజకుమార్, హెచ్ ఇ బాలయ్య, నోడల్ సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి దిష్టిబొమ్మ దగ్ధం

**సూర్య తంగళ్లపల్లి**



తంగళ్ళపల్లి మండలం మండేపల్లి గ్రామంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి ఎంపీ బండి సంజయ్ కుమార్ గద్దర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు నిరసనగా ఆయన దిష్టిబొమ్మ దగ్ధం చేసిన మాల సంక్షేమ సంఘం నాయకులు.ఈ కార్యక్రమంలో గ్రామ మాల సంక్షేమ సంఘం అధ్యక్షుడు సందీప్,ఉపాధ్యక్షుడు నక్క నరేష్,నక్క రవి,యాస మధు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం

**సూర్య బోయినపల్లి**



ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ కు ఈనెల 26 జనవరి రిపబ్లిక్ డే సందర్భంగా కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు ప్రకటించడం సందర్భంగా ఎమ్మార్పీఎస్ బోయిన్పల్లి మండల శాఖ అధ్యక్షులు అక్కెనపల్లి ఉపేందర్ ఆధ్వర్యంలో మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం ఈ సందర్భంగా ఆయనకు పద్మశ్రీ అవార్డు రావడం ఎంతో ఆనందదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో మ్మార్పీఎస్ నాయకులు సుధాకర్, ఉపాధ్యక్షులు పొత్తూరు సుభాష్ ఉల్లెంతుల రాజు, జనరల్ సెక్రెటరీ గుడిసె ప్రసాద్, కార్యదర్శి పర్లపల్లి మధు జనగం శ్రీధర్ సంయుక్త కార్యదర్శి కవంపల్లి నాగరాజు, ఎడపల్లి బాబు,ప్రచార కార్యదర్శి కట్కూరి అంజనేయులు, సోషల్ మీడియా కన్వీనర్ కత్తెరపాక మనోహర్, కార్యవర్గ సభ్యులు మాకే మల్లయ్య ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

# జగిత్యాల పట్టణ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా

## ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

**సూర్య జగిత్యాల**

జగిత్యాల పట్టణ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా అని ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ అన్నారు. మంగళవారం జగిత్యాల పట్టణానికి చెందిన 202 లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి,షాది ముభారక్ పథకం ద్వారా మంజూరైన 2 కోట్ల 2 లక్షల .రూపాయల విలువగల చెక్కులను, 59 మంది లబ్ధిదారులకు సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన 19 లక్షల రూపాయల విలువగల చెక్కులను జగిత్యాల పట్టణలోని పొన్నాల గార్డెన్స్ లో లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 6216 కొత్త రేషన్ కార్డులు జగిత్యాల పట్టణంలో మంజూరు అయ్యా యన్నారు.జగిత్యాలకు రాష్ట్రం లోనే అత్యధిక ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయటం కోసం తన వంతుగా కృషి చేస్తా అన్నారు. 5వేల కుటుంబాలకు డబల్ బెడ్ రూమ్ మంజూరు కాగా దాదాపు 20 వేల మందికి చేకూరుతుందని తెలిపారు. జగిత్యాల పట్టణంలో 18 వేల ఇండ్ల



కు ఉచిత కరెంట్ పథకం అమలు అవుతుంద న్నారు. 50 కోట్ల ప్రాపర్టీలో 5 కోట్లతో ఇందిరా మహిళా శక్తి భవన్ నిర్మాణం, జగిత్యాల మహిళ డిగ్రీ కళాశాలకు 5 కోట్లతో నూతన భవనం, ఆడిటోరియం. 5 కోట్లతో తారకరామ నగర్‌లో అడ్వాన్స్ స్కిల్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామ న్నారు. జగిత్యాల పట్టణంలో ప్రతి వార్డు లో 2 కోట్ల వరకు అభివృద్ధి పనులుకు నిధులు ఖర్చు చేయడం జరిగింది పనులు జరుగుతున్నాయి. మెడికల్ కళాశాలకు గతంలో 10 కోట్లు మాత్రమే మంజూరు కాగా పనులు నిలిచిపోయా యని, ముఖ్యమంత్రి, వైద్య ఆరోగ్య మంత్రినీ కోరి నిధులు మంజూరుకు కృషి చేసి,మెడికల్ కాలేజి పూర్తికి కృషి చేస్తా అన్నారు.నూకపల్లి అర్బన్ కాలనీ మున్సిపల్‌లో కలపబోతున్నం, అంబారీ పెట్‌లో 2 కోట్లతో అర్బన్ పార్క్ ఏర్పాటు తో పట్టణ ప్రజలకు ఆహ్లాదం అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మద్దతుగా ఉండి, బీజేపీ ఎంపీ అరవింద్ తో అభివృద్ధి కోసం కలిసి పనిచేస్తా పట్టణం సమగ్ర అభివృద్ధి నా లక్ష్యం అన్నారు.చల్గల్ లో ఇంటిగ్రేటెడ్ స్కూల్ కాంప్లెక్, కేంద్రీయ విద్యాలయం సైతం మంజూరుకు కృషి చేస్తా అన్నారు.ఈ కార్యక్ర మంలో ఎమ్మార్వో రామ్మోహన్, తాజామాజీ మున్సిపల్ చైర్మన్‌లు అడువాల జ్యోతి లక్ష్మణ్,గిరి నాగభూషణం, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, నాయకులు అబ్దుల్ ఖాదర్ ముజాహిద్, బాలే శంకర్,మాజీ కౌన్సిలర్‌లు,కో ఆప్షన్ సభ్యులు,పట్టణ,వార్డు నాయకులు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే రాయికల్ అభివృద్ధి

## - జిల్లా తాజా మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్

**సూర్య, రాయికల్**

బీఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలోనే రాయికల్ పట్టణ అభివృద్ధి జరిగిందని జగిత్యాల జిల్లా తాజా మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ అన్నారు.ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ నాయకులు మాజీ సిఎం కేసీఆర్,మాజీ ఎంపీ కవిత చిత్ర పటానికి పాలభిషేకం చేశారు. అనంతరం రాయికల్ ప్రెస్ క్లబ్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాయికల్ ను గ్రామం నుండి పట్టణంగా మార్చిన ఘనత మాజీ సిఎం కేసీఆర్, మాజీ ఎంపీ కవిత అన్నారు.మొదటి సారి రాయికల్ మున్సిపాలిటీకి ఎన్నికైన పాలకవర్గం చిరస్థాయిగా చరిత్రలో నిలిచిపోతుందని, కౌన్సి





లర్లు మున్సిపల్‌లో పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా మురికి కాల్వల ఏర్పాటు,సెంట్రల్ లైటింగ్,మినీ ట్యాంక్ బండ్,ఇలా ఎన్నో అభివృద్ధి పనులు జరిగాయని,పనులకు ఆర్థిక వనరుల సమకూర్చిన కెసిఆర్, కవితకి ధన్య వాదాలు తెలిపారు.ఇప్పటికీ రాయికల్ పట్టణంలో శంకుస్థాపన చేస్తున్న పనులు అన్ని కవిత మంజూరు చేసిన నిధులే అని అన్నారు.రాయికల్ పట్టణ మున్సిపల్ నూతన భవనం కూడా కవిత మంజూరు చేసిన నిధులే అని పేర్కొన్నారు. ఏడాది కాలం పూర్తి అయిన కూడా ఆరు పథకాలు ఏవని,పెన్షన్ పెంపు చేస్తాం అని చెప్పి చేయలేదని,రుణ మాఫీ పూర్తి కాలేదని,యువ వికాసం కింద స్కూటీలు ఇవ్వ లేదని,మాటలు నీటి మూటలైనాయని ఆమె విమర్శించారు. జనవరి 26కి రైతు భరోసా ఇస్తం అన్నారని, ఇప్పటికి లేదని, దుర్మార్గపు పాలన కాంగ్రెస్ దని,నియోజకవర్గ అభివృద్ధి కోసం కాదు,సొంత అభివృద్ధి కోసం ఎమ్మెల్యే పార్టీ మారారు అని, అభివృద్ధి కోసం పోయిన అన్న ఎమ్మెల్యే ఎక్కడ అభివృద్ధి జరిగిందో చూపెట్టు అని అన్నారు.ఈ కార్యక్రమంలో రాయికల్ పట్టణ,మండల అధ్యక్షు లు ఎలిగేటి అనిల్ కుమార్, బర్కం మల్లేష్ యాదవ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు ఎలగందుల ఉదయశ్రీ,మారంపెల్లి రాణి,మాజీ కౌన్సిలర్లు తురగ శ్రీధర్ రెడ్డి,మహేష్ గౌడ్,సాయి కూమర్,సువర్ణ సత్యనారాయణ,మాజీ ఎంపీటీసీ దొంతి నాగరాజు, మండల సమన్వయ సమితి సభ్యులు కంటే గంగారం, మాజీ ఉపసర్పంచ్ సాగర్ రావు,మండల మైనార్టీ విభాగం అధ్యక్షులు చాంద్ పాషా, మాజీ కో ఆప్టన్ మెంబర్ సోహైల్, ఎస్సి విభాగం అధ్యక్షులు నీరటి శ్రీనివాస్, యువజన విభాగం నాయకులు అభికృష్ణ,కోల కుమార్, నాయకులు ప్రతాప్ రెడ్డి, రొట్టే శ్రీను, బాబా, లక్ష్మీ,రాంచంద్రం, మహేష్, వినోద్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# గద్దర్ అంటే ఒక వ్యక్తి కాదు ఒక శక్తి

**సూర్య- కోరుట్ల రూరల్**

గద్దర్ అంటే ఒక వ్యక్తి కాదు ఒక శక్తి ఒక సామా జిక కార్యకర్త ప్రజల కోసం తాను నమ్మిన సిద్ధాంతాల కోసం తన ప్రాణాన్ని పణంగా పెట్టిన ఆదర్శ మూర్తి పాటనే ఆయు



ధంగా మార్చి తన ఆటతో పాటలతో తెలంగాణ ఉద్యమంలో ఉద్యమానికి ఉపిరి పోసిన స్ఫూర్తి ప్రదాత, తెలంగాణ కోసం ముఖ్య పాత్ర పోషించిన మహోన్నతమైన వ్యక్తి, అలాంటి వ్యక్తి పైన అనుచితమైన వ్యాఖ్యలు చేసిన బీసీ నాయకుడు అడుగు వర్గాల నుండి పైకి వచ్చిన కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ ఇలా మాట్లాడడం సబబు కాదని గద్దర్ విగ్రహ ప్రతిష్టా పన కమిటీ జిల్లా జాయింట్ అధ్యక్షులు వనతడుపుల అంజయ్య అన్నారు. తన వెన్నులో చనిపోయేంతవరకు కూడా ఒక బుల్లెట్ ఉన్న సంగతి మనందరికీ తెలిసిందే అలాంటి ఒక ఉద్యమకారుల్ని పట్టుకొని అవార్డులు రివార్డుల కోసం తాను ఎప్పుడూ పని చేయలేదని ప్రజలను మేల్కొల్పే విధంగా మాత్రమే తన పాట తన మాట తన ఆట తన జీవితం అని తెలుసుకోవాల్సిన అవసరం ఉంద న్నారు. తను చనిపోయిన తర్వాత కూడా అనేకమైన అభిమానుల్లో పోలీసు అధికారులు కూడా ఉన్నారన్న సంగతి మర్చిపోకూడదు. పల్లె నుండి పట్నం వరకు రెండు తెలుగు రాష్ట్రాలే కాక ఇండియాలో ఉన్న అన్ని రాష్ట్రాల్లో తన గలాన్ని వినిపించిన వ్యక్తి గద్దర్, ఈరోజు ప్రపంచానికే తలామణికంగా తన పాటల్ని మాటల్ని వినిపించా డని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా కన్వీనర్ కో కన్వీనర్ లక్ష్మణ్ కుమార్, వనతడుపుల అంజ య్యతో పాటు కోరుట్ల మండల కన్వీనర్ ప్రవీణ్, జిఆర్ గంగాధర్, నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి దిష్టిబొమ్మ దగ్ధం

**సూర్య మల్యాల**

తెలంగాణ పాటల గొంతుక అయిన గద్దర్‌పైన అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా మల్యాల



బ్లాక్ చౌరస్తాలో కాంగ్రెస్ నాయకులు మంగళవారం కేంద్ర మంత్రి బండి సంజయ్ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బత్తిని మల్లేశ్వరి, శ్రీనివాస్, దారం ఆదిరెడ్డి,యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు కట్కం వినయ్, మ్యాక లక్మన్, శ్రీకోటి శ్రీకాంత్, తాళ్ల హరినాథ్,దూడం రామాంజనేయులు, తాళ్ల హరినాథ్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉచితంగా దుస్తుల ఆందజేత

**సూర్య-కథలాపూర్**

మండలంలోని పోశాని పేట ఎంపియుపిఎస్ పాఠశాల విద్యార్థులకు ముదాం నరేష్ రూ.20 వేల విలువ గల స్కూల్



యూనిఫామ్స్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దమ్మ-పెద్దనాన్న ముదాం లక్ష్మి-రాజంల జ్ఞాపకార్థంగా విద్యార్థులకు దుస్తులను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనను పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవి కుమార్, గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ముదాం భాగ్యమ్మ-నాగయ్య, మాజీ సర్పంచు ఎం జి రెడ్డి, బత్తుల అశోక్, విడిసి సభ్యులు శ్రీధర్, పాపయ్య, శ్రీనివాస్, రాజేందర్, విజయ్, లక్ష్మణ్,ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

## డా.చిందం సునీతకు జీవిత సాఫల్య పురస్కారం

**సూర్య జగిత్యాల అర్బన్**

76 గణతంత్ర దినోత్సవం సందర్భం గా కరీంనగర్ ఫోక్ ఆర్ట్స్ అకాడమీ అధినేత జి. కృపాదానం ఆధ్వర్యంలో సోమవారం రాత్రి కరీంనగర్ కళా భారతిలో జరిగిన సంగీత విభావరి



కార్యక్రమంన సాహిత్య, కళారంగంలో విశిష్ట సేవలకుగాను జగిత్యాలకు చెందిన కళాశ్రీ సాహితీ వేదిక ప్రధాన సభ్యురాలు డాక్టర్ చిందం సునీతకు జీవిత సాఫల్య పురస్కారం అందజేశారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడు తూ ఈ పురస్కారం నాకు మరింత బాధ్యతను పెంచిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశ్రీ అధినేత గుండేటి రాజు, ప్రవీణ్ సెల్వజి, వెంకటస్వా మి, గాయకులు ముఫిథిన్, గాయకురాలు సంధ్య, వంగల కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల మున్సిపల్ ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించిన అడిషనల్ కలెక్టర్ గౌతమ్ రెడ్డి

**సూర్య, కోరుట్ల టౌన్**

కోరుట్ల మున్సి పల్ ప్రత్యేక అధికారిగా జగిత్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ గౌతమ్



రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. మున్సిపల్ పాలకవర్గం కాలప రిమితి జనవరి 26, 2025న ముగిసిన నేపథ్యంలో ప్రభుత్వం ప్రత్యేక అధికారిగా అడిషనల్ కలెక్టర్ గౌతమ్ రెడ్డి ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కార్యక్రమంలో కోరుట్ల మున్సిపల్ కమీషనర్ బట్టు తిరుపతి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన బిజెపి మండల అధ్యక్షునికి ఘన సన్మానం

**సూర్య-కథలాపూర్**

నూతనంగా ఎన్నికైన బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు మల్యాల మారుతిని బొమ్మెన గ్రామానికి చెందిన బిజెపి పార్టీ యువకులు శాలువాతో ఘనంగా సన్మానిం



చారు. మంగళవారం మండలంలోని ప్రెస్ క్లబ్ లో బిజెపి పార్టీ యువ నాయకులు మారుతి నియామకం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బిజెపి రాష్ట్ర, నియోజక వర్గ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఉరు మల్ల సురేష్, గుండేటి రవి, గాండ్లోజి స్వామి, చక్కపల్లి జగన్ ఉన్నారు.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
పెద్దపల్లి
బుధవారం 29 జనవరి 2025



# కాంగ్రెస్ హామీలు బోగస్ మాటలు

## - పూటకో మాట ఘడియకొ అబద్ధం - మాజీ ఎంపీపీ నూనెటి సంపత్ యాదవ్

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాంగ్రెస్ ప్రభుత్వం పూటకో మాట.. ఘడియకొ అబద్ధం అన్నట్లు అబద్దాలాడుతూ ప్రజలను అయోమయానికి గురి చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తూ పబ్బం గడుపుతున్నారని కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ బిఆర్ఎస్ నాయకులు నూనేటి సంపత్ యాదవ్ అన్నారు. కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో ఎంపీడీవో, తాహసిల్దార్ కార్యాలయం ఎదుట బిఆర్ఎస్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఈనెల 26న ప్రవేశపెట్టిన నాలుగు పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందించాలని నిరసిస్తూ మాజీ ఎంపీపీ బిఆర్ఎస్ నాయకులు నూనెటి సంపత్ యాదవ్ ఆధ్వర్యంలో ఎంపీడీవో, ఎమ్మార్వో కార్యాలయాల ఎదుట బిఆర్ఎస్ నాయకులు నిరసన వ్యక్తం చేసి అనంతరం ఎంపీడీవో కలకోటి రామ్మోహన చారి, డిప్యూటీ తాహసిల్దార్ గర్రెపల్లి శంకర్‌లకు వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఈనెల 26న ప్రారంభించిన నాలుగు సంక్షేమ పథకాలలో నిరుపేదలైన అర్హులైన వారి పేరు లేకుండా అనర్హుల పేర్లు ఉన్నాయని అధికారులు గుర్తించి అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు చెందే విధంగా చూడాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు 420 హామీలు ఇచ్చి ఏ ఒక్క పథకాన్ని కూడా పూర్తిస్థాయిలో అమలు చేయలేదన్నారు. రైతు భరోసా కింద డబ్బులు విడుదల చేశామని చెప్పి ఏ ఒక్క రైతు ఖాతాలో కూడా డబ్బులు జమ కాలేదన్నారు. రెండు లక్షల రైతు రుణమాఫీ చెప్పిన ప్రభుత్వం రైతులకు పూర్తిస్థాయిలో రైతు రుణమాఫీ చేయలేదన్నారు. టిఆర్ఎస్ పాలనలో రాష్ట్ర ప్రజలు రైతులు ఆనందంగా జీవించారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పైలట్ ప్రాజెక్టు కింద మండలానికి ఒక గ్రామాన్ని ఎంపిక చేసి బూటక మాటలతో కాలియాపన చేయడమే కాంగ్రెస్ లక్ష్యమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని లేకుంటే బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులతో నిరసన కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నూనిటీ సంపత్ యాదవ్, నాయకులు పుప్పల నాగార్జున రావు, బండ రవీందర్ రెడ్డి, గోనె శ్యామ్, కొల్లూరి రాజమల్లు, కామిడీ వెంకటరెడ్డి, జెట్టి దేవేందర్, అడిగొప్పుల మోహన్, మాదాసి రామచంద్రం, సిరికొండ కొమురయ్య, తీగల నాగరాజు, బోల్లమల్ల శంకర్, నిదానపురం దేవయ్య,ఎండి ఇబ్రహీం, సుదాటికరుణాకర్, ఓడ్నాల శ్రీనివాస్, బర్ల తిరుపతి, సాంబారావు, కూకట్ల నవీన్, ఉయ్యాల ఓదెలు, సారంగపాణి, కుమార్, అర్జున్, అనిల్,సదానందం,మల్లయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.





# మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ ప్రకటించడం హర్షణీయం...

## - తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ - రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆరెల్లి మల్లేష్

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగకు భారత ప్రభుత్వం పద్మశ్రీ ప్రకటించడం పట్ల తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ వ్యవస్థాపక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆరెల్లి మల్లేష్ హర్షం వ్యక్తం చేశారు. మూడు దశాబ్దాల పాటు అణగారిన జాతుల కోసం అలుపెరగని పోరాటంలో తెలుగు రాష్ట్రాలలోనే కాకుండా దేశంలోని అనేక రాష్ట్రాలలో మాదిగల ఎబిసిడి వర్గీకరణే ధ్యేయంగా ఏర్పాటు చేసిన మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎంఆర్పిఎస్) 1994లో స్థాపించి, మహబూబ్ నగర్ జిల్లా ఈదుముడి గ్రామం మీదుగా మొదలుపెట్టి మాదిగలకు జరుగుతున్న అన్యాయంపై, అదేవిధంగా ఉమ్మడి రాష్ట్రాలలో నాటి ముఖ్యమంత్రి వైఎస్. రాజశేఖర్ రెడ్డి హయాంలో నిరుపేదలకు గుండె ఆపరేషన్ చేసుకునేందుకు చిల్లిగవ్వలేని పేద ప్రజలకు రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద రెండు లక్షల రూపాయలు ఇచ్చేలా మంద కృష్ణ మాదిగ అనేక ఉద్యమాలు చేపట్టారని అన్నారు. అదేవిధంగా అన్ని వర్గాల జాతుల కొరకు, వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు పెన్షన్ అమలయ్యేలా అనేక ఉద్యమాలు చేసి డిమాండ్ల సాధనకు అమలయ్యేలా కృషి చేశారని, దేశంలో చట్టసభల్లో మాదిగలకు విద్య, ఉద్యోగాలలో చోటు లేకపోవడంపై, మాదిగలు ఎదుర్కొంటున్న అంతరాలను వివరించి ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులతోపాటు, మరి ఎందరో ప్రధాన మంత్రులను ఒప్పించిన ఘనత మందకృష్ణ మాదిగకే దక్కిందని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీల ఉద్యమాలకు సైతం పురుడు పోసిన మహానాయకుడు మందకృష్ణ మాదిగని కొనియాడారు. అంతేకాకుండా మందకృష్ణ మాదిగ పోరాటాలకు అనేక ప్రభుత్వాలు తలొగ్గి రాష్ట్రంలోనే కాకుండా కేంద్రంలో కూడా తనకు ఎన్నో పదవులు కట్టబెట్టేందుకు ప్రయత్నించినప్పటికీ ఆ పదవులను లెక్కచేయకుండా జాతి మేలు కోసమే చూసిన మొట్టమొదటి వ్యక్తి మందకృష్ణ మాదిగని అన్నారు. అలాంటి వ్యక్తికి పద్మశ్రీ రావడం హర్షణీయమని ఆయన పేర్కొన్నారు.



# ఇందిరమ్మ భరోసా లబ్ధిదారులకు న్యాయం చేయండి

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం రత్నాపూర్‌లో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లబ్ధిదారులకు న్యాయం చేయాలనీ తాజా మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమపివీరావు మంగళవారం ఎంపీడీఓ బద్రి శైలాజరాణి కి వినతిపత్రం అందజేశారు. రత్నాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో 133 మంది లబ్ధిదారుల ఎంపిక జరిగిందని,ఈ నెల 21వ తేదీన ముసాయిదా జాబితాలో 10 మంది పేర్లు ఉన్నాయని, తిరిగి గ్రామసభ ఈ నెల 25వ తేదీ మీటింగ్ జరుగగా అందులో పేర్లు తొలగించారని ఆమె తెలిపారు. భూమి ఉందని తొలగించినట్లు తెలిసిందని తెలిపారు. లబ్దిదారులకు భూమి ఇప్పించండి? లేదా లబ్దిదారు లను అర్హులుగా గుర్తించాలని మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పివీరావు, ఎంపీడీఓ బద్రి శైలాజరాణిను కోరారు. ప్రస్తుతం కంప్యూటర్‌లో సైట్ మూసివేశారని, తిరిగి సైట్ ఓపెన్ కాగానే ఈ పథకం మంజూరు చేస్తా మని ఎంపీడీఓ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ దుబ్బాక సత్యారెడ్డి, మాజీ ఎంపిటిసి ధర్మల రాజ సంపత్, బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి సందవేన కుమార్, మాజీ వార్డ్ మెంబర్ కొవ్వూరు సురేష్, బోగే సతీష్, మన్నాల రాహుల్, కెక్కర్ల మోహన్, కెక్కర్ల రాజేశ్వరి, కేశవేన మల్లేష్, తొగరు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# కోళ్ల వ్యర్థ పదార్థాలు బహిరంగ ప్రదేశాల్లో వేసే కఠిన చర్యలు

## - ఎంపీఓ కాటం భాస్కర్

**సూర్య, సెంటినరీ కాలనీ**



చికెన్ సెంటర్ లోని కోళ్ల వ్యర్థ పదార్థాలు బహిరంగ ప్రదేశాల్లో వేస్తే కఠిన చర్యలు తప్పవని కమాన్ పూర్ ఎంపీఓ కాటం భాస్కర్ చికెన్ సెంటర్ యజమానులను హెచ్చరించారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో చికెన్ సెంటర్ యజమానులతో సమావేశాన్ని నిర్వహించారు. వాటి యొక్క వ్యర్థ పదార్థాలు అవశేషాలను షాప్ ముందు గాని బహిరంగ ప్రదేశాలు గాని వేయరాదని పేర్కొన్నారు. షాపుల ముందు పడేస్తే కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయని వాహనదారులను పడగొడుతున్నాయని పేర్కొన్నారు. ఆయా వ్యర్థ పదార్థాలను గ్రామపంచాయతీ ట్రాక్టర్‌లో దీనికోసం గాను ప్రత్యేకంగా ఒక ట్రాక్టర్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఇకపై రోడ్డుపైన వేస్తే భారీ జరిమానా విధించడం జరుగుతుందని పేర్కొన్నారు. దీనిపై ముందస్తు నోటీసులు ఇవ్వడం జరిగిందని భాస్కర్ తెలిపారు. ఈ సమావేశంలో గ్రామ కార్యదర్శి రాజ్ కుమార్, చికెన్ సెంటర్ యజమానులు జాకీర్, బషీర్, తిరుపతి, షౌకత్ ఖాన్, అమీర్ ఖాన్, ఆశ, చికెన్ సెంటర్ యజమానులు పాల్గొన్నారు.

# నా భూమి నాకు ఇప్పించండి....

## - ప్రభుత్వ పాఠశాలకు ఇస్తే బదులుగా 20ఏళ్ళైన ఇవ్వలే

**సూర్య-పెద్దపల్లి రూరల్**



ప్రభుత్వ పాఠశాలకు 3 గుంటల భూమి ఇస్తే... రోడ్డుకు భూమికి బదులుగా 3 గుంటల భూమిని ఇస్తా...అని ఒప్పందం కుదిరింది. కాని మాటల వరకే పరిమితం అయింది. చేతులో ఉన్న భూమి పోయింది. వచ్చేది రాక పోయే... నా భూమి నాకు ఇప్పించండి బాధితులు పుల్లూరి భుదమ్మ అధికారులను వేడుకొంది. ఆగ్రహించిన భుదమ్మ తన భూమిలో నిర్మించిన మరుగుదొడ్లకు, గేట్‌కు తాళాం వేసింది. వివరాల్లోకి వెళితే మండలంలోని అందుగులపల్లి గ్రామానికి చెందిన పుల్లూరి బుధమ్మకు 3 గుంటల స్థలం ప్రభుత్వ పాఠశాల ప్రక్కకు ఉంది. ప్రభుత్వ పాఠశాలకు సరిపడా స్థలం లేకపోవడంతో విద్యార్థులకు మరుగుదొడ్లు నిర్మించేందుకు ఇబ్బందిగా మారింది. ఈ స్థలం వాటికి అణువుగా ఉంటుందని అప్పటి సర్పంచ్ లక్ష్మినారాయణ సమక్షంలో గ్రామపంచాయతీ లెటర్‌పై స్థలానికి బదులుగా రోడ్డుకు స్థలం ఇచ్చేందుకు రాయించి ఇచ్చారు. 20 ఏళ్లుగా అధికారుల చుట్టూ తిరిగిన ప్రయోజనం లేదని మరుగుదొడ్లకు, గేటుకు తాళం వేసింది. పాఠశాలలో 25 మంది విద్యార్థులు ఉన్నారు. ఈ విషయంపై హెచ్ ఎం రాములును వివరణ కోరగా తాను 6 నెలల క్రితం బదిలీపై వచ్చానని, ఆమె స్థలం ఇచ్చింది వాస్తవమే అని అన్నారు. మరుగుదొడ్లకు తాళం వేస్తే ఇబ్బందులు పడుతరని అన్నారు. ఈ విషమంపై అధికారులకు తెలియజేస్తామని తెలిపారు.

# సౌర విద్యుత్ యూనిట్ ఏర్పాటుకు స్థలాల పరిశీలన

## - జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఎం. కాళిందిని

**సూర్య మంథని రూరల్**

మహిళా సంఘాల ద్వారా సౌర విద్యుత్ యూనిట్ల ఏర్పాటుకు అనువైన స్థలాలను పరిశీలించడం జరిగిందని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఎం.కాళిందిని తెలిపారు. మంగళవారం జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఎం.కాళిందిని మంథని మండలంలోని ఎక్లాస్పూర్, సిరిపురం,గుంజపడుగు గ్రామాలలో సౌర విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు చేయుటకు అనువైన ప్రభుత్వ స్థలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఎం.కాళిందిని మాట్లాడుతూ ప్రధాన మంత్రి కిసాన్ ఉర్జా సురక్ష ఏవం ఉత్తన్ మహాభియాన్ స్కీమ్‌లో మహిళల ఆర్థిక స్థితి పెంపొందించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం పైలెట్ ప్రాజెక్ట్ కింద ప్రతి జిల్లాకు 2 మెగావాట్ల సోలార్ ప్లాంట్లను మహిళా సంఘాల ద్వారా డిఆర్డిఏ, టిజిరెడ్–కో టిజి ట్రాన్స్కో భాగస్వామ్యంతో ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా మంగళవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంథని మండలంలోని ఎక్లాస్పూర్, సిరిపురం,గుంజపడుగు గ్రామాలలో ప్రభుత్వ భూములు పరిశీలించామని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ, రెవెన్యూ, రెడ్ కో, ట్రాన్స్ కో డిఆర్డిఏ సిబ్బంది పాల్గొన్నారు.

# నియోజకవర్గం అభివృద్ధిపై కర్రపతం

**సూర్య యైటింక్లైన్ కాలనీ**



రామగుండం శాసన సభ్యులుగా సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా నియోజకవర్గం అభివృద్ధి పై కర్రపతం రచన చేసిన ఇరికి మహేష్ జిల్లా ఉపాధ్యక్షుడు యువ జన కాంగ్రెస్ పెద్దపల్లి ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ చేతుల మీదుగా వారి క్యాంపు కార్యాలయంలో విడుదల చెయ్యడం జరిగింది మొదటి సంవత్సరం లో నియోజకవర్గం పరిధిలో చెప్పటిన అభివృద్ధి పై కర్రపతం విడుదల చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమలో పట్టణ అధ్యక్షుడు గుండెటి రాజేష్, మారెలి రాజారెడ్డి, బాదవత్ శంకర్ నాయక్, సాంగటి శంకర్, ఇరికి రాజేశ్వరి, దేవులపల్లి చక్రపాణి, అనుము రాములు, ఆకుల రాజారెడ్డి, తిరుపతి రెడ్డి, మార్క్ రాజు, అప్సర్, రాజేష్, ఆరేళి ప్రశాంత్ గౌడ్, అవీనాష్ తదితరులు పాల్గొనారు.

# రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

**సూర్య జూలపల్లి**

జూలపల్లి మండలంలోని వడ్కాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న విద్యార్థి గౌతమ్ కుమార్ రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపిక కాగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు దూస రమేష్ అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నవంబర్ 11న సుల్తానా బాద్ జూనియర్ కాలేజ్ గ్రౌండ్‌లో జరిగిన ఎస్ జిఎఫ్ 14 సంవత్సరాలలోపు విభాగం ఉమ్మడి జిల్లా స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడని తెలిపారు. ఈనెల 29, 30, 31 తేదీలలో మేడ్చల్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు.

# గద్దర్ గురించి మాట్లాడే అధికారం మనువాదులకు లేదు

**- చెప్పులు మోసే వారికి మీ పార్టీ ప్రాధాన్యత - ప్రపంచ దేశాల ప్రజల గుండెల్లో గద్దర్ ఉన్నాడు**
**- మనువాదులకి అవార్డులు ఇచ్చే సంస్కృతి మీది - బండి, విష్ణువర్ధన్‌పై మండిపడ్డ అంబేద్కర్ సంఘ నాయకులు**

**సూర్య-కోరుట్ల**



ప్రజా కళాకారుడు, యుద్ధనౌక పార్టీ వ్యవస్థాపకులు, ప్రజల గుండెచప్పుడు స్వర్గీయ గుమ్మడి గద్దర్ గురించి మాట్లాడే అధికారం మనువాదులకు లేదని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సంఘ నాయకులు అన్నారు. మంగళవారం జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ గద్దర్ కు పద్మశ్రీ అవార్డు ఎందుకు ఇవ్వాలని అనడం సరికాదన్నారు. బండి సంజయ్ గద్దర్ పేరు తీసే అధికారం లేదన్నారు. మనువాదులు దేశంలో కులాలు మతాల మధ్య చిచ్చు పెడుతున్నారని ఆరోపించారు. అలాంటి వారికి వారి ప్రభుత్వం అవార్డులు, రివార్డులు, పదవులు ఇస్తుందని విమర్శించారు. మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ ఇస్తే తాము సంతోషిస్తున్నామని, గద్దర్ గురించి అవమానించే విధంగా మాట్లాడితే సహించబోమని హెచ్చరించారు. ఎవరికి ఎందుకు కేంద్రం అవార్డులు ఇస్తుందో దేశ ప్రజలందరికీ తెలుసని వారన్నారు. గుజరాత్ నాయకుల చెప్పులు మోసే వారికి పదవులు, అవార్డులు, రివార్డులు అందుతున్న విషయం అందరికీ తెలుసని వారన్నారు. గద్దర్ ప్రపంచ దేశాల్లోనే ఆయన గళం వినిపించిన మహా కవి అని గుర్తు చేశారు. దేశంలోని పలు భాషల్లో ఆయన తన వానిని వినిపించి దేశ ప్రజల మన్ననలను పొందారని తెలిపారు. వ్యక్తిగత జీవితాల్లో అనేక సిద్ధాంతాలు కలిగి ఉంటారని, మనవాళ్లు మాత్రమే కులాలు, మతాల మధ్య చిచ్చు పెట్టేందుకే ప్రాధాన్యత ఇస్తారని అన్నారు. మావోయిస్టు సిద్ధాంతాలు కొందరికి నచ్చకపోవచ్చు కానీ ఆయన పీడిత ప్రజల కోసం పోరాటం చేశారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడడం తప్పు కాదని గుర్తు చేశారు. తాజాగా బిజెపి ఎమ్మెల్యే విష్ణువర్ధన్ రెడ్డి గద్దర్ను విమర్శించడం ఆయన మనువాదానికి నిదర్శనం అన్నారు. రాష్ట్రంలో అర్హత ఉన్న ఎవ్వరికి పద్మశ్రీ ఇచ్చారని వారు ప్రశ్నించారు. గులాం గిరి చేసి వారి పార్టీ కోసం పని చేసేవారికి అవార్డులు ఇవ్వడం బిజెపి ప్రభుత్వానికి చెల్లుతుంది అన్నారు. గద్దర్ తీవ్రవాది కాదని, ఆయన ప్రజల గుండె చప్పుడు అని తెలిపారు. బిజెపి ఇచ్చే అవార్డులు గద్దర్‌కు సరిపోవని, ఆయనకు ప్రజలు ఇచ్చే అవార్డులే సరిపోతాయని, ప్రపంచ దేశాల్లో ఆయనకు ఆ దేశాల ప్రజలు ఇచ్చే గౌరవమే అన్ని అవార్డులతో సమానమని వారన్నారు. ఆయన గురించి మాట్లాడే అర్హత బండి సంజయ్ కి విష్ణువర్ధన్ రెడ్డిలకు లేదన్నారు. వెంటనే వారు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. దీని పక్షంలో అంబేద్కర్ సంఘాలతో పాటు గద్దర్ అభిమానులు రాష్ట్రంలో బిజెపి పార్టీకి తగిన గుణపాఠం చెప్పడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సంఘ రాష్ట్ర నాయకులు రాష్ట్ర భూమయ్య, ఉయ్యాల నరసయ్య,బలిజ రాజారెడ్డి, డివిజన్ అధ్యక్షుడు ఉయ్యాల శోభన్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మాల సంఘ అధ్యక్షుడు పొట్ట లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి బలిజ సంతోష్ కుమార్, ఉపాధ్యక్షుడు గురు మంతుల సత్తయ్య, నాయకులు సిరికొండ రాములు తదితరులు పాల్గొన్నారు.

## సిరిసిల్లలో నేడే మాఘమాస జాతరలు

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల మానేరు తీరాన వెలసిన మూడు శైవ క్షేత్రాల్లో మాఘ అమావాస్య పురస్కరించని జాతర మహోత్సవాలు నేడు అంగరంగ వైభవంగా జరగనున్నాయి. ఆలయాలు సర్వాంగ సుందరంగా ముస్తాబవుతున్నాయి.సిరిసిల్ల మానేరు తీరాన వెలసిన మూడు దేవాలయాల్లో నేడు మాఘ అమావాస్య జాతరలు అంగరంగ వైభవంగా జరగనున్నాయి.సిరిసిల్ల పట్టణంలోని మానేరు నదిలో వెలసిన శ్రీ గంగాభవాని జాతర వేడుకలకు గంగపుత్ర సంఘం వారు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.ఇప్పటికే దేవాలయాన్ని రంగురంగులతో ముస్తాబు చేశారు.మరోవైపు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లను చేశారు.నీటి సౌకర్యం,క్యూ లైన్ల ఏర్పాటు, విద్యుత్ సౌకర్యం వంటి అన్ని ఏర్పాట్లు చేశారు. మరోవైపు మాండవ్య నది తీరాన వెలసిన శ్రీమడలేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవానికి రజక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాట్ల ముమ్మరం చేస్తున్నారు.దేవాలయాన్ని రంగు రంగులతో తీర్చిదిద్ది విద్యుత్ దీపాలను అమర్చారు చలువ పందిర్లను, నేడు మధ్యాహ్నం శ్రీమడేలేశ్వర గంగాభవాని కళ్యాణం వైభవంగా నిర్వహించేందుకు రజక సంఘ సభ్యులు ఏర్పాటు చేస్తున్నారు.మానేరు తీరాన వెలసిన రామప్ప రామలింగేశ్వర స్వామి జాతర మహోత్సవానికి నాయి బ్రాహ్మణ సంఘం అన్ని ఏర్పాట్లు చేస్తుంది. నూతనంగా గుడి నిర్మాణం జరుగుతుండగా సంఘ సభ్యులు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. రోడ్డు సౌకర్యం కల్పించారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చలువ పందిరిలో నీటి సౌకర్యం కల్పించారు.రామలింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నారు.జాతర మహోత్సవానికి పూర్తిస్థాయిలో భద్రత ఏర్పాట్లను పట్టణ సీఐ కృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.

## అభివృద్ధి పనులకు రూ.15.65 కోట్లు మంజూరు

**సూర్య వేములవాడ**

వేములవాడ నియోజకవర్గ పరిధిలోని పలు అభివృద్ధి పనులకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు పంచాయతీ రాజ్ మంత్రి సీతక్క చొరవతో ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కృషితో వేములవాడ నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాల రోడ్ల మరమ్మతులకు (ఎంఎమ్మార్ గ్రాంట్) కింద బ్రిడ్జిలకు 15 కోట్ల 65 లక్షల రూపాయల నిధులు మంజూరు చేస్తూ పంచాయతీ రాజ్ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.వేములవాడ పట్టణ పరిధిలోనీ లక్ష్మి పూర్ అయ్యోరుపల్లి మధ్య రోడ్డుకు 1 కోటి రూపాయల నిధులు, వేములవాడ రూరల్ మండలం పిడబ్ల్యుడి నుండి చెక్కపల్లి రోడ్డుకు 40 లక్షలు, నమలిగుండుపల్లి గ్రామం నుండి వడ్డెర కాలనీ వరకు 80 లక్షలు,మామిడిపల్లి పిడబ్ల్యుడి రోడ్డు నుండి బొల్లారం వాటర్ ట్యాంక్ వరకు 1 కోటి 5 లక్షల నిధులు, వేములవాడ రోడ్డు నుండి చంద్రగిరి వరకు 1 కోటి 20 లక్షల నిధులు, కోనరావుపేట మండలంలో వేములవాడ కమాన్ నుండి పల్లిముక్త,నాగారం మీదిగా మర్తన్నపేట వరకు 1 కోటి 50 లక్షలు నిధులు, చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామం నుండి ఎనగల్ రోడ్డు మరమ్మత్తుకు 1 కోటి 50 లక్షలు, మూడపల్లి ఆర్ అండ్ బి రోడ్డు నుండి నర్సింగాపూర్ (ఎస్సీ కాలనీ) వరకు 1 కోటి 20 లక్షలు, మేడిపల్లి మండలం కొండాపూర్ ఓడ్యాడు గ్రామాల మధ్య రోడ్డు, బ్రిడ్జికి 7 కోట్లు, వేములవాడ నియోజకవర్గం పరిధిలోని ఆయా మండలల ప్రజలు ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న బ్రిడ్జి,పలు రోడ్ల మరమ్మతులకై 15 కోట్ల 65 లక్షల నిధులు మంజూరు చేయడం పట్ల ప్రజలు హర్షణ వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## గల్ఫ్ బాధితుడికి ప్రభుత్వ విప్ చేయూత

**సూర్య వేములవాడ**



గల్ఫ్ బాధితుడికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చేయూత అందించారు.కోనరావుపేట మండలం కొలనూరు గ్రామానికి చెందిన మెరుగు అంజి గత సంవత్సరం క్రితం బొంబాయి ఆఫీసులో బతుకుదెరువు కొరకు డ్రైవరు వీసాపై లక్ష యాభై వేల రూపాయలు ఆఫీసుకు నింపి సౌదికి వెళ్ళాడు. ఐదు నెలల నుండి జీతం ఇవ్వకుండా పని చేయించుకుని, సరైన టైంకు అన్నం పెట్టకుండా పాస్పోర్టు లాక్కొని, నానా ఇబ్బందులు పెడుతూ డ్రైవింగ్ లైసెన్స్ ఇవ్వకుండా అక్కడి కంపెనీ వారు ఇబ్బందులకు గురి చేస్తున్నారని, తనను కాపాడాల్సిందిగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ని బాధితుడు వీడియో రూపకంలో వేడుకున్నాడు. విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తక్షణమే స్పందించి అంజిని తిరిగి స్వదేశానికి రప్పించడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున ఇండియన్ ఎంబసీ, సౌదీ అరేబియా దేశానికి లేఖ రాసి అధికారులతో మాట్లాడారు. సౌదీలో ఉన్న ఎన్నారై బైర దేవ్ యాదవ్‌ను అంజి ఆచూకీ తెలుసుకోమని తెలుపగా, వెంటనే బైర దేవ్ యాదవ్ అంజి ఆచూకీ కనుక్కొని తన రూంలో ఐదు నెలలు ఉంచుకుని అంజి పాస్ పోర్ట్ కంపెనీవారు ఇవ్వకపోవడంతో నూతన పాస్పోర్ట్, వీసా తయారు చేసి, టికెట్ కొని ఏర్పాట్లు పూర్తవడంతో, అంజి జనవరి 27 నాడు బయలుదేరి జనవరి 28న హైద్రాబాద్ కు క్షేమంగా చేరుకున్నాడు. కాగా, వీడియో చూసి స్పందించి క్షేమంగా ఇంటికి వచ్చేలా ఏర్పాటు చేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు, ఐదు నెలలు తన రూమ్ లో ఉంచుకొని కంటికి రెప్పలా కాపాడిన బైరా దేవ్ యాదవ్‌కి అంజి కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

## విద్యతోపాటు సామాజిక దృక్పథం అలవర్చుకోవాలి

**- సదిశ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ముచ్చెర్ల గోవర్ధన్**

**సూర్య,చొప్పదండి**





విద్యార్థులు విద్యతో పాటు సామాజిక సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలని సదిశ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఎన్నారై ముచ్చర్ల గోవర్ధన్ అన్నారు. చొప్పదండి పట్టణంలోని సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల కళాశాలలో ప్రిన్సిపల్ ఎల్.స్వాతి అధ్యక్షతన విద్యార్థులు సామాజిక సేవ దృక్పథం అనే అంశంపై నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ప్రతి విద్యార్థి ప్రణాళికను ఏర్పాటు చేసుకొని చదువుకోవాలని సూచించారు. ఎన్ని గంటలు చదివామన్నది ముఖ్యం కాదని ఎంత అర్థమయిందనేది ముఖ్యమని ఆ దిశగా ప్రతి విద్యార్థి ఆలోచించాలని కోరారు.ప్రతి విద్యార్థి నిజాన్ని నిర్భయంగా వెలిబుచాలని అన్నారు. వస్తే వస్తుందని రాకుంటే రాదు అని ఖచ్చితంగా చెప్పాలని విద్యార్థులకు సూచించారు. ప్రతి విద్యార్థి ఉన్నతులుగా ఎదగాలని కాంక్షించారు. ఈ కార్యక్రమంలో గురుకుల సిబ్బంది సదిశ డైరెక్టర్లు నవీన్ కుమార్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## గద్దర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బండి సంజయ్ క్షమాపన చెప్పాలి

**సూర్య - కథలాపూర్**



ప్రజా నౌక గద్దర్‌పై అవగాహన లేకుండా అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ క్షమాపణ చెప్పాలని యూత్ మండల అధ్యక్షుడు అంబటి రాధ కృష్ణ డిమాండ్ చేశారు. మంగళ వారం ఆయన మండల కేంద్రంలో మాట్లాడుతూ బాధ్యతాయుతమైన పదవిలో ఉండి తన ఇష్టానుసారంగా దళితులపై అవాకులు, చెవాకులు పేలుస్తున్న కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్‌ని వెంటనే మంత్రి పదవి నుండి తొలగించాలని కేంద్ర ప్రభుత్వంను డిమాండ్ చేశారు. గద్దర్ గురించి మాట్లాడే నైతికత నీకు లేదని, తెలంగాణ ప్రజలను మోసం చేసే విధంగా ఏదో ఒకటి మాట్లాడుతూ ప్రజలను రెచ్చగొడుతూ ప్రజా సమస్యలను పక్కదారి పట్టించేందుకే ఉన్నాడని మండి పడ్డారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు పాల నవీన్, రేహాన్, ముదాం శేఖర్ తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వానికి, ప్రజలకు వారధి పాత్రికేయులు

**- జిల్లా పరిషత్ తాజా మాజీ చైర్ పర్సన్ వసంత**

**సూర్య, రాయికల్**





ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పాత్రికేయులు నిలుస్తున్నారని జిల్లా పరిషత్ తాజా మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ అన్నారు. రాయికల్ మండల ప్రెస్ క్లబ్ జేఏసీ నూతన పాలకవర్గ కమిటీ సభ్యులను మంగళవారం తాను కలిసి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం నూతన పాలక వర్గాన్ని,పాత్రికేయులను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి, అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్నది కేవలం పాత్రికేయులేనని ఆమె అన్నారు.ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న పాత్రికేయులు అందరికీ ఆమె ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ఉద్యమం చేయడానికి తమ పార్టీ నాయకులు సిద్ధంగా ఉన్నారని,పాత్రికేయులు సహకారం అందివ్వాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో రాయికల్ ప్రెస్ క్లబ్ జెఎసి అధ్యక్షులు వాసరి రవి,ప్రధాన కార్యదర్శి కడకుంట్ల జగదీశ్వర్, కోశాధికారి మచ్చ శేఖర్, ఉపాధ్యక్షులు చింతకుంట సాయికుమార్, సంయుక్త కార్యదర్శి గంగదరి సురేష్,జిల్లా కార్యవర్గ సభ్యులు సింగిడి శంకరయ్య,సీనియర్ పాత్రికేయులు సయ్యద్ రసూల్,ఏనుగంటి రవి,వాసం లింబాద్రి,అణుపురం లింబాద్రి గౌడ్,పాత్రికేయులు మాణిక్యం గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

## డ్రాయింగ్ పోటీలో సత్తా చాటిన కొత్తపెల్లి చాక్లెట్ కిడ్స్ విద్యార్థులు

**సూర్య కొత్తపల్లి**

కొత్తపల్లి పట్టణంలోని చాక్లెట్ కిడ్స్ పాఠశాలకు చెందిన విద్యార్థులు డ్రాయింగ్‌లో ఉత్తమ్ ప్రతిభ ను చాటారు. రిలయన్స్ ఇండియా చేంజ్ లర్నింగ్ అకాడమీ ఫర్ సాఫ్ట్ స్కిల్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన డ్రాయింగ్ రూబిక్ క్యూబ్ పోటీల్లో విజయం సాధించారు. విజయం సాధించిన విద్యార్థులకు ఆర్గనైజర్స్ శుభాకాంక్షలు తెలిపారు.

# కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌పై కాషాయ జెండా ఎగరవేయాలి

## - బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ నగరపాలక సంస్థపై కాషాయ జెండా ఎగురవేసే లక్ష్యంతో బిజెపి కార్పొరేటర్లు పనిచేయాలని జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. బిజెపి కార్పొరేటర్ల పదవీకాలం ముగుస్తుండడంతో జిల్లా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం రోజున కరీంనగర్‌లోని జిల్లా పార్టీ కార్యాలయంలో కార్పొరేటర్‌లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అనంతరం కార్పొరేటర్లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ నగరపాలక సంస్థలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ బిజెపి కార్పొరేటర్ లను అనేక ఇబ్బందులు పెట్టిన, పార్టీని నమ్ముకున్న కార్పొరేటర్లు ఇన్నేళ్లుగా ఆయా డివిజన్ ప్రజలతో మమేకమై శక్తి వంచన లేకుండా ప్రజల శ్రేయస్సు, డివిజన్ల అభివృద్ధి కోసం కృషి చేశారని ఈ సందర్భంగా వారందరినీ అభినందిస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం కార్పొరేటర్ల పదవీకాలం ముగిసిన ప్రజలతో తగిన సత్సంబంధాలు కొనసాగించాలని, పార్టీని మరింత బలంగా ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు. కరీంనగర్ నగర అభివృద్ధి కేవలం కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన స్మార్ట్ సిటీ నిధులతో జరిగిందని, పట్టణ ముఖచిత్రం మార్చడానికి కేంద్ర ప్రభుత్వం వందల కోట్ల నిధులను మంజూరు చేసిందన్నారు. కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ చొరవతోనే స్మార్ట్ సిటీ నిధులు వచ్చాయని, కరీంనగర్లో అమృత్ పథకం కింద 24 గంటల మంచినీటి సదుపాయాన్ని ఇటీవలె కేంద్ర మంత్రి కట్టర్ చేతుల మీదుగా ప్రారంభించుకోవడం జరిగిందని తెలిపారు. అలాగే కరీంనగర్ పట్టణంలోని పలు ప్రాంతాల ప్రజలకు జీవన్మరణ సమస్యగా మారిన డంపింగ్ యార్డ్ సమస్యను కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ ఇటీవల కరీంనగర్ పర్యటనకు వచ్చిన కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి కట్టర్ దృష్టికి పబ్లిక్ మీటింగ్ వేదిక గా తీసుకువెళ్లారన్నారు. దీనికి సానుకూలంగా స్పందించిన కేంద్రమంత్రి కట్టర్ డంపింగ్ యార్డ్ సమస్య ఖర్చు అంతా కేంద్ర ప్రభుత్వమే భరిస్తుందని సభాముఖంగా తెలియజేశారని, ఇది గొప్ప విషయమన్నారు. కరీంనగర్ నగర అభివృద్ధి కి బిజెపి కట్టుబడి ఉందని, ఇన్నేళ్లుగా కరీంనగర్లో జరిగిన అభివృద్ధి మోదీ ప్రభుత్వ నిధులతోనేన్న విషయం నగర ప్రజలందరికీ అర్థమైందన్నారు. అందుకే కరీంనగర్ పట్టణ ప్రజలంతా బిజెపి వైపు చూస్తున్నారని, నగరపాలక సంస్థపై కాషాయం జెండా ఎగరవేయడానికి కార్పొరేటర్లు, పార్టీ శ్రేణులందరూ తగిన కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కరీంనగర్ మేయర్ సునీల్ రావు మాట్లాడుతూ ముఖ్యంగా కరీంనగర్ పట్టణం అభివృద్ధికి ప్రధాన కారణం కేంద్ర ప్రభుత్వమే నన్నారు. కరీంనగర్కు స్మార్ట్ సిటీ హోదా ఇచ్చి, అందుకు తగిన నిధులను వందల కోట్లల్లో ఇచ్చిందని దీంతో కరీంనగర్ స్వరూపం, ముఖచిత్రం మారిందన్నారు. కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ సారథ్యంలో కరీంనగర్ మరింత అభివృద్ధి సాధిస్తుందనే ఆశాభావం ఉందన్నారు. ఇట్టి సమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిలపు రమేష్, సీనియర్ నాయకులు కన్నబోయిన ఓదెలు, పార్లమెంట్ కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు, దుబ్బాల శ్రీనివాస్, దండు కొమరయ్య బిజెపి కార్పొరేటర్లు పాల్గొన్నారు.

# మేయర్ సునీల్ రావు ఓ ఐరన్ లెగ్

## - ఆయన పక్కనుంటే రాజకీయ జీవితం నాశనమే - బండి సంజయ్... సునీల్ రావుతో జాగ్రత్త

## - బిఆర్ఎస్ నగర పార్టీ అధ్యక్షులు చల్ల హరిశంకర్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



రాజకీయాల్లో సునీల్ రావు ఓ ఐరన్ లెగ్ .. సునీల్ రావు ఎవరి పక్కన ఉంటే వారికి రాజకీయ ఓటమి లేదా కష్టాలు తప్పలేదని బిఆర్ఎస్ నగర పార్టీ అధ్యక్షులు చల్ల హరిశంకర్ అన్నారు. మంగళవారం కరీంనగర్ జిల్లా కేంద్రం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సునీల్ రావు పక్కన చేరడంతో స్వర్గీయ జగపతిరావు మళ్లీ గెలిచిన పాపాన పోలేదు...ఎమ్మెస్సార్ రాజకీయాల నుండే తప్పుకున్నారు.. పొన్నం మరోసారి ఎంపీగా గెలవలేదు.. నాటినుండి బోయినపల్లి వినోద్ కుమార్ ఎంపిగా గెలిచిన పాపాన పోలేదు .. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో గంగుల సైతం ఓడిపోయినంత పని జరిగింది అని అన్నారు. సునీల్ రావు బిజెపిలో చేరిన తర్వాత... బండి సంజయ్... గద్దర్ పై విమర్శలు చేసి ఇప్పుడు తానే విమర్శలు ఎదుర్కొంటున్నారు. స్వార్థానికి నిలువెత్తు రూపం సునీల్ రావు అని అన్నారు. అధిష్టానం నిర్ణయం మేరకు ఇన్నాళ్లు సునీల్ రావు ఏం చేసినా మౌనంగా ఉన్నాం.సొంత పార్టీ నాయకులను తిట్టి పార్టీ మారడం సునీల్ రావు దిగజారుడుతనానికి నిదర్శనం అని అన్నారు. సునీల్ రావు మీ అవినీతిని సాక్షాలతో సహా నిరూపిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటావా.. మేయర్ కాకముందు నీ ఆస్తులు ఎన్ని... మేయర్ అయిన తర్వాత నీ ఆస్తులు ఎన్ని అని ప్రశ్నించా రు. బిఆర్ఎస్ నాయకులపై... మా నాయకుడు గంగుల కమలాకర్ పై నువ్వు చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నాం. బండి సంజయ్ జాగ్రత్త... సునీల్ రావ్ పట్ల అప్రమత్తంగా ఉండు.. రాజకీయ వ్యభిచారి... వెన్నుపోటుకు నిలువెత్తు రూపం.. సునీల్ రావును ప్రజలు తరిమికొట్టే రోజులు దగ్గర పడ్డాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కార్పోరేటర్లు, కోఆప్షన్ మెంబర్లు, నాయకులు పాల్గొన్నారు.

# గద్దర్ పోరాటాన్ని ప్రధాని మోడీ పొగిడింది మర్చిపోయావా బండి సంజయ్

## - గద్దర్‌పై బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి

## - కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు డిమాండ్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ప్రజా యుద్ధనౌక గద్దర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్రమంత్రి బండి సంజయ్‌ను ఆ పార్టీ అధిష్టానం కేంద్ర మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావ్ డిమాండ్ చేశారు. గద్దర్ కు పద్మశ్రీ అవార్డు ఇయ్యమని చెప్పడానికి బండి సంజయ్ ఎవరని ప్రశ్నించారు. నీకు గద్దరు గురించి మాట్లాడే కనీస అర్హత లేదని పేర్కొన్నారు.మంగళవారం వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ నక్సలిజం ద్వారా పేదలకు భూ పంపిణీ జరగడం నువ్వు ఓర్వలేకనా.. బడుగు బలహీన వర్గాల కోసం వారు చేస్తున్న పోరాటం నువ్వు సహించలేవా.. బండి సంజయ్ అని రాజేందర్ రావు నిలదీశారు. గాంధీ ని చంపిన గాడ్సేకు భారతరత్న ఇవ్వాలనే రకం నీది అన్నారు. గాడ్సే బుల్లెట్లు ఛాతిలో ఉండగా చివరి నిమిషంలో కూడా హే రామ్ అంటూ తనువు చాలించిన అసలు సిసలైన హిందూ గాంధీ అని కొనియాడారు. బండి సంజయ్ నీలాగా రామున్ని, దేవున్ని, ఆలయాన్ని, ధర్మాన్ని, దీప ధూపాలను, భక్తిని, పూజలను, నైవేద్యాన్ని ఓట్ల కోసం వాడుకునే నీచ సంస్కృతి నుంచి పుట్టినాయన కాదని స్పష్టం చేశారు. హిందువులపేరిట వారి జపం చేస్తూ ఓట్లు దండుకునే రకం నీది అని మండిపడ్డారు.గద్దర్ పై సంజయ్ చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. నిష్పక్షపాతంగా ఇవ్వాల్సిన పద్మశ్రీ అవార్డులపై సంజయ్ వ్యాఖ్యలు చేసి మోడీ ప్రభుత్వాన్ని దిగజార్చారని ఆరోపించారు. గద్దర్ పై సంజయ్ చేసిన వ్యాఖ్యలు వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. నాడు బిజెపి నేతలు గద్దర్‌ను ఆలింగనం చేసుకున్నప్పుడు ఆయన భావజాలం బీజేపీ నేతలకు గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు. బిజెపి వారికే పద్మశ్రీ అవార్డులు ఇవ్వాలని ఏమైనా రాజ్యాంగంలో ఉందా అని నిలదీశారు. గద్దర్‌ని అవమానించినట్లు మాట్లాడిన బండి సంజయ్ గద్దర్ కుటుంబానికి క్షమాపణ చెప్పాలని వెలిచాల రాజేందర్ రావు డిమాండ్ చేశారు.

# సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**సూర్య తిమ్మాపూర్ / కరీంనగర్ ప్రతినిధి**



తిమ్మాపూర్ మండల కేంద్రానికి చెందిన పలువురు లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరు కాగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాలు మేరకు తిమ్మాపూర్ గ్రామంలో లబ్ధిదారులకు అందజేసారు. బడుగు బలహీన వర్గాల ప్రజలుకు సీఎంఆర్ఎఫ్ సద్వినియోగం చేసుకొని ఆర్థిక ఇబ్బందులు లేకుండా జీవించాలని పోలు రామ్ కోరారు.ఈ కార్యకారంలో గ్రామశాఖ అధ్యక్షులు నగునూరి శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి పోలు రామ్,మండల ప్రధాన కార్యదర్శి బొర్ర వంశీ, ఎస్సీ సెల్ మండల ఉప్ప అధ్యక్షులు తాళ్ల కిరణ్,చిలుకూరి అనిల్,పైడిపెల్లి సంపత్,నాయిని లక్ష్మయ్య,నడిగొట్టు మహేష్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# పంటలను పరిశీలించిన వ్యవసాయ అధికారులు

**సూర్య, హుజురాబాద్ రూరల్**



హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని ఇప్పల నర్సింగాపూర్‌లో పంటలను పరిశీలించి జిల్లా ఉప వ్యవసాయ సహాయ సంచాలకులు నాయక్ రైతులకు సలహాలు, సూచనలు తెలిపారు. వారి పంట విషయంలో రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని వివరించారు. ముందస్తు నాట్లు వేసిన వరిలో కాండం తొలుచు పురుగు ఉధృతి ఎక్కువగా ఉందని, నివారణకు వ్యవసాయ అధికారులు సూచించిన మందులను వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ సునీత, ఏవో భూమిరెడ్డి, ఖాదర్ అలీ, ఏఈవోలు సతీష్ రెడ్డి, నిఖిల్, రైతులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి, మంత్రులకు పాలాభిషేకం చేసిన రైతులు

**సూర్య, జమ్మికుంట రూరల్**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడు తున్న రైతు భరోసా, ఇంది రమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల పథకాలలో భాగం గా రైతు భరోసా రైతుల ఖాతాలో డబ్బులు జమ చేయడంతో భోగంపాడు గ్రామంలో రైతులు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ సీడ్ సర్టిఫికేషన్ స్టేట్ డైరెక్టర్ ఎక్కటి సంజీవరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని, రైతులందరూ కూడా కాంగ్రెస్ ప్రభుత్వానికి రానున్న రోజులలో అండగా ఉండాలని కోరారు. ప్రజాలంతా కూడా ముక్త కంఠంతో కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా ఉంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# క్రీడలలో భవిష్యత్తులో మరింత ఉన్నతంగా రాణించాలి

## - గంగాధర మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు మడ్లపల్లి శ్రీనివాస్

**సూర్య గంగాధర**



క్రీడలలో భవిష్యత్తులో మరింత ఉన్నతంగా రాణించాలని గంగాధర మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు మడ్లపల్లి శ్రీనివాస్ అన్నారు. మున్నూరుకాపు జర్నలిస్ట్ ఫోరం, పటేల్ యూత్ ఫోర్స్ ఆధ్వ ర్యంలో ఈనెల 13వ తేదీన కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో నిర్వహిం చిన రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీల్లో పాల్గొన్న గంగాధర ద్వితీయ స్థానంలో నిలిచిందన్నారు. గంగాధర మండలం మధుర నగర్‌లో మంగళవారం క్రీడాకారుల జట్టును శాలువాతో సన్మానించారు.భవిష్యత్తులో మరింత ఉత్తమంగా రాణించాలని క్రీడాకారులకు సంఘం సభ్యులు సూచించారు. కార్యక్రమంలో చొప్పదండి మున్నూరుకాపు సంఘం సభ్యులు సత్తు కన కయ్య, వైద భూపతి, వేముల భాస్కర్,వేముల అంజి,తూము నారాయణ,పేరుక శంకర్,తూము మల్లారెడ్డి, పెంచాల చందు,తూము తిరుపతి,పెరుక గవాస్కర్,రాజు పాల్గొన్నారు.

# పాలకుల చేతిలో..పావులట

## - పోలీసు కేసుల్లో కార్యకర్తలు - జెండామోసిన చేతులకే సంకెళ్లు పడనున్నాయ..?

**సూర్య మల్లాపూర్**



పార్టీ ఏదైనా అన్నదమ్ముల వలె కలిసి వున్న పచ్చని పల్లెల్లో రాజకీయ చిచ్చు రాజేసుకుంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ పథకాల వివరణ, అర్హుల జాబితాను తెలిపిందేకు మండల కేంద్రంలో ఇటీవల నిర్వహించిన గ్రామ సభలో చిన్నపాటి గొడవ మొదలై చిలికి చిలికి గాలివానగా మారింది. ఈ తంతు అంతా మండల అధికారుల సమక్షంలోనే జరిగినప్పటికీ గొడవ అనంతరం పోలీసు స్టేషనులో కేసులకు దారితీసింది. అంతా చుట్టుపక్కల నాయకులే ఇతరులెవ్వరు లేరు. పేద ధనిక కులమత బేధాలు లేకుండా పాల్గొన్న గ్రామ సభలో అన్నదమ్ముళ్లా వున్న కార్యకర్తలు ఒక్కసారిగా ఒకరినొకరు దూషించుకునే పరిస్థితి ఏర్పడింది. అయితే మేం.మేం.. ఒకటై అభివృద్ధి చేస్తామని మాకు లేని బాద మీకెందుకు అనే భావన నాయకుల్లో సభా ముఖంగా వ్యక్తమైనప్పటికి అంతర్గతం భగవంతుడెరుగు పాలకుల చేతిలో పావులుగా మారి ఒకరిపై ఒకరు ఎస్సీ ఎస్టీ అట్రసిటి కేసులు పెట్టారని సామాన్య ప్రజలు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. అయితే గ్రామసభలో పాల్గొన్న కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నరసింగరావు లు అధికారుల మదిలో నాయకులుగా మిగిలారు కాని యేండ్ల తరబడి పార్టీ జెండాను మోస్తూ స్థానికంగా అనేక ఒడిదొడుకులను ఎదుర్కొన్న కార్యకర్తల చేతులకు సంకెళ్లు పడనున్నాయా..? స్థానిక సంస్థల ఎన్నికలకు ఇదే మొదటి రాజకీయ గొడవగ మొదలైందా ప్రశ్నార్థకంగా మారింది. ఏదిఏమైనప్పటికీ బీసి లు ఈ గొడవలో బలి కావస్తున్నట్లు మేధావి వర్గం బహిరంగంగా చర్చిస్తుంది. ఇది ఇలా ఉంటే కార్యకర్తలారా మేలుకోండి బీసీలంతా ఏకంకండి అంటూ.. సోషల్ మీడియాలో నినాదాలు చక్కర్లు కొడుతున్నాయి. ఇరువర్గాల అట్రాసిటీ కేసులు రిమాండ్ వరకు వెళ్తాయా అధికారుల క్షేత్రస్థాయి పరిశీలన తప్పుడు కేసులుగా కొట్టివేయబడతాయా తెలియాల్సివుంది.

# పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి కృషి

## - ప్రైవేటు యాజమాన్యాల సమస్యలు పరిష్కరిస్తాను
## - మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించండి
## - కరీంనగర్ పట్టబద్రులతో ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ప్రైవేటు విద్యాసంస్థల ప్రతినిధిగా తాను పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్సీ గా పోటీ చేస్తున్నా ని రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డా వి. నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలో పలువురు పట్టభద్రు లను కలిసి రానున్న ఎన్నికల్లో తనకు మద్దతు పలకాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యతగా తనకు మద్దతు తెలపాలని కోరారు. తాను ఎమ్మెల్సీ గెలిస్తే విద్యారంగంలో నూతన ప్రమాణాలకై కృషి చేస్తానని వెల్లడించారు. ఉద్యోగ నిరుద్యోగ సమస్యలపై తనకు పూర్తిస్థాయిలో అవగాహన ఉందని.. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి మండలిలో గలమెత్తుతానని వెల్లడించారు. ప్రైవేటు విద్యాసంస్థలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ఉద్యోగ భద్రతతో పాటు వారికి హెల్త్ కార్డులు అందించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. ప్రైవేటు జూనియర్ ,డిగ్రీ, పీజీ కళాశాలల యాజమాన్యాలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వెల్లడించారు. నిరుద్యోగ యువతకు అండగా ఉండేందుకు తాను ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నట్టు వెల్లడించారు. గత ఐదు నెలలుగా ఎమ్మెల్సీ పరిధిలోని ఉమ్మడి నాలుగు జిల్లాల గ్రంధాలయాలను సందర్శించి చాలాచోట్ల మౌళిక సదుపాయాలు కల్పించాలని... కొన్నిచోట్ల దూర ప్రాంతాల నుండి గ్రంధాలయాలకు వచ్చే విద్యార్థుల విజ్ఞప్తి




మేరకు తాను స్వచ్ఛంగా మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు స్టడీ మెటీరియల్ ను కూడా అందించినటు వెల్లడించారు. ప్రైవేటు విద్యారంగం నుండి ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నట్టు.. రాజకీయ రంగంలో కూడా నూతన ఒరవడిని సృష్టిస్తానని పేర్కొన్నారు.. రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

# సింగరేణి లో సీపీఆర్ఎంఎస్ స్కీమ్ కు గ్రీన్ సిగ్నల్

## -ఆఖరి గడువు మార్చి-31వ తేదీ. -రూ.60 వేలు చెల్లిస్తే రూ.8 లక్షల వరకు వైద్యం

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ లో కంట్రిబ్యూటరీ పోస్ట్ రిటైర్మెంట్ మెడికేర్ స్కీం ఫర్ నాన్ ఎక్స్క్యూటివ్స్ ( సిపిఆర్ఎంఎస్) లో చేరడానికి గ్రీన్ సిగ్నల్ లభించింది. 2018 లో కోల్ ఇండియా సంస్థ లో ప్రారంభమైన ఈ స్కీం కు భారీ స్పందన లభించింది. బొగ్గు గనుల్లో పని చేసి రిటైర్డ్ అయిన ఉద్యోగులకు కాంట్రిబ్యూటరీ పోస్ట్ రిటైర్మెంట్ మెడికేర్ స్కీమ్ (సీ.పి.ఆర్.ఎం.ఎస్) ను ఏర్పాటు చేశారు. ఏప్రిల్ 2018 లో ఈ స్కీమ్ ను తీసుకువచ్చారు. సింగరేణి లో విశ్రాంత (రిటైర్డ్) ఉద్యోగులకు ఆరోగ్య బీమా గా పేర్కొనవచ్చు. రిటైర్డ్ ఉద్యోగి, ఆయన భార్య కు ఈ స్కీమ్ లో రూ.8 లక్షల వరకు ఉచితంగా వైద్య సేవలు అందిస్తారు. ఈ స్కీమ్ చేరే వరకు రూ.40 వేలు చెల్లిస్తే, సింగరేణి యాజమాన్యం రూ.18 వేలు



చెల్లిస్తుంది. ప్రస్తుతం సింగరేణి లో 28 వేల మంది ఈ స్కీమ్ లో ఉన్నారు. కాగా నూతనంగా ఈ స్కీమ్ లో చేరే వారికి కోల్ ఇండియా లో మార్చి నెలాఖరు వరకు అవకాశం కల్పించారు.

**- రూ.60 వేలు చెల్లిస్తే రూ.8 లక్షల వరకు వైద్యం:-**

ఈ స్కీమ్ లో ప్రస్తుతం పలు మార్పులు చేశారు. రూ.8 లక్షల వైద్య చికిత్స కావాలంటే రూ.60 వేలు చెల్లించాలి. ఈ స్కీమ్ లో భార్యాభర్తలకు ఇద్దరికి వైద్యం లభిస్తుంది. గతం లో ఈ స్కీమ్ లో చేరాలంటే రూ.40 వేలు చెల్లిస్తే వైద్య చికిత్స ఉండేది. అదే విధంగా గతంలో రూ.40 వేలు కన్నా తక్కువ చెల్లించి స్కీమ్ పొందని వారు ప్రస్తుతం రూ.60 వేలు చెల్లించవలసి ఉంటుంది. మార్చి-31వ తేదీ లోగా ఈ స్కీమ్ లో చేరడానికి నూతన సభ్యులకు అవకాశం కల్పించారు. పూర్తి వివరాలు కావాల్సిన వారు ఆయా గనులకు వెళ్లి అధికారులను సంప్రదించాలని సిఅండ్ఎండి నేనావత్ బలరాం, డైరెక్టర్ లు జి.వెంకటేశ్వర్ రెడ్డి, డి.సత్యనారాయణ రావు లు కోరారు.



# మొక్కల పెంపకం పరిశీలించిన కలెక్టర్ సత్య ప్రసాద్

**సూర్య ఎండపల్లి**

మండలంలోని గుల్లకోట గ్రామంలోని నర్సరీని, మొక్కల పెంపకం వంటి పలు అంశాలపై మంగళవారం జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ పరిశీలించారు, నర్సరీ నిర్వహణ, డంపింగ్ యార్డు,స్మశాన వాటిక,పలు అంశాలపై గ్రామ పంచాయతీ కార్యదర్శి ని వివరాలు అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు,పలు సూచనలు చేశారు, ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి మదన్ మోహన్, రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్ ,మండల అభివృద్ధి అధికారి రవీందర్ రెడ్డి, తహశీల్దార్ కడార్ల రవికాంత్, ఎంపిఓ జక్కుల శ్రీనివాస్, నాయబ్ తహశీల్దార్ ఎడ్ల అనిల్ రెవెన్యూ పరిశీలకులు అన్వేష్, పలువురు అధికారులు,గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రావు,పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# బాలికలు "దిశ" శిక్షణ సద్వినియోగం చేసుకోవాలి

## - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



జిల్లా వ్యాప్తంగా కస్తూరిబా బాలికల విద్యాలయాల్లో వాయిస్ ఫర్ గర్ల్స్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దిశ శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. కరీంనగర్ సప్తగిరి కాలనీలోని కస్తూరిబా బాలికల పాఠశాలను కలెక్టర్ మంగళవారం సందర్శించారు. ఈ పాఠశాలలో దిశ శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలిం చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలోని కస్తూరిబా పాఠశాలల్లో 7, 8, 9 తరగతుకు చదువుతున్న బాలికలకు దిశ శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. జిల్లావ్యాప్తంగా 46 మంది టీమ్ నెంబర్లు శిక్షణ ఇస్తున్నారని అన్నారు. బాలికలకు జీవితంలో ఉపయోగపడే ఎన్నో అంశాలు ఈ శిక్షణ కార్యక్రమంలో ఉంటాయని తెలిపారు. బాలికల హక్కులు, స్వీయ రక్షణ, ఉన్నత చదువులకు ఎంచుకోవాల్సిన మార్గాలు తదితర అంశాల గురించిన శిక్షణ ఉంటుందన్నారు. పోషకాహారం తీసుకోవాలని, చదువులో మంచి ఫలితాలు సాధించి తోటి బాలికలకు ఆదర్శంగా నిలవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలికల అభివృద్ధి అధికారి కృపారాణి, ప్రిన్సిపల్ పుష్పారాణి పాల్గొన్నారు.

# కరాటేలో పారమిత విద్యార్థుల అద్భుత ప్రదర్శన

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



పారమిత పాఠశాల విద్యార్థులు కరాటేలో వివిధ స్థాయిల్లో ఇచ్చిన ప్రదర్శనలకు బహుమతులు ప్రధానం చేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలాజీ తెలిపారు. ఒకినవ మార్షల్ అకాడమీ వారి ఆద్వర్యంలో పారమిత పాఠశాల చిన్నారులకు సంవత్సరంపాటు శిక్షణ నిచ్చి వివిధస్థాయిల్లో (ఎల్లో, ఆరెంజ్, గ్రీన్,మెరూన్, బ్లూ బెల్ట్ ) ప్రతిభ కనబరచిన 90 మంది విద్యార్థులకు పతకాలు అందించారు. ఈ క్రమంలో విద్యార్థులు కటాస్, స్పారింగ్, డబుల్ నాంచా, డ్రాగన్ స్టిక్స్ అనే అంశాలను చక్కగా ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు. ఈ సంధర్భంగా అద్భుత ప్రదర్శన కనబరచిన విధ్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలాజీ చేతులమీదుగా ఎల్లో, ఆరెంజ్, గ్రీన్, మెరూన్, బ్లూ బెల్ట్ ల బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమాన్ని ఊదేశించి ప్రధానోపాధ్యాయులు బాలాజీ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలోవచ్చే సమస్యలను ప్రతీ అమ్మాయి, అబ్బాయి తామే స్వయంగా ఎదుర్కొంటూ ఆత్మ స్థైర్యాన్ని పెంపొందించుకుని తనను తాను రక్షించుకుంటూ సమాజానికి రక్షణగా ఉండాలని మార్గనిర్దేశం చేశారు. ఈ సంధర్భంగా కరాటేలో ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులను పారమిత పాఠశాలల అధినేత డా: ఇనుగంటి ప్రసాదరావు ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాల డైరెక్టర్స్ ప్రసూన, రాకేష్, రశ్మిత, అనుకర్ రావు, వి.యు.యం.ప్రసాద్, టి. ఎస్వీ. రమణ, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు బాలాజీ ప్రశాంత్, కవిత, సమన్వయకర్తలు, ఉపాధ్యాయులు, తెలంగాణ కరాటే చీఫ్ ఎగ్జామినర్ కె. వసంత్ కుమార్, కరాటే శిక్షకులు మహ్మద్ మొయిజ్, రాజశేఖర్ లు అభినందించారు.

# మూడవ తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీస్ క్రీడా పోటీలు ఘనంగా ప్రారంభం

## - ముఖ్య అతిథిగా పాల్గొన్న క్రీడలను ప్రారంభించిన ఇంటలిజెన్స్ డీజీపీ బి శివధర్ రెడ్డి
## - నూతన లోగో మరియు పతాకాన్ని ఆవిష్కరించి క్రీడలను ప్రారంభించిన ముఖ్య అతిథి



**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

మూడవ తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీస్ క్రీడా పోటీలు కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరేడ్ గ్రౌండ్ నందు మంగళవారంనాడు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా తెలంగాణ పోలీస్ ఇంటలిజెన్స్ డీజీపీ బి శివధర్ రెడ్డి హాజరయ్యారు. ఈ పోటీల్లో ఇరవై జోన్‌లో పాల్గొని ముఖ్య అతిథికి మార్చ్ ఆఫ్ చేస్తూ గౌరవ వందనం అందించాయి. నూతన లోగో మరియు పతాకాన్ని ఆవిష్కరించి, క్రీడా జ్యోతిని వెలిగించి క్రీడలను ముఖ్య అతిధి వారి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇంటలిజెన్స్ డీజీపీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఇది మూడవ రాష్ట్ర స్థాయి పోలీసు క్రీడా పోటీలు పౌరుషాల గడ్డ కరీంనగర్ కమిషనరేట్ వేదిక అయినందుకు చాలా సంతోషం అన్నారు. ఈ ఏర్పాట్లు చేసినందుకుగాను కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి అభినందించారు. 2015, 2017 లో రెండు సార్లు జరిగినవన్నారు. పోలీస్ ఉద్యోగం శారీరక శ్రమతో పాటు మానసిక ఒత్తిడి కూడా కలిగి ఉంటుందని దానిని అధిగమించేందుకు క్రీడలు ఎంతో దోహదం చేస్తాయన్నారు. గత పది సంవత్సరాల్లో తెలంగాణ రాష్ట్రం పోలీసులు జాతీయ స్థాయిలో పాల్గొని 26 బంగారు, 79 వెండి, 102 కాంస్య పతకాలు సాధించారన్నారు. ఈ స్ఫూర్తిని ఇలాగె కొనసాగించి మరిన్ని జాతీయ స్థాయిలో విజయాలు సాధించాలన్నారు. 2380 మంది పాల్గొన్నారన్నారు అందులో 600 మంది పాల్గొన్నారు. ఆటల్లో పాల్గొనడం క్రమశిక్షణకు నిదర్శనం అన్నారు. క్రీడల్లో ఎత్తు కి పై ఎత్తులు వేస్తూ ఆడటం వలన నేరస్థుల ఆలోచనలకు పై ఎత్తులు వేసి నేరాలను అరికట్టేందుకు దోహదం అవుతుందన్నారు. అనంతరం ఐజీపీ రమేష్ రెడ్డి మాట్లాడుతూ ఎనిమిది సంవత్సరాల సుదీర్ఘ విరామం తరువాత ఈ క్రీడలు కరీంనగర్ వేదికగా నిర్వహిస్తున్నామని తెలిపారు. రేపటి నుండి మూడు రోజుల పాటు జరగనున్నాయని తెలిపారు 20 జోన్ల నుండి దాదాపు 2400 మంది 28 రకాల క్రీడల్లో పాల్గొంటున్నారనున్నారు. ఈ వేడుకకు అన్ని ఏర్పాట్లు చేసిన ఈ క్రీడలకు ఆర్గనైసింగ్ సెక్రటరీ కరీం నగర్ పోలీస్ కమీషనర్ చాల అద్భు తంగా ఏర్పాట్లు చేసారని వారిని ప్రత్యేకంగా అభినందించారు. క్రీడాకారులు అంత ఎంతో ఉత్సాహంగా పాల్గొని మానసిక ఒత్తిడి లను అధిగమించి, మరింత స్ఫూర్తితో ప్రజలకు మరింత సేవలందిస్తారన్నారు. మల్టీ జోన్ - I ఐజీపీ మాట్లాడుతూ పోలీస్ ఉద్యోగం శారీరక శ్రమతో పాటు మానసిక ఒత్తిడి కూడా కలిగి ఉంటుందని దానిని అధిగమించేందుకు క్రీడలు ఎంతో దోహదం చేస్తాయన్నారు. నిత్య జీవితంలో క్రీడలు భాగంగా చేర్చుకొని శారీరకంగా మానసి కంగా ధృడంగా ఎదగాలన్నారు. మంచి క్రీడా స్ఫూర్తితో పాల్గొనలన్నారు. ఈ కార్యక్రమంలో రామగుండం పోలీస్ కమీషనర్ శ్రీనివాసులు, సిరిసిల్ల ఎస్పీ అఖిల్ మహాజన్, జగిత్యాల ఎస్పీ అశోక్, కరీంనగర్ రూరల్ ఏఎస్పీ శుభం ప్రకాష్, వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి ప్రొబేషనరీ ఐపీఎస్ వసుంధర ఏఎస్పీ కరీంనగర్ అడిషనల్ డీసీపీ ఏ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.



### అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థులకు
# ఒలంపియాడ్ పోటీలలో జాతీయస్థాయి ర్యాంకులు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

విద్యార్థులకు ప్రాథమిక స్థాయి నుండి వివిధ విషయాల పట్ల ముఖ్యంగా గణితం, సైన్స్ లోని విషయాలను చాలా సమగ్రంగా తెలియపరచి వాటిలో సృజనాత్మకతను పెంపొందించడానికి చిత్రలేఖనాన్ని ఉపయోగించుకోవాలని మరో చరిత్ర ద్వారా వివిధ అంశాలను చాలా సులభంగా గుర్తు పెట్టుకోగలుగుతామని తద్వారా విజయాలను చాలా సునయానంగా సాధించవచ్చని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి అన్నారు .స్థానిక కొత్తపల్లిలోని ఆల్ఫోర్స్ ఇ- టెక్నో పాఠశాలలో విద్యార్థులు చింతన ప్రకాశన్ వివిధ ఒలంపియాడ్లలో జాతీయస్థాయి ర్యాంకులను సాధించిన సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక అభినందన సభకు ముఖ్య అతిథిగా హాజరైనారు. విద్యార్థులు వారి తల్లిదండ్రులు అనుసరించినటువంటి మార్గాలను పాటించి వాటిలో విజయాలను చాలా గొప్పగా సాధించి మంచి పేరు సంపాదించుకోవాలని సూచిస్తూ ఇటీవల కాలంలో కర్ణాటకకు చెందిన ప్రముఖ పోటీ పరీక్షల సంస్థ అయిన చింతన ప్రకాశన్ వారు నిర్వహించినటువంటి మ్యాథ్, సైన్స్, చిత్రలేఖనం ఒలంపియాడ్లో పాఠశాలకు చెందినటువంటి విద్యార్థులు..



**- జాతీయస్థాయి ర్యాంకులు**

**చిత్రలేఖనం ఒలంపియాడ్:** టి. భవిష్య, 4వ తరగతి, ఎ. సమీక్ష, 8వ తరగతి

**మ్యాథమెటిక్స్ ఒలంపియాడ్:** ఇ. సుహాస్ 7వ తరగతి, జి. సాయి సంహిత 8వ తరగతి

**సైన్స్ ఒలంపియాడ్:** యన్. వినాయక్ 7వ తరగతి, రాష్ట్రస్థాయి, జిల్లాస్థాయి ర్యాంకులు సాధించి అద్భుతమైన ప్రతిభను కనబరచడమే కాకుండా జాతీయ స్థాయిలో ప్రశంసనీయమైన ర్యాంకులు సాధించి పాఠశాల కీర్తిని చాటారని ప్రశంసిస్తూ రానున్నటువంటి రోజుల్లో మరిన్ని అద్భుత విజయాలు నమోదు చేసి తెలంగాణ రాష్ట్రానికి వన్నె తేవాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### శాతవాహన ఆర్ట్స్ కళాశాలలో
# కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభించిన ఉపకులపతి ఆచార్య ఉమేష్ కుమార్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

శాతవాహన విశ్వవిద్యాలయంలోని ఆర్ట్స్ కళాశాలలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార రవికుమార్, ఓఎస్డి డాక్టర్ హరికాంత్ తో కలిసి నూతనంగా కొనుగోలు చేసిన 15 కంప్యూటర్లను కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సూరేపల్లి సుజాత ఆధ్వర్యంలో ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విశ్వవిద్యాలయం అన్ని రంగాలలో దూసుకు వెళ్తుందని అందుకే కళాశాలలకు కంప్యూటర్లు మంజూరు చేస్తున్నామని ఆర్ట్స్, సామాజిక, సాంఘిక శాస్త్ర విద్యార్థిని విద్యార్థులు సామాజిక పరిజ్ఞానంతో పాటు ప్రస్తుత టెక్నాలజీ ప్రపంచంలో డిజిటల్ వేగంతో దూసుకు వెళ్లాలని కంప్యూటర్ విషయపరిజ్ఞానం ఎంతో అవసరమని కొన్ని విభాగాలలో కంప్యూటర్ ప్రోగ్రామింగ్ కోర్సులు కూడా ఉన్నాయని



విద్యార్థులు వీటితో మరింత సాంకేతికత వైపు దూసుకు వెళ్లాలంటే కంప్యూటర్లు అవసరమని తమ తరగతులతో పాటు సామాజిక అవసరాలను గూర్చి కూడా విద్యార్థులు అధ్యయనం చేయాలని కోరారు. రిజిస్ట్రార్ ఆచార్య రవికుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం ప్రపంచం సాంకేతికత విప్లవంతో ప్రపంచాన్ని అరచేతితో మార్చవచ్చని దానికి కంప్యూటర్లు చాలా అవసరమని ముఖ్యంగా సామాజిక శాస్త్రాల విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఓఎస్డి డాక్టర్ హరికాంత్ మాట్లాడుతూ ఈ ఆధునిక యుగంలో అందరూ కంప్యూటర్లను ఉపయోగించాల్సి వస్తుందని విద్యార్థులు శ్రద్ధతో వాటిని ఉపయోగించు కోవాలని కోరారు. కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య సూరేపల్లి సుజాత మాట్లాడుతూ ఈ ల్యాబ్ తో సామాజిక శాస్త్ర, తెలుగు, ఉర్దూ విభాగ విద్యార్థిని విద్యార్థులు లబ్ధి పొందనున్నారని సరైన సమయంలో కళాశాలకు కంప్యూటర్లు మంజూరు చేసిన ఉపకులపతికి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో ఆర్ట్స్ కళాశాలలోని వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, వివిధ విభాగాల విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.

## అసోసియేట్ ప్రొఫెసర్ కొమురయ్యకు సన్మానం

**సూర్య, హుజురాబాద్ రూరల్**




హుజురాబాద్ మండలం సింగాపూర్ గ్రామంలోని కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో మెకానికల్ అసోసియేట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్న ఏ. కొమురయ్యను శనివారం ప్రొఫెసర్లు, అధ్యాపకులు ఘనంగా సన్మానించారు. మెకానికల్ ఇంజనీరింగ్ విద్యార్థులకు సరైన విద్యనందిస్తూ అందరికి అందుబాటులో ఉంటూ తలలో నాలుకలా ఉన్న కొమురయ్య ను శాలువా జ్ఞాపికతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మెకానికల్ ఇంజనీరింగ్ డీన్ ఏం.వి సతీష్ కుమార్, సమన్వయకర్త, డాక్టర్ మల్లయ్య, జాన్సన్, రామకృష్ణ, శ్రీధర్, వేణు, డాక్టర్ వంశీకృష్ణ, పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు.

## జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల ముగింపు కార్యక్రమము

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



తేది:01.01.2025 నుండి తేది: 31.01.2025 వరకు నిర్వహించబడుచున్న జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల ముగింపు కార్యక్రమము మంగళవారం కరీం నగర్-2 డిపోలో నిర్వహించడము జరిగింది. ఈ కార్యక్రమానికి డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమీషనర్, కరీంనగర్ పి. పురోషోత్తం, జిల్లా రవాణా అధికారి, కరీంనగర్ శ్రీకాంత్ చక్రవర్తి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కరీంనగర్ రీజనల్ మేనేజర్ బి. రాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమములో అత్యం త ప్రమాద రహిత సర్వీసు గల డ్రైవర్ల ను శాలువాలతో సత్కరించి ప్రశం సా పత్రాలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమీషనర్, కరీంనగర్ పి. పురోషోత్తం, జిల్లా రవాణా అధికారి శ్రీకాంత్ చక్రవర్తి, కరీంనగర్ రీజనల్ మేనేజర్ బి. రాజు, రీజనల్ మేనేజర్, కరీంనగర్ చేతుల మీదుగా కరీంనగర్ రీజియన్ స్థాయిలో ప్రమాద రహిత సర్వీసుకుగాను క్రింది డ్రైవర్లకు శాలువా, ప్రశంసా పత్రము అందజేసి అభినందించడమైనది. ఈ కార్యక్రమములో డిప్యూటీ రీజనల్ మేనేజర్ (మెకానికల్) కె. సత్యనారాయణ, డిప్యూటీ రీజనల్ మేనేజర్ (ఆపరేషన్స్) ఎస్. భూపతిరెడ్డి, కరీంనగర్-2 డిపో మేనేజర్ వి. మల్లయ్య, కరీంనగర్-1 డిపో మేనేజర్ ఐ. విజయమాధురి, పర్సనల్ ఆఫీసర్ ఎం. చంద్రయ్య, అకౌంట్స్ ఆఫీసర్ ఎస్. మనోహర్ రెడ్డి, రీజయన్లోని మిగతా 9 డిపోల మేనేజర్లు, సూపర్వైజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## చొప్పదండి ప్యాక్స్‌ను సందర్శించిన ఒరిస్సా బృందం

**సూర్య, చొప్పదండి**



ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ చొప్పదండిని మంగళ వారం ఒరిస్సా రాష్ట్రానికి చెందిన సహకార సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు పాలకవర్గ సభ్యులతో కూడిన 35 మంది బృందం సందర్శించారు. (నేషనల్ రూరల్ డెవలప్మెంట్) తరఫున వారు చొప్పదండి సహకార సంఘాన్ని సందర్శిం చారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు వెల్మ మల్లారెడ్డి సంఘం గత పది సంవ త్సరాల నుంచి సాధించిన అభివృద్ధిని వారికి వివరించారు. సొసైటీ పంట రుణాలు,దీర్ఘకాలిక రుణాలలో 100 శాతము వసూలు చేస్తున్నామని తెలిపారు. దీనికి గాను జిల్లా సహకార బ్యాంక్ నుండి 50,000/- ప్రోత్సా హకం కూడా అందుకుంటున్నామని తెలిపారు. సొసైటీ ద్వారా రైతులకు, సిబ్బందికి ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించామని చెప్పారు. అలాగే సొసైటీ ద్వారా రైతులకు ఎరువులు పురుగు మందులు తక్కువ ధరకే ఇస్తున్నామని, సభ్యులకు 10 శాతము డివిడెండ్ ఇస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఈఓ కళ్లెం తిరుపతి రెడ్డి,సిటీఐ ఫ్యాకల్టీ విజయ్ శంకర్ పాల్గొన్నారు.

## విద్య రంగ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి

**సూర్య కొత్తపల్లి**

తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగ సమస్యలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే పరిష్కరించాలని కొత్తపెల్లి మాజీ ఉపసర్పంచ్ సామాజిక సేవకులు అనుమల్ల చంద్రమౌళి ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలలో అనేక హామీలు విద్యారంగానికి ఇచ్చారని తక్షణమే ఆ హామీలను నెరవేర్చాలని కోరారు. విద్యార్థిని విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్లు రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ విద్యాసంస్థలలో మౌలిక వసతులు కల్పించాలని కోరారు.

# మీ స్వార్థ రాజకీయ క్రీడలకు ప్రభుత్వ ఉద్యోగులను బలి చేయ్యొద్దు

## - కరీంనగర్ ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి, ఎంప్లాయిస్ జేఏసీ భాగస్వామ్య పక్షాలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



అన్ని రాజకీయపక్షాలను ప్రజా ప్రతినిధులను కలుపుకొని ప్రజాసేవే ధ్యేయంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రజల్లోకి తీసుకుపోయి అనుక్షణం అను నిత్యం రాకెట్ రాడులా తుపాకీ తూటాల స్పందించే బాణంలా ప్రజా సంక్షేమం కోసం జిల్లా అధికారులందరి సమన్వయంతో ఉద్యోగులందరినీ కలుపుకొని ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకుపోయి సమర్థవంతంగా అమలు చేస్తున్న కరీంనగర్ జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిస్తున్న జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఐఏఎస్ చిరునవ్వుతో చిటికలో సమస్యలు పరిష్కరించగల స్తిత ప్రజ్ఞురాలు అలాంటి మా జిల్లా కలెక్టర్ పై అనాలోచితంగా సహనాన్ని కోల్పోయి బాధ్యతగల పదవిలో ఉన్నవారు ఇలా మాట్లాడడం కరీంనగర్ జిల్లా ఉద్యోగులందరినీ బాధించిందని.. మీ స్వార్థ రాజకీయ క్రీడలకు ప్రభుత్వ ఉద్యోగులను బలి చేయ్యొద్దని కరీంనగర్ ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి, ఎంప్లాయిస్ జేఏసీ భాగస్వామ్య పక్షాలు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ ఐఏఎస్‌లను అధికారులను గాని ఉద్యోగులను గాని ఎవరైనా పరుష పదజాలంతో మాట్లాడిన అవమాన పరిచిన వారికి తగిన బుద్ధి చెబుతామని మా కన్నీటి ఉసురు అంతా మంచిది కాదని అన్నారు. పేద ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ పథకాన్ని జిల్లా కలెక్టర్ సహకారంతో ప్రజల్లోకి తీసుకుపోయి సమర్థవంతంగా అమలు చేస్తున్నామని అలాంటి ఉద్యోగులపై మీరు సహనాన్ని కోల్పోయి పరుష పదజాలంతో విరుచుకుపడడం వారికి తగదని అన్నారు. రాత్రింబవళ్లు కష్టపడి అలుపెరగకుండా కృషిచేసి ఎన్నో పోటీ పరీక్షలను ఎదుర్కొని ఈరోజు ఐఏఎస్లుగా, ఐపీఎస్లుగా బాధ్యతాయుతమైన ఉద్యోగ ధర్మం నిర్వహిస్తున్నారని ఐఏఎస్లు, ఐపీఎస్‌లు అంతరాత్మ సాక్షిగా అంతఃకర్ణశుద్ధితో పనిచేస్తున్నారని ఆ విషయాన్ని ప్రజలందరూ గమనిస్తున్నారని మా జిల్లా కలెక్టర్ పై మీరు మాట్లాడిన మాటలు విత్ డ్రా చేసుకోవాలని ....లేని పక్షంలో భవిష్యత్తులో మా మద్దతు మీకు ఉండదని తెలియపరుస్తున్నాం అని అన్నారు. మా కరీంనగర్ జిల్లాలోని దాదాపు 50 వేల మంది ఉద్యోగులం ఉన్నామని టీఎన్జీవోలు టీజీవోలు టీచర్లు పెన్షనర్లు నాలుగో తరగతి ఉద్యోగులు డ్రైవర్సు అంగన్వాడీలు ఆశా వర్కర్లు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు ఎంతోమంది ఉన్నారని ...ప్రజాస్వామ్య పద్ధతిలోనే వారికి బుద్ధి చెప్పే రోజులు మాకు తెలుసునని అన్నారు. కీలు ఏరిగి వాత పెట్టే అవకాశం కూడా ఉందని ఇలాంటి చర్య పురావృతం కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రజాప్రతితులపైనే ఉందని తెలిపారు. ప్రజలు ప్రభుత్వ ఉద్యోగుల విశ్వాసము ఉన్నంతవరకే మీరు ప్రజాప్రతితులుగా కొనసాగుతారని అన్నారు. మా ఉద్యోగులకు రావలసిన జీతాలు రాయితీలు గురించి హెల్త్ కార్డుల గురించి పెండింగ్ బిల్లుల గురించి ఆలోచించండి. నిరుద్యోగుల గురించి ఆలోచించండి.. ప్రజల గురించి ఆలోచించండి... ప్రజాసేవే పరమావధిగా భావించి రాత్రింబవళ్లు కష్టపడుతున్న మా ఉద్యోగులపై పదిమందిలో అవమాన పరిచే విధంగా మాట్లాడితే ప్రభుత్వ ఉద్యోగులుగా ప్రజలుగా సంఘ నాయకులుగా తగిన బుద్ధి చెప్పే రోజులను తీసుకువస్తాంమని అన్నారు. అది గమనించి మెసులుకోండి ఎన్నో సందర్భాలలో చరిత్ర తిరగరాసిన రోజులు ఉన్నాయి మాకు ఎప్పుడు ఎక్కడ వాత పెట్టాలో ప్రభుత్వ ఉద్యోగులకు తెలిసినంతగా ఎవ్వరికీ తెలవదని ఉద్యోగులుగా మేము ప్రజలకు జీతాగాల్లమే కానీ ప్రజలకు జవాబుదారీగా పనిచేస్తామని మీ రాజకీయ క్రీడ కోసం మా ఉద్యోగులను బలి చేయొద్దని మా ఉద్యోగులను రాజకీయాల్లోకి లాగొద్దు అని ఏ ప్రభుత్వం వచ్చినా ఆ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకుపోయి సమర్థవంతంగా అమలు చేసే ప్రభుత్వ ఉద్యోగులమని అభిమానమే ఆస్తిగా మనమే ప్రాణంగా ఉద్యోగమే జీవనాధారంగా భావించి బ్రతుకుతూ ప్రజలకు రాత్రంభవన్లో సేవలు చేస్తున్న మా ఉద్యోగులను కంటికి రెప్పలా కాపాడుకోవాలి తప్ప అనాలోచితంగా ఏది పడితే అది మాట్లాడితే ఉద్యోగులుగా ఉద్యోగ సంఘ నాయకులుగా మీకు గుణపాఠం చెప్పే రోజులు దగ్గరలో ఉన్నాయని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం అని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర జేఏసీ నేతలు రాష్ట్ర ఎంప్లాయిస్ JAC చైర్మన్ మారం జగదీశ్వర్, సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాస్ రావు TNGO రాష్ట్ర ప్రధాన కార్యదర్శి S.M.హుస్సైని (ముజీబ్ ) మాట్లాడుతూ ఇలాంటి చర్యలు మరల పునర్వృత్తం కాకూడదని అలా జరిగితే ఉద్యోగులు అది అధికార పాలక పక్షమైన ప్రతి పక్షమైన ఎలాంటి భేదభావం లేకుండా ఉద్యోగుల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఈ విషయంలో ఉద్యోగులు చాలా బాధపడ్డారని అలా బాధ పెట్టడం మీకు సబబు కాదని వారు తెలిపారు రాబోయే రోజుల్లో ఉద్యోగులకు నష్టం వాటిల్లకుండా పరుష పదజాలంతో మీరు మాటాడితే ఉద్యోగుల చర్యలకు బాధ్యత వహించక తప్పదని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోల సంఘం అధ్యక్షులు దారం శ్రీనివాసరెడ్డి, కార్యదర్శి సంగేం లక్ష్మణ్ రావు, టిజీవో అధ్యక్షులు మడిపేల్లి కాళి చరణ్, కార్యదర్శి అరవింద్ రెడ్డి, డిడి నాగరాజు, కేంద్ర సంఘం ఉపాధ్యక్షులు నాగుల నరసింహ స్వామి, అసోసియేట్ అధ్యక్షులు వోంటేల రవీందర్ రెడ్డి, కోశాధికారి కిరణ్ కుమార్ రెడ్డి, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కోట రామస్వామి, కార్యదర్శి శంకర్, మహిళా జేఏసీ చైర్మన్ శారద, డ్రైవర్ల సంఘం అధ్యక్షులు మంజీత్ సింగ్, ఎండి వారిస్ సవాబ్, టౌన్ అధ్యక్షులు మారుపాక రాజేష్, భరద్వాజ్ కార్యదర్శి సుమంత్ రావు, తిమ్మాపూర్ అధ్యక్షులు పోలు కిషన్, పెన్షనర్ల సంఘం అధ్యక్షులు కేశవరెడ్డి, కార్యదర్శి లింగయ్య, నాయకులు సబిత, సునీతా, విజయ, లక్ష్మి, మల్కా రాజేశ్వరరావు, ట్రెజరీ సంఘం ఉద్యోగులు కొండయ్య, పంచాయతీ సెక్రటరీల సంఘం అధ్యక్షులు అజయ్, జేడ్పి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ప్రవీణ్, అభిషేక్ గిరిధర్ రావు, సత్యం, అనీల్, నగేష్ గౌడ్, బోణాల రవి, అజయ్, బాలాజీ, అంజయ్య, రమేష్, వహీస్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డా. ప్రసన్న హరిక్రిష్ణ ప్రచారం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ టౌన్, ఆర్నకొండ, చొప్పదండి పట్టణంలో వున్న పలు పాఠశాలలు, కళాశాలలో మెదక్-నిజామాబాద్-అదిలాబాద్ - కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డా.ప్రసన్న హరిక్రిష్ణ ప్రచారం నిర్వహించడం జరిగింది. కరీంనగర్ రూరల్ పట్టభద్రులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రసన్న హరికృష్ణ మాట్లాడుతూ ఉద్యోగుల, నిరుద్యోగుల సమస్యలు తెలిసిన వ్యక్తిగా తెలంగాణ ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ ను విడుదల చేయడంలో కృషి చేశానని తెలియజేయడం జరిగింది. ఉద్యోగ భద్రత, ఆరోగ్య భద్రత కల్పించడం వంటి అతి ముఖ్యమైన విషయాల ఆవశ్యకతను ప్రస్తావించారు, గవర్నమెంటు దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించడంలో ముందు వుంటానని తెలియజేయడం జరిగింది. ఉద్యోగుల, నిరుద్యోగుల ఆకాంక్షలను నెరవేర్చడానికి తన 19 ఏళ్ల సర్వీస్ ను వదులుకొని గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా మీ ముందుకు వస్తున్నానని, ప్రభుత్వానికి, పట్టభద్రులకు మధ్య ఒక కనెక్టింగ్ లింక్ గా వుంటానని తెలియజేయడం జరిగింది. శాసన మండలిలో నిరుద్యోగుల గొంతుక నవుతానని మార్చ్‌లో జరగబోయే శాసన మండలి ఎన్నికల్లో మీ వాడిగా,మీ కుటుంబ సభ్యుడిగా నన్ను ఆశీర్వదించి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎలక్షన్స్‌లో నాకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి, వేయించి నన్ను ఆశీర్వదించవలసిందిగా కోరడమైనది. ఈ కార్యక్రమంలో పాఠశాలల, కళాశాలల యాజమాన్యం,స్టాఫ్, ప్రసన్న హరిక్రిష్ణ టీం సభ్యులు పాల్గొనడం జరిగింది.

## ప్రభుత్వ వృద్ధుల, వికలాంగుల ఆశ్రమం, స్వాదార్ హెూమ్‌ను సందర్శించిన సీనియర్ సివిల్ జడ్జి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలకు అనుగుణంగా, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రెటరీ, సీనియర్ సివిల్ జడ్జ్ కే వెంకటేష్ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ వృద్ధుల,వికలాంగుల ఆశ్రమము, స్వాదార్ హెూమ్‌ను సందర్శించారు. వృద్ధాశ్రమంలో ఉన్న వృద్ధులు, వికలాంగులతో కలిసి ముచ్చటించారు. వృద్ధులకు సరైన వైద్య సదుపాయాలు కల్పించాలని సూచించారు. స్వాదార్ హెూమ్‌లో ఉన్న వారితో మాట్లాడుతూ యవ్వనంలో ఆకర్షణకులోనై దానిని ప్రేమగా భావించి కష్టపడి చదువిస్తున్న తల్లితండ్రులను ఇబ్బందులకు గురిచేసి బంగారు భవిష్యత్తును పాడు చేసుకోవద్దని సూచించారు. విద్యార్థి దశలో ఎటువంటి లైంగిక వేధింపులకు గురైన కూడా తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు లేదా మిత్రులకు తెలియజేయాలని అలా తెలియజేయకుండా ఉంటే భవిష్యత్తులో సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని చెప్పారు. ఆహార పదార్థాలను నిలువచేసే గదులను తనిఖీ చేశారు ఆహార పదార్థాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ఎలాంటి న్యాయపరమైన లేదా న్యాయ సేవ అవసరమైన సంప్రదించవలసిందిగా నిర్వాహకులను ఆదేశించారు. ఈ సందర్భంగా వృద్ధుల, వికలాంగుల ఆశ్రమంలో, స్వాధార్ హెూమ్‌లో పండ్ల పంపిణీ చేశారు. ఇట్టి కార్యక్రమంలో వృద్ధాశ్రమము, స్వాధార్ హెూం సిబ్బంది పాల్గొన్నారు.

## సాంకేతిక విజ్ఞానంతో జీవితంలో మార్పులు

**సూర్య, హుజురాబాద్ రూరల్**

ఆధునిక సాంకేతిక విజ్ఞానంతో మన జీవితంలో అనేక మార్పులు వస్తున్నాయని, వాటిని ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని ఉస్మానియా యూనివర్సిటీ మెకానికల్ ఇంజనీరింగ్ విభాగ ప్రొఫెసర్ డాక్టర్ ఎల్. శివ రామకృష్ణ అన్నారు. మంగళవారం హుజురాబాద్ మండలం సింగాపూర్ గ్రామంలోని కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో మెకానికల్ ఇంజనీరింగ్ విద్యార్థులకు వర్క్ షాప్ జరిగింది. ఈ వర్క్ షాప్‌లో ఆయన మాట్లాడుతూ మ్యానుఫ్యాక్చరింగ్ రంగంలో ఆటోమేషన్, రోబోటిక్ విభాగాలు క్రియాశీలకంగా ఉన్నాయని, మ్యానుఫ్యాక్చరింగ్ అనేది యంత్రములు స్వతంత్ర నిర్ణయాలు తీసుకొని వస్తువులను ఉత్పత్తి చేసే విధంగా ఉన్నాయని, అందువలన వస్తు ఉత్పత్తి నాణ్యత పెరుగుతుందని అన్నారు. మెకానికల్ ఇంజనీరింగ్ పరిజ్ఞానంను వస్తు ఉత్పత్తి మాత్రమే కాకుండా ఆధునిక వ్యవసాయ రంగం, వైద్య విధానం మొదలగు వాటిల్లో ఉపయోగిస్తున్నారని అన్నారు. అనంతరం డీన్ డాక్టర్ ఎంవి. సతీష్ కుమార్ మాట్లాడుతూ ఆధునిక పరిజ్ఞానంతో ఇప్పుడు పారిశ్రామిక రంగం ఎంతో అభివృద్ధి చెందుతున్నదని, యంత్రములు స్వతంత్రముగా నిర్ణయాలు తీసుకుంటున్నాయని అన్నారు. ఈ వర్క్ షాప్‌లో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే. ఈశ్వరయ్య, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఏ. కొమురయ్య, డాక్టర్ జి. మల్లయ్య, సహ సమన్వయకర్త డాక్టర్ ఎస్. రాజేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ సడక్ యోజన తారు రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ రూరల్ మండలం నగునూరు వయా తీగలగుట్టపల్లి మీదుగా రాణిపూర్ వరకు చేపట్టిన ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన తారు రోడ్డు పనులను మంగళవారం రోజున 1వ డివిజన్ కార్పొరేటర్ కోలగాని శ్రీనివాస్, కరీంనగర్ రూరల్ బిజెపి మండల అధ్యక్షుడు మాడిశెట్టి సంతోష్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ 2022 సంవత్సరంలో ఇక్కడి రహదారి నిర్మాణం కోసం కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ చొరవతో ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన కింద దాదాపు 2 కోట్ల 15 లక్షల రూపాయలతో తీగలగుట్టపల్లి మీదుగా రాణిపూర్ వరకు లింకు రోడ్డుకు నిధులు మంజూరయ్యాయన్నారు. కానీ కొన్ని అనివార్య కారణాల వల్ల ఈ రోడ్డు పనులు జరగలేదని, ఇటీవల కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ దృష్టికి రహదారి సమస్యను తీసుకువెళ్లి పనులను పున ప్రారంభించాలని విజ్ఞప్తి చేసినట్టు తెలిపారు. కేంద్రమంత్రి బండి సంజయ్ చొరవతో పనులు ప్రారంభమయ్యాయని, తీగల గుట్టపల్లి నుండి రాణిపూర్ వరకు ఈ తారు రోడ్డు పనులు పూర్తయితే తీగలగుట్టపల్లి ,నగునూరు, రాణిపూర్ ప్రజలకే కాకుండా రానున్న రోజుల్లో కొత్తపల్లి రైల్వే స్టేషన్ జంక్షన్‌కు వెళ్లడానికి ప్రజలందరికీ ఈ రోడ్డు సౌకర్యవం తంగా అందుబాటులో ఉంటుందన్నారు. ఇట్టి రోడ్డు నిర్మాణానికి సహక రించిన కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్‌కి ఒకటో డివిజన్ తీగల గుట్టపల్లి ప్రజల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్ చెప్పారు.

## బేటి బచావో బేటి పడావో
## దశాబ్ది ఉత్సవాల సమీక్ష సమావేశం

**సూర్య జగిత్యాల**



బేటి బచావో బేటి పడవో కార్యక్రమాన్ని ప్రారంబించి 10 సంవత్సరాలు అవుతున్న సందర్బంగా మంగళవారం జిల్లా సమీకృత కార్యాలయాల సమూహంలో మిషన్ శక్తి పథకం, మహిళా సాధికారత కేంద్రం, మహిళా శిశు సంక్షేమ శాఖ అద్వర్యం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గౌతం రెడ్డి అధ్యక్షతన బేటి బచావో-బేటి పడవో కార్యక్రమాల పై జిల్లా స్థాయి సమన్వయ సమావేశం జిల్లా స్థాయి అధికారులతో నిర్వహించారు. ఈ సందర్బంగా వివిధ శాఖల అధికారులతో దశాబ్ది కాలాన్ని పురస్కరించుకొని ఈ నెల 22 నుండి మార్చి 8వరకు 6 వారాల పాటు చేయనున్న కార్యక్రమాల అమలుగురించి ప్రణాళిక తెలియజేశారు. ఈ సందర్బంగా ప్రణాళిక గోడ పత్రికను రేపు ఉదయం నుండి జరిగే మహిళా, బాలికల బైక్, సైకిల్ ర్యాలి, ప్రభాత్ బేరి, మొక్కలు నాటే కార్యక్రమానికి అధిక సంఖ్యలో మహిళలు పిల్లలు అధికారులు పాల్గొని విజయవంతం చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి బి. నరేష్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ కే. ప్రమోద్ జిల్లా ఇంటర్ మీడియట్ అధికారి నారాయణ, ఎస్సి అభివృద్ధి అధికారి రాజ్ కుమార్, జిల్లా ఉపాది కల్పన అధికారి సత్యమ్మ, మైనారిటీ వెల్ఫేర్ అధికారి చిత్రు, జిల్లా విద్యాధికారి కే. రాము, సిడిపివోలు ఇతర అధికారులు పాల్గొన్నాం.

# బీసీ సాధికారిత సంఘ సదస్సు విజయవంతం చేయాలి

## - ఉమ్మడి కరీంనగర్ జిల్లా కన్వీనర్ పొలాస నరేందర్

**సూర్య వేములవాడ**



ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని అన్ని గ్రామాలలో గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అన్ని బీసీ కులాలను కలుపుకొని పటిష్టవంతమైన కమిటీలను, పారదర్శకంగా ఉండే విధంగా కమిటీలను వేయనున్నామని, వేములవాడ పట్టణంలోని ఉత్తర తెలంగాణ జిల్లాలకు చెందిన బీసీ సాధికారిత సంఘం కార్యాలయంలో జరిగిన వేములవాడ పట్టణ బీసీ సాధికారిత సంఘం కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం కన్వీనర్ పొలాస నరేందర్ అన్నారు. బీసీ యువత, బీసీ మహిళ సంక్షేమం కొరకు, వారి ఐక్యత కొరకు, వారి సమస్య పరిష్కారం కొరకు కృషి చేయుటకుగాను వేములవాడ పట్టణ మహిళ అధ్యక్షులుగా నీతూ సింగ్, ప్రధాన కార్యదర్శిగా చింతలటానం తేజస్వినీ, జిల్లా మహిళ అధ్యక్షులుగా గుజ్జీ తార, జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్‌గా పడిగేల మానస,ప్రధాన కార్యదర్శిగా మెరుగు జలను, అలాగే వేములవాడ పట్టణ యువత కమిటీ అధ్యక్షులుగా గంగ శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి గా యిన్నారపు సాగర్‌ను, జిల్లా యువత అధ్యక్షులుగా ఆంకారపు మహేష్, ప్రధాన కార్యదర్శిగా గుజ్జె శివరామ్‌ను నియమించడం జరిగిందని తెలిపారు. త్వరలో వేములవాడ పట్టణంలోని 28 వార్డ్ లలో వార్డ్ కమిటీలను, అలాగే రాజన్న సిరిసిల్లా జిల్లాలోని అన్ని మండలాలకు మండల కమిటీలు, మండల అనుబంధ కమిటీలు వేయుటకు తగిన ఏర్పాట్లు చేస్తున్నామని నరేందర్ అన్నారు. జిల్లాలో పూర్తి స్థాయిలో కమిటీలు పూర్తి చేసిన పిదప వేములవాడ పట్టణంలో బీసీల భారీ బహిరంగ సదస్సును ఏర్పాటు చేసి, ఇట్టి బీసీ బారి సదస్సుకు అన్ని రాజకీయ పార్టీలలో నున్న బీసీ ప్రజా ప్రతినిధులను, బీసీ రాష్ట్ర నేతలను ఆహ్వానిస్తామని నరేందర్ అన్నారు. బీసీలు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా, విద్యాపరంగా, ఉపాధి పరంగా, తదితర అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో బీసీ సాధికారిత సంఘం పనిచేస్తుందన్నారు. పట్టణ యువత కమిటీలో పలువురు యువకులకు నియామక పత్రాలను నరేందర్ అందజేశారు. ఈ సమావేశంలో తూపుకారి సత్తయ్య పట్టణ బీసీ సాధారిత సంఘం అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శి ఇల్లందుల వెంకటేష్, ఉపాధ్యక్షులు ఉయ్యాల బూమయ్యా, ఏంఏ. రాహిల్,ఎండీ అబ్దుల్ పాషా,ఆన్నారపు సాయి కుమార్ తో పాటుగా జిల్లా బీసీ సాధికారిత సంఘం ప్రచార కార్యదర్శి ఆంబాటి సంతోష్, జిల్లా ఉపాధ్యక్షులు గోగికారీ సత్యం,జిల్లా అధికార ప్రతినిధి మైలారం రాము, జిల్లా కార్యనిర్వహక కార్యదర్శి సీహెచ్.రామస్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రభుత్వానికి డి డి ఎన్ అర్చకులహృదయ పూర్వక ధన్యవాదాలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**





గడిచిన కొన్ని నెలల నుండి వేతనములు లేక ఇబ్బందులకు గురవుతున్న ధూప దీప నైవేద్య అర్చకులకు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు హర్కార వేణుగోపాల్ రావు దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్‌ల సహకారం రాష్ట్ర అధ్యక్షులు వాసుదేవ శర్మ నేతృత్వంలో కృషి చేసి బకాయి వేతనాలు విడుదల చేయడం ద్వార ప్రభుత్వం అర్చకుల కుటుంబాలలో సంతోషాన్ని నింపింది. తెలంగాణ వ్యాప్తంగా ఉన్న సుమారు 6,748 అర్చక కుటుంబాలలో ఆనందం వెల్లి విరిసింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఉమ్మడి కరీంనగర్ జిల్లా సంఘం అధ్యక్షులు, మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరునగరి వెంకటాద్రి స్వామి, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర అధికార ప్రతినిధి తిరుక్కోవాల్లూరు శ్రీనివాస మూర్తి,రాష్ట్ర క్రమశిక్షణ సంఘం అధ్యక్షులు ఓరుగంటి మాధవా చారి,రాష్ట్ర అధికార ప్రతినిధి వెగ్గలం సంతోష్ శాస్త్రి, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రాచర్ల పార్థ సారథి శర్మ కరీంనగర్ జిల్లా కార్య నిర్వహక అధ్యక్షులు సముద్రాల శ్యాంసుందరాచార్యులు, ఉపాధ్యక్షులు బస్మంగి శంకరయ్య, ప్రధాన కార్యదర్శి పటిమెట్ల శివ ప్రసాద్,కోశాధికారి దేవరాజు ఆంజనేయ శర్మ, రాష్ట్ర సహాయ కార్యదర్శి అక్కవరమటం శివ ప్రసాద్, తిమ్మాపూర్ మండల అధ్యక్షులు కలకుంట్ల శేషాచారి, రాజన్న సిరిసిల్ల జిల్లా గౌరవ అధ్యక్షులు మరిన్గంటి కొండమా చార్య, ప్రధాన కార్యదర్శి పరాంకుశం రమేష్, కోశాదికారి కాంధాలై వెంకటరమణ చార్యులు, పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆరుట్ల శ్రీధరాచార్యులు, కోషాదికారి సువర్ణ రాజేందర్‌లు సంయుక్త ప్రకటన ద్వార తెలంగాణ ప్రభుత్వానికి మరియు కమిషర్‌కు రాష్ట్ర గౌరవ సలహాదారులు హార్కర వేణుగోపాల్‌కు డిడియన్ రాష్ట్ర సంఘం అధ్యక్షులు వాసుదేవ శర్మకు రాష్ట్ర కార్యావర్గానికి కృతజ్ఞతలు తెలియజేసారు.

# ఉచిత కంటి ఆపరేషన్ శిబిరానికి విశేష స్పందన

**సూర్య వేములవాడ**



వేములవాడ పట్టణంలోని ఆర్యవైశ్య సత్రంలో రేకుర్తి కంటి ఆసుపత్రి వారి సౌజన్యంతో లయన్స్ క్లబ్ ఆఫ్ వేములవాడ ఆధ్వర్యంలో ఉచిత కంటి ఆపరేషన్ శిబిరాన్ని లయన్స్ క్లబ్ అధ్యక్షులు కటకం శ్రీనివాస్ ప్రారంభించారు. సుమారు రెండు వందల మంది కంటి సమస్యలు ఉన్నవారు శిబిరానికి వచ్చి ఉచిత పరీక్షలను చేయించుకున్నారు.వైద్యులు పరీక్షలు నిర్వహించిన అనంతరం కంటి ఆపరేషన్ అవసరమైన వారికి ఉచితంగా రేకుర్తి కంటి ఆసుపత్రికి తీసుకెళ్లి ఆపరేషన్ చేయిస్తామని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షుడు, జోనల్ ఛైర్మెన్ మారం కుమార్, కటకం కిషన్, మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, బుస్సా శ్రీనివాస్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, తాజా మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ బింగి మహేష్, నగుబోతు రవీందర్, కట్కూరీ శ్రీనివాస్, డాక్టర్ ఆనంద్ రెడ్డి, అల్లాడి రమేష్, మాజీ కౌన్సిలర్ నిమ్మచెట్టి విజయ్, సిరిగిరి చందు, గోలి మహేష్, బిఆర్ఎస్ నాయకుడు రామతీర్థపు రాజు,బాశెట్టి శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

# నిత్యావసర సరుకులు అందజేత

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్పూర్ గ్రామంలో గల ఓల్డ్ అంబేద్కర్ నగర్ కి చెందిన చిప్పకుర్తి శ్యామల, రాజ్ కుమార్‌ల కూతురు సరయూ(10) మూడు రోజుల క్రితం బ్రెయిన్ ట్యూమర్స్ తో బాధ పడుతూ శనివారం నిమ్స్ లో చనిపోయిన విషయం సుందరం ఫౌండేషన్ సభ్యులు చిప్పకుర్తి అరవింద్ ద్వారా సమాచారం అందుకున్న సుందరం ఫౌండేషన్ ఫౌండర్ బోనాల వెంకటస్వామి తమ సభ్యులతో కలిసి వారి ఇంటికి వెళ్లి పరామర్శించి వారికి 50 కిలోల బియ్యంతో పాటు నెలకు సరిపడా నిత్యావసర సరుకులు సాయంగా అందజేశారు. అలాగే వారి కుటుంబ పరిస్థితి గురించి తెలుసుకుని అన్ని విధాల అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జంగపెల్లి లక్ష్మణ్, చెన్నోజు చంద్రశేఖర్, దేవునూరి చంద్రమౌళి, చిప్పకుర్తి అరుణ్ కుమార్, కుక్క ప్రసాద్, కన్నూరి నగేష్, మంథని మహేష్‌తో పాటు ఓల్డ్ అంబేద్కర్ నగర్ కాలనీ వాసులు మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మాజిద్ హుస్సేన్ పర్యటనను విజయవంతం చేయండి

## - ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్

**సూర్య కరీంనగర్ టౌన్**

నేడు హైదరాబాద్ నాంపల్లి ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్ కరీంనగర్ పట్టణంలో పర్యటించనున్నట్లు ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నగరంలోని ఎంఐఎం ఆఫీస్ దారుసలామ్‌లో, కరీంనగర్ పట్టణంతోపాటు, జిల్లాలోని ప్రభుత్వ ఉర్దూ మీడియం హైస్కూల్లలో ఎస్సేస్సీ చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు సాలారే మిల్లత్ ఆల్ ఇన్ వన్ గైడ్స్ ఉచితంగా పంపిణీ చేసే కార్యక్రమానికి ఎంఐఎం అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలోని ఉర్దూ మీడియం స్కూళ్లలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులు, సాలారే మిల్లత్ ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉచితంగా పంపిణీ చేసే ఈ ఆల్ ఇన్ వన్ గైడ్స్‌ను, మోడల్ క్వశ్చన్ పేపర్లను స్వీకరించేందుకు పెద్ద ఎత్తున తరలిరావాలని, కరీంనగర్ పట్టణంతోపాటు జిల్లాలోని ఎంఐఎం నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గులాం అహ్మద్ హుస్సేన్ కోరారు.

# బీఆరెస్ గూటికి అంజనీకుమార్

**సూర్య వేములవాడ**



వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి గ్రామానికి చెందిన ఎంమార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్, సీనియర్ నాయకులు దొంతుల అంజనీకుమార్ తిరిగి తన సొంత పార్టీ బిఆర్ఎస్ పార్టీలోకి మంగళవారం చేరారు. బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గం ఇంచార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు చేతుల మీదుగా పార్టీ కండువా కప్పుకొని బిఆర్ఎస్ పార్టీలోకి చేరారు. నాలుగు రోజుల క్రితం కాంగ్రెస్ పార్టీలోకి చేరిన అంజనీ కుమార్ మళ్ళీ తన సొంత పార్టీ బి ఆర్ ఎస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా ఆంజనీ కుమార్ మాట్లాడుతూ క్రాంగెస్ పార్టీ పరిస్థితి నేను పార్టీలో చేరిన 4 రోజులకే అర్థమైందని, రానున్న రోజుల్లో అభివృద్ధి కేవలం బిఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమైని నమ్మి పార్టీలోకి చేరానని తెలిపారు.

# ఉత్తమ అధికారికి సిఅండ్ఎండి సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-2 లో పనిచేస్తున్న ఎస్ఈ పి.నాగేశ్వర్ రావును సిఅండ్ఎండి నేనావత్ బలరాం నాయక్ సన్మానం చేశారు. ఆర్జీ-3 డివిజన్ నుండి ఈయనను ఉత్తమ అధికారిగా ఎంపిక చేయగా ఈ నెల 26న రిపబ్లిక్ డే సందర్భంగా కొత్తగూడెం లో సన్మానము చేశారు. 80 హెక్టర్ల ప్లాంటేషన్ తో పాటు రూ.2 కోట్ల ఐరన్ స్క్రాప్ ను ఆదా చేయడం తో ఆయనను ఉత్తమ అధికారిగా ఎంపిక చేశారు. ఈయనను జిఎం లు నరేంద్ర సుధాకరరావు(ఆర్జీ-3), కొప్పుల వెంకటేశ్వర్లు(ఏపిఏ), ఎస్వోటు జిఎం గుంజపడుగు రఘుపతి, ప్రాజెక్ట్ ఆఫీసర్ చిట్టా వెంకటరమణలు అభినందించారు.

# దాడి నిందితుడికి జైలు శిక్ష, జరిమాన

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



2017 సంవత్సరంలో ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని వర్షకొండ గ్రామంలో జరిగిన భూతగాదా కేసులో నిందితుడు రేగుంట చిన్న లక్ష్మయ్య ఏ లస్మయ్యకు మెట్ పల్లి అసిస్టెంట్ స్టేషన్స్ కోర్టు న్యాయమూర్తి డి.నాగేశ్వరరావు నిందితుడికి 5 సంవత్సరాల జైలు శిక్ష,2,000 రూపాయల జరిమానా విధించారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని వర్ష కొండ గ్రామానికి చెందిన సల్వాల రాజేందర్ వ్యవసాయం చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. అదే గ్రామానికి చెందిన చిన్న లక్ష్మయ్య కు సల్వాల రాజేందర్ కు భూహద్దుల విషయంలో గొడవలు జరుగుతూ ఉండేవి. ఈ యొక్క గొడవలను మనసులో పెట్టుకొని తేదీ సెప్టెంబర్ 2017 రెండవ తేదీన పొలం పనులు చేసుకుంటున్న సల్వాల రాజేందర్ ను రేగుంట చిన్న లక్ష్మయ్య ఏ లస్మయ్య గొడ్డలితో దాడి చేసి హత్యా ప్రయత్నం చేశాడు. బాధితుడి భార్య సల్వాల పద్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి ఇబ్రహీంపట్నం ఎస్.ఐ. బి. రాము నాయక్ నిందితుడి పై హత్యాయత్నం కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. కేసు విచారణలో భాగంగా జడ్జి మంగళవారం సాక్షులను విచారించిన అనంతరం నిందితుడు రేగుంట చిన్న లక్ష్మయ్య కు 5సంవత్సరాలు జైలు శిక్ష 2000/- రూపాయల జరిమానా విధించడం జరిగింది. ఈ యొక్క కేస్‌లో ఏపీపీగా మల్లేశం, ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్‌గా ఎస్సై రాము నాయక్, లైజనింగ్ కానిస్టేబులు కవిత, శ్రీధర్, కోర్టు కానిస్టేబుల్ రాజేంధర్ నిందితునికి శిక్ష పడడంలో కోర్టుకు సాక్షాధారాలు అందించడంలో ప్రముఖ పాత్ర వహించడం జరిగింది. పైకేస్‌లో నిందితుడుకి జైలు శిక్ష పడటంలో కృషి చేసిన పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అభినందించారు.

# కార్గో లాజిస్టిక్స్ కౌంటర్ ప్రారంభం

**సూర్య,రాయికల్**




రాయికల్ పట్టణంలోని పాత బస్టాండ్ లో కార్గో లాజిస్టిక్స్ కౌంటర్‌ని కరీంనగర్ రీజియన్ ఏటీఎం రామారావు ప్రారంభించారు.రాయికల్ పట్టణంలో కరీంనగర్ రీజినల్ మార్కెటింగ్ టీంతో కార్గో సేవలపైన, హోమ్ డెలివరీ పైన కరపత్రాన్ని పంచారు. అనంతరం అవగాహన వర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా ఆర్టీసీ రీజినల్ ఏటీఎం రామారావు మాట్లాడుతూ రాయికల్ మండల, పట్టణ పరిసర గ్రామాల ప్రజలకు కార్గో లాజిస్టిక్స్ సేవలు అందుబాటులో ఉండాలని రాయికల్ లో ప్రారంభించడం జరిగిందని,ఇట్టి సేవలను పట్టణ, పరిసర గ్రామాల ప్రజలు కార్గో సేవలను వినియోగించుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాలకై రాయికల్ ఏజెంట్ శ్రీకాంత్ 99499700018కి సంప్రదించాలని ఆయన సూచించారు.

# ఎమ్మెల్యే పర్యటనను విజయవంతం చేయండి.

**- మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

మండలంలో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్స వానికి విచ్చేస్తున్న పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు మండల పర్యటనను కార్యకర్తలు ప్రజలు నాయకులు విజయవంతం చేయాలని కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ పేర్కొన్నారు. మంగళవారం కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, మాజీ జెడ్పిటిసి లంక సదయ్య, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు గాజనవేన సదయ్యలు పలువురు నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య



గౌడ్ మాట్లాడుతూ మండలంలో ఈ నెల 30 న పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మండలంలోని పలు గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు ఉన్నందున మండలంలోని ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో తరలివచ్చి ఎమ్మెల్యే పర్యటన విజయవంతం చేయాలని కోరారు. గతంలో ఏ ప్రభుత్వం, ఏ ఎమ్మెల్యే హయాంలో చేయని అభివృద్ధి ఎమ్మెల్యే విజయ రమణారావు అత్యధికంగా నిధులు తీసుకొచ్చి మండలాన్ని అభివృద్ధి చేస్తున్న సందర్భంగా అత్యధికంగా ప్రజలు వచ్చి మద్ద తెలపాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, మాజీ జెడ్పిటిసి లంక సదయ్య, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు గాజన వేన సదయ్య, నాయకులు ఎండి మునీర్, అల్లం దేవేందర్, బంగారు రమేష్, మాదాసి సతీష్, పొట్యాల మొండయ్య, ఆరెల్లి రమేష్, చలిగంటి రామచంద్రం, కేతిపెల్లి నరసింహారెడ్డి, ఎనుగంటి రవి, కొంతం మధుకర్ తదితరులు ఉన్నారు.

## బాల్య వివాహాలను అరికట్టాలి

**- కేంద్ర కో ఆర్డినేటర్ దయా అరుణ**

**సూర్య ధర్మారం**



బాల్య వివాహాలను అరికట్టాలని జిల్లా మహిళా సాధికారిత కో ఆర్డినేటర్ దయా అరుణ అన్నారు. మంగళవారం ధర్మారం మండలం లోని నాయకంపల్లి తాండలో మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ దయా అరుణ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రానించాలని ఆడపిల్లల సంరక్షణ, మహిళల హక్కులు, అలాగే బేటి బచావో బేటి పడావో యొక్క ముఖ్య ఉద్దేశం వివరిస్తు , అంగన్వాడీ సేవలను, బాల్య వివాహాలను అరికట్టాలని, ఆడపిల్లల పట్ల వివక్షత చూపవద్దని, చైల్డ్ హెల్ప్ లైన్ మరియు సఖి సేవలు, సీనియర్ సిటిజన్స్ , పని ప్రదేశాల్లో మహిళల పైన జరుగుతున్న దాడులకు సంబంధించిన చట్టం, ఋతు క్రమం, సైబర్ నేరాలపై, అత్యవసర సమయంలో అవసరమయ్యే హెల్ప్ లైన్ నెంబర్ లపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ బ్లాండిన, టీచర్లు పద్మ, వరలక్ష్మి , ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు సుమలత, శ్రీధర్, గ్రామీణ మహిళలు పాల్గొనడం జరిగింది.

## రక్షణతో కూడిన ఉత్పత్తి ఉత్పాదకతను సాధించాలి

**- జిఎం జి. దేవేందర్**

**సూర్య, సెంటినరీ కాలనీ 04 :**

సింగరేణి సంస్థ లో రక్షణతో కూడిన ఉత్పత్తి ఉత్పాదకతను సాధించాలని మందమరి ఏరియా జిఎం జి. దేవేందర్ అన్నారు. మందమరి జనరల్ మేనేజర్ కార్యాలయంలో గల కాన్ఫరెన్స్ హాల్ లో జిఎం జి. దేవేందర్, బెల్లంపల్లి రీజియన్ సేఫ్టీ అధికారి రఘు కుమార్, ఏరియా ఏఎస్ఓ. రవీందర్ ఆధ్వర్యంలో అన్ని గనులు డిపార్టు మెంట్ల సేఫ్టీ అధికారులు, ఇతర ఉన్నతాధికారుల తో సేఫ్టీ రివ్యూ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జీఎం దేవేందర్ మాట్లాడుతూ.. ఎల్లప్పుడు రక్షణతో కూడిన ఉత్పత్తి ఉత్పాదకతను సాధించాలని అధికారులకు సూచించారు. పని స్థలాలను నిశితంగా పరిశీలించిన అనంతరమే విధులు నిర్వహించడం మంచిదని అన్నారు. సూపర్వైజర్లు పక్కగా పని స్థలాలను పరిశీలించాలని అన్నారు. అంతే కాకుండా గత సంవత్సరం లో జరిగిన యాక్సిడెంట్ మీద, ఎస్ఎంపి మీద ప్రిపరేషన్ అండ్ ప్లాన్, ఐఎస్ఓ ప్రిపరేషన్, పిఎంఈ టార్గెట్ గత సంవత్సరంలో పెండింగ్ లో ఉన్న వాటి గురించి చర్చించారు. ఈ డైరీ రెగ్యులర్ గా వ్రాయడం గూర్చి ఇంకా రక్షణ విషయాలను గురించి క్షుణ్ణంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటు జిఎం విజయ ప్రసాద్, మందమరి ఏరియా అన్ని గనుల సేఫ్టీ ఆఫీసర్లు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు మెడికల్ క్యాంపు

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో మంగళవారం విద్యార్థులకు మెడికల్ క్యాంపు మండల వైద్య అధికారి సరియా అజుం ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపును నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడ ుతూ..స్కూల్లోని 274 మంది విద్యార్థులను వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణి చేశారు. రక్త పరీక్షలు దంత విద్యార్థులను సిహెచ్ ఎల్లారెడ్డిపేటకు పంపించామని తెలిపారు. సమస్యలు ఈ మెడికల్ క్యాంపుకు డిఎంహెచ్ఓ వైద్యాధికారి రజిత క్యాంపును సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి చైతన్య, అసిస్టెంట్ బాబు, ఏఎన్ఎంలు సుజాత, కీర్తి, సుస్మిత ,ఆశ వర్కర్లు సుజాత, అనిత, పాల్గొన్నారు.

## నూతన లైబ్రరీకి ప్రభుత్వ స్థలం కేటాయింపు

**సూర్య - కథలాపూర్**



మండల కేంద్రంలో లైబ్రరీ కి ప్రభుత్వ స్థలంను కేటాయించినట్లు మంగళ వారం మండల తహసీల్దార్ వినోద్ కుమార్ తెలిపారు. జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల మేరకు సర్వే నంబర్ 163లో ప్రభుత్వ భూమిని పరిశీలించి మూడు గుంటల స్థలంను కేటాయించినట్లు తెలిపారు. గిర్దవార్ నగేష్ ఆధ్వర్యంలో స్థలంకు పంచనామా నిర్వహించి అడ్వాన్స్ పొజిషన్ పత్రంను మెటుపల్లి లైబ్రేరియన్ వసంత్ కు అందించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది మురళీ, గంగ నర్సయ్య, శంకర్ తదితరులు ఉన్నారు.

## బిఆర్ఎస్ ఆధ్వర్యంలో బాధితులకు చేయూత

**సూర్య సిరిసిల్ల టౌన్**

ప్రమాదవశాత్తు గుడిసెలు దద్దమైన చత్తిస్ గడ్ భవన నిర్మాణ కార్మికులకు సిరిసిల్ల పట్టణ భారత రాష్ట్ర సమితి నిత్యవసర సరుకులతో పాటు బట్టలను అందించి ఆదుకున్నది. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని కార్గేల్ లేక్ సమీపంలో చతిస్గడ్ కు చెందిన భవన నిర్మాణ కూలీలు 15 మంది గుడిసెలు వేసుకొని జీవిస్తుండగా ఆదివారం రోజున ప్రమాదవశాత్తు అగ్నికి ఆహుతి అయ్యాయి. సర్వస్వ కోల్పోయిన నిరుపేద కుటుంబాలకు భారత రాష్ట్ర సమితి పట్టణ శాఖ అండగా నిలిచింది. ప్రతి కుటుంబానికి వేసుకోవడానికి దుస్తులతో పాటు 15 రోజులకు సరిపడా నిత్యవసర సరుకులను అందించింది. ఖర్చుల నిమిత్తం ప్రతి కుటుంబానికి 1000 రూపాయల చొప్పున పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి,ప్రధాన కార్యదర్శి మ్యాన రవి, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ ఆకునూరి శంకరయ్య,మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళా చక్రపాణి,తదితరులు పాల్గొన్నారు.



## పేదరికం చదువుకు అడ్డురాదు

**సూర్య బీర్పూర్**



సమాజంలో ఉన్నత లక్ష్యాలు సాధించిన వారిలో చాలామంది పేద కుటుంబం నుండి వచ్చిన వారేనని , చదువుకు పేదరికం అడ్డు రాదని ధర్మపురి కి చెందిన సామాజిక సేవకుడు, ఇంపాక్ట్ ట్రైనర్ రేణికుంట రమేష్ అన్నారు. బీరుపూర్ మండల తుంగూర్ లో గల జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం, మాదకద్రవ్యాల నివారణపై మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థి దశలో కొన్ని సంవత్సరాలు కష్టపడితే, భవిష్యత్తు చాలా గొప్పగా ఉంటుందని, క్రమశిక్షణ, ఏకాగ్రతతో పాటు నిబద్ధతతో కష్టపడితే అనుకున్న లక్ష్యాలు సాధించవచ్చుని సూచించారు. ఈ కార్యక్రమంలో తుంగూరు యువకులు ఆడెపు వెంకటేష్,మండల విద్యాధికారి నాగభూషణం పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి. భాస్కర్ రెడ్డి, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నో బ్యాగ్ డే ద్వారా విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యం

**సూర్య,రాయికల్**



రాయికల్ పట్టణంలోని విశ్వశాంతి పాఠశాలలో మంగళవారం "నో బ్యాగ్ డే" నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మచ్చ గంగాధర్ మాట్లాడుతూ విద్యార్థుల్లో మానసిక ఉల్లాసాన్ని , ఆసక్తిని కలిగించే క్విజ్,ఉపన్యాసాలు వివిధ రకాలైన ఆటల పోటీలను నిర్వహించి అందులో విజేతలకు బహుమతులు అందజేశారు. అలాగే వారిలో ఏకాగ్రతను పెంచుతూ ఉల్లాసపూరిత వాతావరణ ముండేలా ఉపాధ్యాయులు చొరవ తీసుకోవాలని అన్నారు. ఎస్సీఈఆర్టీ అధికారులు రూపొందించిన పుస్తకాన్ని అనుసరించి పలు కార్యక్రమాలు అమలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు మచ్చ లలిత, విద్యాన్వేష్,ఉపాధ్యాయులు మహేష్,రంజిత్,షారు ,రజిత,సంజన, ఇందూజ,స్రవంతి,శృతి,శ్రీజ,మనీషా, అపర్ణ,మమత,ప్రత్యూష పాల్గొన్నారు.

## సింగరేణి లో పలువురు అధికారుల బదిలీలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ సర్వే డిపార్ట్మెంట్ లో పనిచేస్తున్న పలువురు అధికారులను బదిలీ చేస్తూ యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది. సూపరింటెంట్ సర్వే ఆఫీసర్ లు నైనీ ఏరియా లో పనిచేస్తున్న సుంకర గణేష్ బాబు ని కార్పొరేట్ ప్రాజెక్ట్ ప్లానింగ్ కు, కొత్తగూడెం ఏరియా లో పనిచేస్తున్న కె.మధుసూదన్ ను కార్పొరేట్ కు, కార్పొరేట్ లో పనిచేస్తున్న పి వి శ్రీనివాస శాస్త్రి ని ప్రాజెక్ట్ ప్లానింగ్ కు, ఆర్జీ-2 డివిజన్ ఓసీపీ-3 ప్రాజెక్ట్ లో పనిచేస్తున్న సంపల్లి నరసింగరావు ను శ్రీరాంపూర్ కు, మణుగూరు లో పనిచేస్తున్న సిహెచ్.శ్రీనివాస్ ను కొత్తగూడెం కు, ఆర్జీ-2 డివిజన్ లో పనిచేస్తున్న ఎండి. అఫ్జర్ పాషా ను బెల్లంపల్లి ఏరియా కు, ఎల్లందు డివిజన్ లో పనిచేస్తున్న యాస శ్రీనివాస్ ను మణుగూరు కు, డివై.ఎస్-ఎస్ఓ లు ఆర్జీ-3 డివిజన్ లో పనిచేస్తున్న ఊటుకూరి యానాది శెట్టి ని నైనీ ఏరియా కు, భూపాలపల్లి డివిజన్ లో పనిచేస్తున్న జడల వినోద్ కుమార్ ను ఆర్జీ-2 డివిజన్ కు, కొత్తగూడెం లో పనిచేస్తున్న యడవల్లి యాదగిరి కార్పొరేట్ కు, కార్పొరేట్ లో పనిచేస్తున్న సొప్పరి రమేష్ కుమార్ ను భూపాలపల్లి డివిజన్ కు, మందమర్రి ఏరియా లో పనిచేస్తున్న మన్నేపల్లి శేఖర్ ను కార్పొరేట్ కు, సీనియర్ సర్వే ఆఫీసర్ లు మణుగూరు లో పనిచేస్తున్న ఎనగందుల రాజేశ్వర్ రావు ను ఎల్లందు కు, సర్వే ఆఫీసర్ లు కొత్తగూడెం లో పనిచేస్తున్న మచ్చ ప్రదీప్ కుమార్ ను కొత్తగూడెం కు, ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-2 ప్రాజెక్ట్ లో పనిచేస్తున్న పులి మహేందర్ ను ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-1 ప్రాజెక్ట్ కు బదిలీ చేస్తూ యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది.

## అంకంపల్లి లో మాజీ సర్పంచ్ ఆధ్వర్యంలో స్వీట్ల పంపిణీ.

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలం అంకంపల్లి గ్రామంలో మంగళవారం మాజీ సర్పంచ్ ఆకుల చిరంజీవి ఆధ్వర్యంలో కాంగ్రెస్ కార్యకర్తలు, గ్రామ ప్రజలు స్వీట్ల పంపిణీ చేసుకున్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాలుగు పథకాల అమలు కార్యక్రమంలో భాగంగా ప్రజా పాలనలో పైలట్ గ్రామంగా అంకంపల్లిని ఎంపిక చేయడం పట్ల ఎమ్మెల్యే విజయ రమణారావు, మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా ప్రభుత్వం లో కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన రైతు భరోసా,ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవ సంధర్భంగా అంకంపల్లి గ్రామం లో సంబరాలు జరుపుకున్నట్లు వారు తెలిపారు. ఎల్లప్పుడూ కాంగ్రెస్ ప్రభుత్వానికి నాయకులకు రుణపడి ఉంటామని వారి అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

# రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల కోసం సిద్ధం కావాలి

**- బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల కోసం పార్టీని మరింత బలోపేతం చేయడానికి పార్టీ పోలింగ్ బూత్ అధ్యక్షులు తగిన కృషి చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి పిలుపు నిచ్చారు. బిజెపి జిల్లా శాఖ ఆధ్వర్యంలో మంగళ వారం కరీంనగర్ గోదాం గడ్డ లోని ఎస్ బి ఐ ఫంక్షన్ హాల్ లో నూతన పోలింగ్ బూత్ అధ్యక్షులతో ముఖ్య సమావేశం జరిగింది. ఇట్టి సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ పోలింగ్ బూత్ అధ్యక్షులు తమ పరిధిలో పార్టీని మరింత బలోపేతం చేయడానికి తగిన కార్యచరణతో ముందు కొనసాగాలన్నారు. పోలింగ్ బూత్ పరిధిలో పార్టీని మరింత విస్తరించడానికి కృషి చేయాలన్నారు. మోడీ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమం అభివృద్ధి



కార్యక్రమాలను బూత్ పరిధిలోని ప్రతి ఇంటికి తీసుకువెళ్లాలన్నారు. పోలింగ్ బూత్ పరిధిలో పార్టీ బలంగా ఉన్నప్పుడే ఎన్నికలను దీటుగా ఎదుర్కోగలమని, అందుకే బూత్ పరిధిలో పార్టీని స్ట్రాంగ్ చేయాలన్నారు. అలాగే త్వరలో జరగబోయే స్థానిక ఎన్నికల కోసం సిద్ధంగా ఉండాలని, ఎన్నికలు ఎప్పుడు వచ్చినా దీటుగా బలంగా ఎదుర్కోవాలన్నారు. బిజెపి పోలింగ్ బాధ్యులు నిత్యం ప్రజాక్షేత్రంలో ఉండాలని, ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించడానికి తమ వంతు కృషి చేయాలన్నారు. మేయర్ సునీల్ రావు మాట్లాడుతూ పోలింగ్ బూత్ పటిష్టంగా ఉన్నప్పుడే పార్టీ మరింత బలోపేతం అవుతుందన్నారు. పోలింగ్ బూత్ పరిధిని నిర్లక్ష్యం చేయవద్దని, పార్టీని మరింత విస్తరించడానికి బూత్ బాధ్యులు తగిన కృషి చేయాలన్నారు. ఇట్టి సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మాడ వెంకటరెడ్డి, సీనియర్ నాయకులు కన్నబోయిన ఓదెలు, మాజీ ఎంపీపీ వాసాల రమేష్, పార్లమెంటు కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు , ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు, రంగు భాస్కరాచారి, అసెంబ్లీ కన్వీనర్ ధూబాల శ్రీని వాస్, దండు కొమురయ్య , నాంపల్లి శ్రీనివాస్, కరివేద మహిపాల్ రెడ్డి, జాడి బాల్ రెడ్డి, ఏన్నం ప్రకాష్, గాజే రమేష్, జాన పట్ల స్వామి, రాగి సత్యనారాయణ, రాజు , బల్బీర్ సింగ్ , బిజెపి కార్పొరేటర్లు, కరీంనగర్ అసెంబ్లీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మా ఇల్లు మాకు కావాలంటూ జర్నలిస్టుల ర్యాలీ

**- అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం**

**సూర్య, హుజురాబాద్**

మా ఇల్లు మాకు కావాలి అనే నినాదంతో హుజు రాబాద్ జర్నలిస్టులు చేపట్టిన నిరసన కార్యక్ర మాలు మంగళవారం రెండో రోజు హుజురాబాద్ పట్టణంలో ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజే శారు. జర్న లిస్టుల సమస్యలకు మద్దతుగా వివిధ ప్రజా సంఘాలు హుజురాబాద్ ప్రెస్ క్లబ్ నుంచి ర్యాలీగా ప్రభుత్వ ఆసుపత్రి మీదుగా అంబేద్కర్ చౌరస్తా వరకు చేశారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఇండ్ల సమస్యలు పరిష్కరించాలి అంటూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ హుజురాబాద్ జర్నలిస్టులకు గత ప్రభుత్వం కేటాయించిన స్థలంలో కట్టుకున్న ఇళ్లను వారికే కేటాయించాలని ప్రజాసంఘాల నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం ఎందుకు కాలయాపన చేస్తుందని వారు



ప్రశ్నించారు. ప్రజా సమస్యలపై ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉండి కథనాలు ప్రచురించే జర్నలిస్టులకే సమస్యలు తలెత్తితే సామాన్యుల పరిస్థితి ఏంటని వారు ప్రశ్నించారు. ప్రభుత్వం స్పందించి వెంటనే జర్నలిస్టులకు కేటాయించిన స్థలాన్ని ఎలాంటి ఇబ్బందులు లేకుండా వారికి ఈఎన్సీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కలాలతో చెలగాటం మంచిది కాదని గుర్తు చేశారు. జర్నలిస్టులు చేపట్టే నిరసన కార్యక్రమాలకు తమ మద్దతు సంపూర్ణంగా ఉంటుందని, భవిష్యత్తులో జర్నలిస్టులు ఎలాంటి నిర్ణయాలు తీసుకున్న వారికి తమ వంతు సహాయ సహకారాలు ఉంటాయన్నారు. జర్నలిస్టులకు కేటాయించిన స్థలంలో వేసిన కోర్టు కేసును కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జీ ప్రణవ్ బాబు, రాష్ట్ర బిసి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ లు విరమించేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కన్వీనర్ గడ్డం ధర్మారెడ్డి, కో కన్వీనర్ లు కాయిత రాములు, నిమ్మటూరి సాయి కృష్ణ, జిల్లా నాయకులు భరణి, చిలుకమారి సత్యరాజ్, వేల్పుల సునీల్, శ్రీనివాస్, ఎలక్ట్రానిక్ మీడియా డివిజనల్ కన్వీనర్ ఎండి. మక్సూద్, సీనియర్ జర్నలిస్టులు కోరం సుధాకర్ రెడ్డి, మామిడి రవీందర్, పరా%శీ%కుశం కిరణ్ కుమార్, అల్లి నరేందర్, మండల యాదగిరి, కామని రవీందర్, గుడూరు కొండల్ రెడ్డి, సురుకంటి తిరుపతి రెడ్డి, ప్రజాసంఘాల నాయకులు వేల్పుల రత్నం, బిసి ఆజాది యూనియన్ అధ్యక్షులు జక్కని సంజయ్, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు సందుపట్ల జనార్ధన్, ఎస్సీ ఉప కులాల సంఘం నాయకులు సిరిపాటి వేణు, ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు రుద్రారపు రామచంద్రం, తునికి సమ్మయ్య, తునికి వసంత్, వెంకట్ రెడ్డి, బత్తుల మనోజ్, సందెల వెంకన్న, పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# కొలువుదీరిన జమ్మికుంట మార్కెట్ పాలకవర్గం

**- రైతులకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉండాలని ప్రణవ్ సూచన**

**సూర్య జమ్మికుంట 01**

ఎప్పుడు ఎప్పుడా అనీ ఎదురుచూస్తున్న జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం మంగళవారం రోజున పదవి బాధ్యతలు స్వీకరించారు. తెలంగాణలో ముఖ్యమైన మార్కెట్ గా పేరుగాంచిన జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం కొలువుదీరింది.జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి డి.ప్రకాష్ ఈ కార్యక్రమానికి హాజరై పదవీస్వీకరణ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.అనంతరం మార్కెట్ చైర్మన్ గా పుల్లూరి స్వప్న-సదానందం,వైస్ చైర్మన్ ఎర్రంరెడ్డి సతీష్ రెడ్డి,డైరెక్టర్లుగా కామిడి శ్రీపతి రెడ్డి,నల్లగోని సతీష్,మాదాసి సునీల్,నాయినేని



రాజేశ్వరరావు,తాళ్లపల్లి శ్రీనివాస్,ఎగ్గేటి సదానందం,మనుపటి సురేష్,గడ్డం దీక్షిత్,ఉప్పల శ్రీనివాస్ రెడ్డి,ఎండి రషీద్ పాష,కందల తిరుపతి,దొడ్డ శ్యామ్ కుమార్,కటంగూరి శ్రీకాంత్ రెడ్డి నియమితులయ్యారు.ఈ సందర్భంగా నూతన కమిటీకి కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ వోడితల ప్రణవ్ అభినందనలు తెలియజేశారు.రైతులకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ,రైతు సమస్యలే ప్రధాన అజెండాగా ముందుకు వెళ్లాలని,మార్కెటింగ్ వ్యవస్థ పై మరింత నమ్మకం కలిగించేలా పాలకవర్గం పనిచేయాలని,మార్కెట్ కు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు.

## రైతుల సంక్షేమానికి కృషి చేస్తా..

**- స్వప్న సదానందం**

తనపై ఉన్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా రైతులకు మరింత సేవ చేస్తానని నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న-సదానందం అన్నారు. .భాద్య తలు స్వీకరించిన అనంతరం మాట్లాడుతూ



కష్టపడ్డ ప్రతీ కార్యకర్తకు కాంగ్రెస్ లో న్యాయం చేస్తారని,నాపై నమ్మకం ఉంచి ఈ పదవీ బాధ్యతలు ఇచ్చిన జిల్లా ఇన్చార్జి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు, జిల్లా అద్యక్షుడు మానకొండూర్ శాసన సభ్యుడు కవ్వంపల్లి సత్యనారాయణ,హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మార్కేట్ కమిటీ ఉన్నత శ్రేణి కార్యదర్శి మల్లేషం,గ్రేడ్ టూ కార్యదర్శి రాజా,మార్కేట్ సిబ్బంది,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు అధిరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వారంలోగా ఎల్.ఆర్.ఎస్ ప్రక్రియ పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ఎల్.ఆర్.ఎస్ 2020 పెండింగ్ దరఖాస్తుల ప్రక్రియను వేగవంతం చేసి వారం రోజుల్లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ ఆడిటోరియంలో ఎల్.ఆర్.ఎస్ పెండింగ్ దరఖాస్తులపై ఇరిగేషన్, పంచాయతీ, రెవిన్యూ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ దరఖాస్తులు ఎక్కువగా ఉన్న గ్రామాల్లో అదనపు సిబ్బందిని కేటాయిస్తామని తెలిపారు. ఎంపీఓలు, ఆర్ఐలు, పంచాయతీ కార్యదర్శులు, అసిస్టెంట్ ఇంజనీర్లు సమన్వయంతో పని చేస్తూ పెండింగ్ దరఖాస్తులన్నీ పూర్తి చేయాలని అన్నారు. కరీంనగర్ కార్పొరేషన్, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి మున్సిపాలిటీ, కొత్తపల్లి మండల పరిధిలోని దరఖాస్తులు పరిష్కరించేందుకు అదనంగా 9 మంది సిబ్బందిని కేటాయిస్తామని తెలిపారు. నిబంధన ప్రకారం లేని దరఖాస్తులు తిరస్కరించి, మిగతావన్నీ వెనువెంటనే పరిష్కరించాలన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, డి ఎల్ పి ఓ శ్రీనివాస్, డి ఐ ఓ, ఎంపీ ఓలు, ఆర్ఐలు, గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

## పద్మశ్రీ అవార్డు ఎంపిక పట్ల మందకృష్ణ చిత్రపటానికి పాలాభిషేకం

**సూర్య, సెంటినరీ కాలనీ**



మందకృష్ణ మాదిగ సమాజ హితం కోసం చేసిన సేవలకు గుర్తింపుగా కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డుకు ఎంపిక చేయడంపై సుందరం ఫౌండేషన్ ఫౌండర్ బోనాల వెంకటస్వామి పటేల్ ఆధ్వర్యంలో హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కమాన్పుర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మందకృష్ణ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం వెంకటస్వామి పటేల్ మాట్లాడుతూ సమాజీతం కోసం మందకృష్ణ చేసిన పోరాటాల ఫలితంగానే కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు ఎంపిక చేయడం జరిగిందని, పద్మశ్రీ అవార్డుకు మందకృష్ణ మాదిగ అన్ని విధాల అర్హుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జంగంపల్లి శ్రీనివాస్, మచ్చగిరి రాము, మల్లారపు అరుణ్ కుమార్, జంగంపల్లి అజయ్, జంగంపల్లి సతీష్, మల్యాల నరేష్, తదితరులు పాల్గోన్నారు.

## గద్దర్ అవార్డు పట్ల మంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలు గర్హనీయం

**సూర్య, హుజురాబాద్**



ప్రజా యుద్ధనౌక గద్దర్ పద్మశ్రీ అవార్డు విషయంలో కేంద్రమంత్రి బండి సంజయ్ వ్యతిరేకించడం సరికాదని, ఆయన వ్యాఖ్యలు గర్హనీయమని టీపీసీసీ ఎస్సీ డిపార్ట్ మెంట్ అట్రాసిటీ రాష్ట్ర ఇంచార్జీ తిప్పారపు సంపత్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ గద్దర్ కు పద్మశ్రీ అవార్డు సిఫార్సును వ్యతిరేకించిన బండి సంజయ్ హెుదాకు తగ్గట్టు లేవన్నారు. గద్దర్ దళిత సామాజిక వర్గం మాల కుటుంబంలో పుట్టి తనకోసం ఏ రోజు పనిచేయలేదని, పేద, పీడిత, బడుగు, బలహీన వర్గాల కోసమే ఆయన పోరాటం కొనసాగించారని అన్నారు. గతంలో ప్రభుత్వానికి, మావోయిస్టులకు జరిగిన చర్చలలో కూడా క్రియాశీల పాత్ర పోషించిన వ్యక్తి గద్దర్ అని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో కూడా తెలంగాణ నినాదాన్ని తారాస్థాయికి చేర్చేలా వారిలో గద్దర్ కూడా ప్రముఖ పాత్ర పోషించాలని అన్నారు. పద్మశ్రీ అవార్డుకు గద్దర్ ఎంపిక చేయడానికి అడ్డుకోవాలని చూస్తే బండి సంజయ్ ఇంటి ముందు దళితులమంతా వెళ్లి చావు డబ్బు కొట్టాల్సి వస్తుందని అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ జీడి రవితేజ, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు చల్లూరి రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## స్వదేశానికి చేరుకున్న గల్ఫ్ బాధితుడు అంజి

**- ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చొరవతో క్షేమంగా ఇంటికి**

**సూర్య కోనరావుపేట,**

ఉపాధి కోసం గల్ఫ్ దేశం వెళ్లిన ఓ యువకుడు అక్కడ తీవ్ర అవస్థలు పడుతుండడంతో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రత్యేక చెరువుతో క్షేమంగా స్వదేశానికి చేరుకున్నాడు. విషయం తెలుసుకొని వెంటనే స్పందించి అంజీని క్షేమంగా ఇంటికి వచ్చేలా ఏర్పాటు చేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు, ఐదు నెలలు తన రూమ్ లో ఉంచుకొని కంటికి రెప్పలా కాపాడిన బైరా దేవ్ యాదవ్ కి అంజి కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు..

# సంజయ్ ఉత్తమ్ కుమార్ రెడ్డి ని విమర్శిస్తే ఊరుకోము

## - తీవ్రంగా హెచ్చరించిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుజువ్వాడి కృష్ణారావు

**సూర్య -కోరుట్ల**



రాష్ట్ర పౌర సరఫరాలు భారీ నీటి పారుదల శాఖ మంత్రి కెప్టెన్ ఉత్తంకుమార్ రెడ్డిని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ విమర్శించడం పట్ల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు తీవ్రంగా మండిపడ్డారు. మంగళవారం కోరుట్ల పట్టణంలోని జువ్వాడి భవన్లో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుచు రాష్ట్ర భారీ నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్ ఉత్తంకుమార్ రెడ్డికి టీఎంసీ అంటే తెలవదని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ విమర్శించడం పట్ల తీవ్ర అగ్రహం వ్యక్తం చేశారు. నీకు మీ తండ్రి కల్వకుంట్ల విద్యాసాగర్ రావు కు ప్రజా సమస్యల పట్ల ఏమాత్రం అవగాహన ఉందో ప్రజలందరికీ తెలుసు అని గతంలో ఓ పత్రిక ప్రతినిధి కోరుట్ల నియోజకవర్గంలో అభివృద్ధికి సంబంధించి మీ ల్యాండ్ మార్క్ ఏమిటి అని ప్రశ్నిస్తే నీళ్లు నమిలి ఏ జవాబు చెప్పలేని నీ అసమర్ధత ప్రజలందరూ చూశారని మీ అ సమర్థత గురించి తెలియని వాళ్ళు ఎవరూ లేరని అలాంటి మీరా ఉత్తంకుమార్ రెడ్డిని విమర్శించేది భారతీయ వాయుసేనలో పైలట్ గా యుద్ధ విమానాలు నడిపిదేశానికి మహోన్నతమైన సేవలందించిన కెప్టెన్ ఉత్తంకుమార్ రెడ్డి సేవ తత్పరత ఎక్కడ కేవలం ధన సంపాదనే ధ్యేయంగా కల్వకుంట్ల కుటుంబం ప్రజలను పీడించి ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి కూడా నెరవేర్చని అధముడి వైన సంజయ్ నువ్వెక్కడ కెప్టెన్ ఉత్తంకుమార్ రెడ్డి ఆరుసార్లు శాసనసభ్యుడిగా ఒక మారు పార్లమెంటు సభ్యుడుగా ఓటమి ఏరుగని గొప్ప వ్యక్తి అ ని 30 సంవత్సరాలుగా చట్టసభల్లో ప్రజా సమస్యల పట్ల కృషి చేస్తున్న వ్యక్తి కెప్టెన్ ఉత్తంకుమార్ రెడ్డి అని జువ్వాడి కృష్ణారావు అన్నారు. ఈకార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు తోపాటు కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం, పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎంఏ నయీమ్ ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ ,కౌన్సిలర్ ఎంబేరి నాగభూషణం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పుప్పాల ప్రభాకర్ ,పట్టణ ప్రధాన కార్యదర్శి నజ్జు, ఎంబేరి సత్యనారాయణ , లింబాద్రి, తోట గంగాధర్ ,సోగ్రాభి , లక్ష్మణ్ ,దశరథం ,దయాకర్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## ఎస్ఎఫ్ఐ నూతన కమిటీ నియామకం

**సూర్య గంభీరావుపేట**

ఎస్ఎఫ్ఐ మండల నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి గుండెల్లి కళ్యాణ్ కుమార్ అధ్యక్షతన మండల కేంద్రంలోని జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ నాయకులు సమావేశమై కార్యవర్గాన్ని నియమించారు. అధ్యక్షుడిగా శివ చరణ్ కార్యదర్శిగా కిరణ్ తేజ ఉపాధ్యక్షుడిగా నవీన్ అరుణ్ కమిటీ మెంబర్స్ గా తేజ భానుచందర్ రాకేష్ విజయ్ కుమార్ గౌతమ్ గౌడ్ శివ మహేష్ మనీషా సాయి మేఘన అక్షయ అంకిత భారతిలు ఎన్నికయ్యారు. ఈ సందర్బంగా కళ్యాణ్ కుమార్ మాట్లాడుతూ విద్యారంగా సమస్యలు పరిష్కారం కోసం భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ముందడుగులో ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం అమలు చేయాలని, స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని అద్దె భవనాలలో నడుస్తున్న కేజీబీవీ గురుకులాలకు పక్క భవనాలు నిర్మించాలని విద్యార్థులకు అనుగుణంగా పెరిగిన నిత్యవసర ధరలకు మెస్ కాస్మోటిక్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. వచ్చే నెల 5- 6 తేదీలలో సిరిసిల్ల జిల్లాలో జరగబోయే ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలను విద్యార్థి మిత్రులు మేధావులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## కేంద్ర మంత్రి బండి సంజయ్ దిష్టి బొమ్మ దగ్ధం చేసిన యువజన కాంగ్రెస్ నాయకులు

**సూర్య బోయినపల్లి..**



బోయినపల్లి మండల కేంద్రంలో యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ముత్యం శంకర్ ,అసెంబ్లీ అధ్యక్షులు యగ్నేష్ ఆదేశాల మేరకు హస్తినాపురం డివిజన్లో ఇందిరాగాంధీ పై తెలంగాణ పాటల గొంతుక ప్రజా నౌక గద్దర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది.. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ బోయినపల్లి మండల అధ్యక్షులు ఏనుగుల అనిల్ కుమార్ మాట్లాడుతు మాజీ ప్రధాని ఇంద్ర గాంధీ పై ప్రజా నౌక గద్దర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బండి సంజయ్ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని బేషరతుగా యావత్ తెలంగాణ ప్రజానీకానికి క్షమాపణ చెప్పాలని లేనిపక్షంలో బండి సంజయ్ ని తెలంగాణ ప్రజానికం క్షమించదని కేంద్ర మంత్రిగా ఉన్న బండి సంజయ్ బాధ్యత తో మాట్లాడాలని హితవు పలికారు. ఇప్పటికైనా బండి సంజయ్ తన తప్పును తెలుసుకొని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు కమిటీ గడ్డి కమలాకర్, సాయికుమార్, కుంభం సాయి, సతీష్ రెడ్డి, ఎండి గౌస్ మరియు యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.




## విద్యార్థి ఉద్యమాల పోరాట వేగుచుక్క ఎస్ ఎఫ్ ఐ

### - ఎస్ ఎఫ్ ఐ మండల కమిటీ ఎన్నుకున్నారు

**సూర్య వీర్నపల్లి**

వీర్నపల్లి మండల కేంద్రంలో మంగళవారం భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ మండల మహాసభను స్థానిక ఆదర్శ పాఠశాలలో నిర్వహించారు. ఈ మహాసభకు ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా ఉపాధ్యక్షులు జాలపెల్లి మనోజ్ కుమార్ హాజరై మాట్లాడుతూ.. జిల్లాలో విద్యార్థుల సమస్యలపై నిరంతరం ఉద్యమాలు పోరాటాలు చేస్తున్న ఏకైక సంఘం ఎస్ఎఫ్ఐ అని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ విద్యార్థుల పక్షాన నిలబడుతూ వారి సమస్యల పరిష్కారంలో ముందుండి పోరాడుతుందని అన్నారు గత బిఆర్ఎస్ ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా విస్మరించిందని ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్న విద్యార్థుల సమస్యలు పట్టించుకునే పరిస్థితి లేదని అన్నారు ఇప్పటివరకు విద్యాశాఖ మంత్రి కేటాయించకపోవడం సిగ్గుచేటని అన్నారు వెంటనే పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అమలు చేయాలని, జిల్లా వ్యాప్తంగా గురుకులాలు కేజీబీవీలు హాస్టల్లో సమస్యలు పరిష్కరించాలని జిల్లాలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. ఫిబ్రవరి5,6 తేదీలలో ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలను జిల్లాలో విద్యార్థులు మేధావులు ఉపాధ్యాయులు జయప్రదం చేయాలని కోరారు. అనంతరం ఎస్ ఎఫ్ ఐ మండల కమిటీ ఎన్నుకున్నారు మండల అధ్యక్షుడుగా రాభిన్సన్ ను, కార్యదర్శిగా వినయ్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఐ నాయకులు సందీప్, వర్షిత్, కిరణ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ లో ఫీజు రీ ఎంబర్స్ మెంట్ విడుదల చేయాలి

### - బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర కార్యదర్శి గడప కోటేష్ కుమార్

**సూర్య కొత్తపల్లి**



తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ ,స్కాలర్షిప్ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలని బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర కార్యదర్శి గడప కోటేష్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్లు రాక విద్యార్థిని విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో హామీ ఇచ్చిన విధంగా సమస్యలను పరిష్కరించాలని కోరారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. సమస్యలు పరిష్కరించకపోతే ఎమ్మెల్సీ , స్థానిక సంస్థల ఎన్నికలలో విద్యార్థి లోకం తరపున గుణపాఠం చెప్తామని హెచ్చరించారు.

## బంగారు తల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వ్యక్తిత్వ వికాస కార్యక్రమం

**సూర్య,రాయికల్**



పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో బంగారు తల్లి ప్రేరణ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగ్గా డాక్టర్ నరేష్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్న స్థితి నుండి ఉన్నత స్థానానికి ఏ విధంగా ఎదగాలి,ఏ విధంగా చైతన్యం కావాలో వివరించారు.భవిష్యత్తులో దేశానికి సేవ చేయడానికి ముందుకు రావాలని,మానవ నైతిక విలువలను పెంపొందించుకోవాలని పిల్లలను ఉద్దేశించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు మాట్లాడుతూ విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా మంచి లక్ష్యాలను ఏర్పరచుకొని,మక్కువతో చదివి ఉన్నతమైన టువంటి విద్యాభ్యాసం కొనసాగించాలని సూచించారు. విద్యార్థులు తల్లిదండ్రులను గౌరవించాలని, గురువుల పట్ల వినయ విధేయతలతో ఉండాలని మంచి వ్యక్తిత్వం కలిగిన పౌరులు ఈ సమాజానికి అవసరమని,సమాజానికి మనం భవిష్యత్తులో దిశా నిర్దేశం చేసే స్థితికి ఎదగాలని అన్నారు.బంగారు తల్లి ఫౌండేషన్ వారు ఒక మంచి కార్యక్రమాన్ని నిర్వహించినందుకు పిల్లల తరఫున మా ఉపాధ్యాయ బృందం తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రస్తుత విద్యార్థుల ప్రవర్తనలో మార్పు కోసం ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పొన్నం రమేష్, రవీందర్,మల్లేశం,సత్యనారాయణ,అలీ,రాజా, సామల గంగాధర్, పారి పెల్లి గంగాధర్,శ్రీకాంత్, శివానందం పద్మజ,తిరుమల,వనిత,ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు గంగ రాజం,మండ లోజు రవీందర్ పాల్గొన్నారు.

## రామకృష్ణ జూనియర్ కళాశాలలో ఘనంగా ఫేర్వెల్ డే వేడుకలు

**సూర్య- కోరుట్ల**




పట్టణంలోని రామకృష్ణ జూనియర్ కళాశాల లో మంగళవారం ఫేర్వెల్ డే విగామ ఫెస్ట్ వేడుకలను కటకం సంగయ్య ఫంక్షన్ హాల్లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ యాద రామకృష్ణ పిల్లల్ని ఉద్దేశించి మీరు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి అంటే ఇంటర్మీడియట్ అనేది ఒక కీలకమైన దశగా ఇంటర్మీడియట్లో ఎవరైతే క్రమశిక్షణతో కూడిన విద్యను అలవర్చుకోవడం జరుగుతుందో వారు భవిష్యత్తులో మంచి స్థానాన్ని అధిరోహించడం జరుగుతుందని పిల్లలు ఎవరు కూడా చెడు అలవాట్లకు బానిస కాకుండా అనగా డ్రగ్స్ అలవాటు కాకుండా ఉండగలరనీ సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ గాడిపెల్లి హరిప్రియ అంజయ్య గౌడ్ , రామకృష్ణ డిగ్రీ పీజీ కళాశాల ప్రిన్సిపల్ బెజ్జారపు ప్రవీణ్ కుమార్ ,జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సకినాల రాజు , సిబ్బంది లావణ్య , సంతోష్, నాగరాజు ,మహేష్ ,మనోహర్ సిబ్బంది పాల్గొన్నారు.

## రౌడి షీటర్కు ఆరు నెలల జిల్లా బహిష్కరణ

### - సిరిసిల్ల పట్టణ ఇన్స్పెక్టర్ కృష్ణ

### - జిల్లా బహిష్కరణకు గురైన మోయిజ్ జిల్లాలో కనపడితే పోలీస్ వారికి సమాచారం అందించాలి

**సూర్య రాజన్న సిరిసిల్ల.**



సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో 11 కేసుల్లో నిందుతుడిగా ఉంటూ చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడుతున్న రౌడి షీటర్ మహమ్మద్ మోయిస్ పాషా ఏ మోయిజ్ అనే వ్యక్తిని జిల్లా నుండి ఆరు నెలల పాటు బహిష్కరించడం జరిగిందని పట్టణ సీఐ కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. సిరిసిల్ల పట్టణం సుభాష్ నగర్ కి చెందిన మహమ్మద్ మోయిస్ పాషా (34) పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో 11 కేసుల్లో నిందితుడని సిఐ తెలిపారు.హత్య, హత్యాయత్నం, మారణాయుధాల నిరోధక చట్టం, బెదిరిం పులకు పాల్పడడం,యూట్యూబ్ చానల్ వేదికగా వ్యక్తిని విచక్షణారహితంగా కొట్టడం, తదితర కేసుల్లో నిందుతునిగా ఉన్నాడన్నారు. మోయిస్ పాషా పై రౌడి షీటర్ ఉన్నపటికీ చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడుతూ శాంతి భద్రతలకు, సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలిగిస్తూన్నాడన్న వస్తున్న పిర్యాదుల మేరకు అతనిపై తెలంగాణా సామాజిక వ్యతిరేక మరియు ప్రమాదకర కార్యకలాపాల నిరోధక చట్టం 1980 ప్రకారం జిల్లా నుండి ఆరు నెలల పాటుగా బహిష్కరించడం జరిగిందని సీఐ వివరిం చారు. బహిష్కరణ సమయంలో నిందితుడు మోయిస్ పాషా జిల్లాలో ఎక్కడైనా కనపడితే అతని సమాచారం పోలీస్ వారికి అందించాలని పట్టణ ఇన్స్పెక్టర్ తన ప్రకటనలో తెలిపారు.జిల్లాలో అసాంఘిక ,చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడుతూ ప్రజా శాంతికి, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పని ఈ సందర్భంగా సిఐ కృష్ణ హెచ్చరించారు.